# దేవుడు సంఘాలనుండి ఏమి ఆశిస్తున్నాడు



రెవ. డా. జెర్రీ స్మోయర్

అనువాదం: రెవ.డా. దేవ కుమార్ సర్వేపల్లి

రెవ. డా. జెఫ్రీ స్మోయర్
(c) 2019

ప్రచురణ - 5000 కాపీలు
(c) సర్వ హక్కులు రచయితవే

కాపీల కొరకు సంప్రదించండి:
**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**
ఇ.నం. 8-2-293/128, రోడ్ నెం. 14,
వెంకటేశ్వర నగర్, బంజారా హిల్స్,
హైదరాబాద్ - 500034,
తెలంగాణ, ఇండియా.
ఫోన్: 9866543468

ముద్రణ
ఇశ్రాయేల్ ప్రింటర్స్
హైదరాబాద్, తెలంగాణ.

## విషయసూచిక

1.సువార్తను నమ్మకముగా ప్రకటించుట (అపో.కా. 11:19-21) 11
యూదులు మరియు అన్యులు
సామాన్యులు
సువార్త
గొప్ప స్పందన
నేటికి అన్వయము

2. దేవుని కృపను ప్రతిబింబించాలి (అపో.కా. 11:22-24) 18
సంఘము
అన్యులు యూదులుగా మారాలా?
బర్నబా అంతియొకయకు పంపబడెను
దేవుని కృప కనిపించింది
బర్నబా వారిని ప్రోత్సహించెను
కృప ఇతరులను ఆకర్షిస్తుంది
నేటికి అన్వయము

3. విశ్వాసులకు బోధించుము, శిష్యత్వంలో శిక్షణ ఇమ్ము (అపో.కా. 11:25-26) 28
నాయకులకు సహాయం కావాలి
పౌలు
బర్నబా పౌలును నియమించుట
బైబిలే అంతిమ అధికారం
కాపరి -బోధకుడు
నాయకులందరికి విధానం
క్రైస్తవుడు
సంఘ శాసనాలు
బాప్తీస్మము
ప్రభు రాత్రి భోజనము
నేటికి అన్వయము

**4.** అవసరంలోవున్న ఇతరులకు సహాయం (అపొ.కా. **11:27-30**) **40**

ప్రవక్తలు

అగబు

త్యాగపూరితంగా ఇచ్చుట

బర్నబా, పౌలు యెరూషలేముకు వెళ్లుట

నేటికి అన్వయము

**5.** దైవభక్తిగల నాయకులను కలిగి ఉండుము (అపొ.కా. **13:1**) **45**

**6.** ఆరాధన మరియు ప్రార్థన (అపొ.కా. **13:2**) **49**

అనుబంధం-**1** భారత దేశంలో క్లుప్తంగా సంఘచరిత్ర **65**

అనుబంధం-**2** రక్షణ **67**

అనుబంధం-**3** సంఘము **70**

అనుబంధం-**4** బర్నబా, క్లుప్త సారాంశము **74**

అనుబంధం-**5** ధర్మ శాస్త్రము మరియు కృప **76**

అనుబంధం-**6** అంతియొకయముందు పౌలు జీవితము **80**

అనుబంధం-**7** ఉపవాసము **90**

అనుబంధం-**8** దేవుడు మాట్లాడగా వినుట **96**

అనుబంధం-**9** ప్రకటన **2-3** **121**

అధ్యాయాలలోని ఏడు సంఘాలనుండి పాఠాలు



## పరిచయం

రెవ. డా. జెర్రీ స్మీయర్‌గారు వ్రాసిన “దేవుడు సంఘాలనుండి ఏమి ఆశిస్తున్నాడు” అనే ఈ గ్రంథం సంఘ కాపరులకు మరియు సంఘ నాయకులకు ఉపయోగపడే అనేక విషయాలను మనకు బోధిస్తుంది. సంఘము యొక్క ఉనికి, దర్శనము, పరిచర్యలు, జీవన శైలి మున్నగు ప్రాధమిక లక్షణాలను అంతియొకయ సంఘం నేపథ్యంలో వివరించారు రచయిత.

ఆదిమ సంఘములో బర్నబా, పౌలుల ద్వారా పరిశుద్ధాత్ముడు కొనసాగించిన పరిచర్య విధానాలను ఈ గ్రంథంలో మనం తెలుసుకోగలము.

అనుబంధంలో క్లుప్త వ్యాఖ్యానాలు వివిధ అంశాల మీద ఇవ్వబడినవి. పౌలు గురించి. బర్నబాను గురించి, ధర్మశాస్త్రము గురించి, కృపను గురించి, ఉపవాసము గురించి, ప్రకటన గ్రంథంలోని ఏడు సంఘాలను గురించి చక్కగా వివరించారు.

ఎంతో వ్యయప్రయాసాలతో ఉనికిలోనికి తేబడిన ఈ గ్రంథం తెలుగు క్రైస్తవ లోకాన్ని సత్యవెలుగుతో నింపాలనే ఆశతో మీ చేతుల్లో పెడుతున్నాము. ఈ సందర్భంగా రచయితకు ప్రభువుపట్లవున్న అంకితభావాన్ని బట్టి ఆయనను అభినందిస్తున్నాను.

దేవుడు తన కృపను మనందరికి సమృద్ధిగా అనుగ్రహించును గాక!

**రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్**
**సంఘకాపరి, బేతేలు ప్రార్థన సహవాసము**
**హైదరాబాద్, తెలంగాణా, ఇండియా.**



## పీఠిక

యేసు తన సంఘం కోసం చనిపోయాడు. (అపొ.కా. 20:28; ఎఫెసీ 5:25) సంఘము క్రీస్తు శరీరమై యున్నది (రోమా 12:5; 1 కోరింథీ 10:17; ఎఫెసీ 1:23; కొలొ 1:18) సంఘ కార్యక్రమాలలో పాల్గొనడం వ్యక్తిగత ఆధ్యాత్మిక ఆరోగ్యానికి అత్యవసరం.

సంఘము సిలువ ద్వారా ఉనికిలోనికి తీసుకొని రాబడిన నవ, సుమ సమాజము, సంబరాల సమాజం. సమాజమంగా మానక కూడికొని తమను పాపశాప భారం నుండి విడిపించిన యేసు ప్రభువుకు కృతజ్ఞతా పూర్వకంగా సేవించడం కర్తవ్యం, ఆధిక్యత. సంఘం పరిశుద్ధజనాంగము, దేవుని ప్రతినిధుల సమాఖ్య క్రైస్తవ సంఘము. దేవుని రాజ్యవ్యాప్తికోసం కృషిచేయాల్సిన భాధ్యత సంఘానికి ఉంది. అందుకే సౌవార్తీకరణ ఉద్యమం నిరంతరం కొనసాగించడం సంఘంయొక్క ఉనికి, జీవానికి, చైతన్యానికి సూచిక.

రెవ.డా. జెర్రీ స్మోయర్‌గారు అలుపెరుగని క్రీస్తు కోసం నిరంతరం తపించే కృషీవలుడు. ఆయన కలంనుండి ఇప్పటికే క్రైస్తవ లోకానికి అవసరమైన అనేక ఆణిముత్యాల్లాంటి గ్రంథాలు వచ్చాయి. వాటిని తెలుగులోకి అనువదించి తెలుగు క్రైస్తవ పాఠకులకు అందించే భాగ్యాన్ని దేవుడు నాకు కలిగించాడు అందుకు నేను దేవదేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను.

“దేవుడు సంఘాలనుండి ఏమి ఆశిస్తున్నాడు ” అనే ఈ గ్రంథంలో అంతియొకయ సంఘాన్ని దృష్టిలో పెట్టుకొని మాదిరి సంఘంగా ఉండే సంఘంయొక్క లక్షణాలను వివరించాడు. అంతేకాదు అనుబంధంలో సంఘ చరిత్ర, సంఘము, ఉపవాసము, రక్షణ, దేవుడు మాట్లాడగా వినుట, ప్రకటన గ్రంథంలో పేర్కొనిన సంఘాలను గురించిన వివరణ మున్నగు 9 ప్రాముఖ్యమైన అంశాలను కూడాక్లుప్తంగా వివరించాడు. ఇది సంఘకాపరులకు మరియు

విశ్వాసులకు ఎంతగానో ఉపయోగపడతాయి.

దేవుడు తన సేవకునిద్వారా తెలియజేసిన ఈ సత్యాలు మనందరి ఆత్మీయఅభివృద్ధికి దోహదపడును గాక!

**రెవ.డా. దేవ కుమార్ సర్వేపల్లి,**
**ప్రొఫెసర్ ఆఫ్ థియోలోజీ (లైఫ్)**
**హైదరాబాద్**

## ముందు మాట

2006 లో నేను మొదటి సారి భారతదేశాన్ని దర్శించినప్పుడు, దేవుడు కాపరుల నుండి మరియు సంఘముల నుండి ఏమి ఆశిస్తున్నాడు అనే అతి ముఖ్యమైన అంశం మీద బోధించడం మొదలుపెట్టాను. ఈ అంశం గురించి మనకు అనేక ఆలోచనలు కల్గి ఉండవచ్చును గాని ఆయనను సేవించాలి, వెంబడించాలి అనే కోరిక మనము ఆయన ఎదుట నిలువబడినప్పుడు మనం ఏమి బదులివ్వాలో తెలుసుకోవాలనే ఆయన వాక్యంలో నుండి గ్రహించాల్సి ఉంది. "భళా నమ్మకమైన మంచి దాసుడా, (మత్తయి 25:23) అని పిలిపించుకోవాలంటే మనమేమి చేయాలి? మనము కూడాపౌలువలె చెప్పగల్గి ఉండాలి –".. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని" (2 తిమోతి 4:7).

2011లో **"దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు"** అనే గ్రంథాన్ని వ్రాశాను. ఇప్పుడు **"దేవుడు సంఘాల నుండి ఏమి ఆశిస్తున్నాడు**" అనే గ్రంథాన్ని పూర్తి చేశాను. ఈ అంశము భారతదేశంలోనే గాక అమెరికా మరియు ప్రపంచ వ్యాప్తంగా అతి ముఖ్యమైన అంశము. యేసు తన సంఘాన్ని కొన్ని కారణాలను బట్టి స్థాపించాడు. సంఘం గురించి ఆయనకు గొప్ప ఉద్దేశాలే ఉన్నవి. కాబట్టి ఆ గొప్ప ఉద్దేశాలేవో, నేడు సంఘం నుండి ఆయన ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం చాలా ముఖ్యము.

### దేవుడు సంఘాల నుండి ఏమి ఆశిస్తున్నాడు?

నేడు అనేక సంఘాలు " నూతన నిబంధన సంఘం" అని పిలువబడుచున్నవి. ఆరంభ సంఘం ఎలాగుండెనో ఆ విధంగా ఉండాలని కోరుతున్నారు. అయితే నేటి సంఘాలలో ఉన్నట్లే ఆరంభ సంఘంలో కూడ అనేక సమస్యలు కష్టాలు ఉండెను. కొరింధి సంఘంలో అనేక పాపాలు రాజ్యమేలాయి. ప్రకటన గ్రంథం 2–3 అధ్యాయంలో పేర్కొనిన ఏడు సంఘాలలో ఐదు సంఘాలను యేసు విమర్శించాడు, కొన్నింటిని తీవ్రంగా మందలించాడు. నేడు మనము భావిస్తున్నట్లే, ఆ సంఘాలు కూడ యేసుకు విధేయులై ఉండాలనే నమ్మకంతో ఉండిరి. అయితే

ఈ సంఘాలలో యేసు వేటిని ఆశించాడు? దేవుడు సంఘాల నుండి ఏమి ఆశిస్తున్నాడు?

ఒక వస్తువు పనితీరును గురించి తెలుసుకోవాలంటే దానిని తయారు చేసిన వ్యక్తినే అడగాలి. కారు, కంప్యూటర్ లేదా రిఫ్రిజిరేటర్ మున్నగు వాటి పనితీరును గురించి తెలుసుకోవాలంటే వాటిని తయారు చేసిన వారినుండే తెలుసుకోవాలి. వారిచ్చిన సూచనలను పెడచెవిన పెట్టడం మూర్ఖత్వమౌతుంది. సంఘం గురించి కూడా ఈ సత్యమే వర్తిస్తుంది. దేవుడు తన వాక్యంలో సంఘాన్ని గురించిన సమాచారాన్ని ఇచ్చాడు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందుచున్న సంఘాన్ని గురించి తన వాక్యంలో చెబుతున్నాడు. మనం వాటిని విని అన్వయించుకోవాల్సి ఉంది. అంతియొకయ సంఘాన్ని మనం చూసినపుడు, దేవుడు వారి నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకుంటాం. నేడు ఆయన సంఘాలనుండి ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకుంటాం.

**అంతియొకయ**

యెరూషలేము బయట స్థాపించబడిన మొట్టమొదటి సంఘము అంతియొకయ. అనేక వందల సంవత్సరాల కాలం పాటు సంఘం వర్ధిల్లి ఖ్యాతి గడించింది. అన్యులు సభ్యులుగా చేరిన సంఘం అది. ఈ సంఘం నుండి అనేక మంది మిషనరీలు పశ్చిమ దేశాలకు, ఐరోపా, అమెరికాలకు పంపబడ్డారు. ఈ సంఘం నుండి పంపబడిన మిషనరీలు తూర్పు దేశాలలో, భారతదేశానికి కూడ వచ్చి సేవ చేశారు. భారతదేశంలో అనేక వందల సంవత్సరాలుగా సంఘాన్ని సజీవంగా ఉంచగల్గిన మిషనరీలు అంతియొకయ నుండి పంపబడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంఘాల మూలాలు అంతియొకయ నుండి పుట్టినవే (అనుబంధం-1 చూడండి - భారతదేశంలో సంఘం యొక్క సంక్షిప్త చరిత్రను చదవండి)

అంతియొకయ యెరూషలేముకు ఉత్తరాన 300 మైళ్ళ దూరంలో ఉంది. అంతియొకయ సిరియా దేశపు రాజధాని. ఎక్కువ జనసాంద్రత మరియు వ్యూహాత్మకతగల పట్టణం. క్రీ.పూ. 323లో అలగ్జాండర్ ది గ్రేట్ చనిపోయినప్పుడు సామ్రాజ్యాల నలుగురు జనరల్స్ మధ్య పంపకం జరుగగా నలుగురిలో ఒక జనరల్ సెల్యుకస్, ఈయన ద్వారా అంటియోకస్ 1 అనే రాజు వచ్చెను (గ్రీకు రాజు) అంతియొకయు పుట్టిన క్రీ.పూ. 300లో సెల్యుకస్ నికేటర్

అంతియొకయస్‌ను జయించి, తన తండ్రి పేరును పట్టణానికి పెట్టెను. సిరియా అంతియొకయగా పిలువబడిన మరో అంతియొకస్ 1 పట్టణము కూడాఉండెను.

గ్రీకుల పాలనలో అంతియొకయను ముఖ్య పట్టణముగా విరాజిల్లెను. తరువాత కాలంలో రోమనులు ఈ రాజ్యాన్ని జయించినప్పుడు, ఈ పట్టణము ఎంతగా అభివృద్ధి చెందిందంటే చక్రవర్తి ట్రాజన్ కాలంలో చలి కాలంలో మిలటరీ హెడ్‌క్వార్టర్‌గా మారిపోయింది.

ఈజిప్టులోని అలెగ్జాండ్రియా, రోమ్ తరువాత మూడవ పెద్ద పట్టణం అంతియొకయ పిలువబడెను. అంతియొకయలో సుమారు ఏడు లక్షల మంది జీవించేవారు అందులో లక్ష మంది యూదులు లేదా యూద మతంలోకి మారిన అన్యులు ఉండిరి. యూదయకు బయట ఎక్కువ మంది అంతియొకయలోనే జీవించేవారు.

అంతియొకయ స్థావరాన్ని బట్టి, గతాన్ని బట్టి గ్రీసు సంస్కృతి సరిసమంగా వర్ధిల్లింది. పాశ్చ్య మరియు తూర్పు సంస్కృతుల కలయిక. ఈ రెండు ప్రాంతాల మధ్య వ్యాపార కూడలిగా అభివృద్ధి చెందింది. సంస్కృతి, మేథాపరమైన మరియు వ్యాపార కేంద్రంగా ఉండుట వలన 18 స్థానిక జాతులవారు నివాసం ఏర్పరచుకొని జీవించే వారు. ఈ పట్టణము "మ్యాన్ ఆఫ్ ది ఈస్ట్" "తూర్పు దేశపు రాణి" గా చెలామణి అయ్యింది.

దురదృష్టవశాత్తు, అంతియొకయ పాప జీవితానికి కూడా ప్రసిద్ధి. అవినీతి విపరీతంగా పెరిగిపోయి 1300 మైళ్ళ దూరంలో వున్న రోమ్ మీద కూడా ప్రభావాన్ని చూపింది. సువార్త అత్యవసరంగల పట్టణం అంతియొకయ. అంతియొకయ సంఘము దృఢముగా ఎదిగెను. ఆరంభ శతాబ్ధాలలో సంఘం ఎదుగుదల మీద ప్రభావం చూపింది యెరూషలేము. అంతియొకయ సంఘాన్ని దృఢముగా, ప్రభావభరితంగా చేసిందేమిటి? యెరూషలేము బయట మొదటి సంఘంగా, యూదులలో, అన్యులలో ఏర్పడిన ఈ సంఘములో దేవుడు ఏమి ఆశిస్తున్నాడో, నేడు మన సంఘాలలో మనకేమి కావాలో మనం చూడగలము.

# 1.సువార్తను నమ్మకముగా ప్రకటించుట
## (అపో.కా. 11:19–21)

" స్తెఫెను విషయములో కలిగిన శ్రమను బట్టి చెదిరిపోయిన వారు యూదులకు తప్ప మరి ఎవరకినీ వాక్యమును బోధింపక ఫెనిక్, కుప్ర, అంతియొకయ ప్రదేశముల వరకు సంచరించిరి. కుప్రేమాలు కొందరును మరేనియాలు కొందరును వారిలో ఉండిరి. నీరో అంతియొకయకు వచ్చి గ్రీసు దేశపు వారితో మాటలాడుచు ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన సువార్తను ప్రకటించిరి"

ఒక వేళ యేసు పరలోకానికి తిరిగి వెళ్ళి గాబ్రియేలును కలుసుకొని మాట్లాడుకూంటూ ఉంటే, శిలువ మీద చనిపోవుట ద్వారా ప్రతి ఒక్కరి పాపం నిమిత్తం క్రయధనాన్ని చెల్లించుట చాలా గొప్ప విషయమే గాని – "నీవు చేసింది ప్రజలు గ్రహించగల్గినారా?" అని గాబ్రియేలు యేసును ప్రశ్నిస్తే, ఆయన ఈ విధంగా జవాబు చెప్పి ఉంటాడు – "నేను పేతురు, ఆంద్రేయ, యాకోబు, యోహానులకు ప్రజలకు వివరించమని చెప్పాను, వారు ఆ విధంగా ప్రజలకు తెలుపుతారు, ఆ విధంగా తెలుసుకున్నవారు మరికొంత మందికి తెలుపుతారు. ఆ విధంగా అందరూ తెలుసుకుంటారు'' గాబ్రియేలు మరలా ఈ విధంగా ప్రశ్నించి ఉంటే... "సరేగాని, వారు ఆ విధంగా చెప్పకపోతే?" వారు ఆ విషయంలో విఫలులైతే అప్పుడు యేసు ఈ విధంగా బదులిచ్చి ఉంటాడు – "అట్లాగైతే, నా దగ్గర మరో ప్రణాళిక లేదు ఇతరులకు సువార్త తప్పక వారు చెబుతారనే ఆశిస్తున్నాను."

అంతియొకయలోని క్రైస్తవుల మీద ఆశపెట్టుకున్నాడు, వారు స్పందించారు. నేడు ఆయన మనమీద ఆశపెట్టుకున్నాడు. రోమా 10:17లో మనకు ఈ విధంగా చెప్పబడింది – "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును."

అందుకే రోమా 10:14లో మనకీవిధంగా చెప్పబడింది " వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వారు ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు?" నీవు ఇతరులకు చెప్పకపోతే ఒక తరముతోనే సంఘము అంతరించి పోతుంది. నేడు సందేశాన్ని ఇతరులకు

తెలియజేయుటకు ఆరోగ్యకరమైన, ఎదుగుచున్న సంఘం మనకు కావాలి. అంతియొకయ సంఘం నుండి ఈ విషయాన్ని నేర్చుకోగలము.

అ.కా 11:19లో ఈ విధంగా వ్రాయబడి ఉంది-" స్తెఫెను విషయములో కలిగిన శ్రమను బట్టి చెదిరిపోయిన వారు యూదులకు తప్ప మరెవరికిని వాక్యము బోధింపక ఫెనీకే, కుప్ర, అంతియొకయ ప్రదేశముల వరకు సంచరించిరి". దేవుడు సమస్తము తన ఉద్దేశం కొరకు వాడుకున్నాడు (రోమా 8:28). ఇక్కడ శ్రమలను వాడుకున్నాడు శ్రమలు, హింసల వలన వారు తమ ప్రాంతాన్ని విడిచి ఇతర ప్రాంతాలకు చెదిరిపోయి అక్కడ సువార్త వ్యాప్తికి కృషి చేసారు. దేవుడు మనలను కూడా బయటికి వెళ్ళి సువార్తను ప్రకటించాలని కోరుతున్నాడు. దేవుడు మన జీవితాలలో ఏ విధంగా పని చేస్తున్నాడో ఇతరులకు తెలియజేయుటకు మన శ్రమలను హింసలను వాడుకోవాలి, యేసు మనకు ఏ విధంగా సమస్తాన్ని సమకూర్చుతున్నాడో, మనం పూర్తిగా ఆయన యందు ఏ విధంగా నమ్మకం వుంచామో వారికి తెలియచేయాలి.

**యూదులు మరియు అన్యులు**

యెరూషలేము నుండి వచ్చిన యూదులైన క్రైస్తవులు ఇతర యూదులకు యేసును గురించి చెప్పుటకు అంతియొకయకు వచ్చారు. తమ స్వంత ప్రజలలో ముచ్చటించుట ఎవరికైనా సౌలభ్యంగానే ఉంటుంది కదా! అయినా, సంస్కృతుల సరిహద్దులను దాటి, భాష సరిహద్దులను దాటి అన్యులకు సువార్తను అందించుటకు వారు సాహసించారు. వాక్యాన్ని నమ్మిన అన్యులను తమ జాతి వారితో సువార్తను పంచుకున్నారు. ఉద్ఘాటించగా, అన్యులు సువార్తను నమ్మి విశ్వాసులయ్యారు. సర్వలోకానికి వెళ్ళి సువార్తను చెప్పాలని యేసు తానే చెప్పెను (మత్త 28:18-20).

యెరూషలేములో వున్న పేద నివాసులకు ఆహారాన్ని పంచి పెట్టుట ఆత్మతో నింపబడిన ఏడుగురిలో అన్యుడైన నికోలాసు కూడ ఒకడు (అ.కా 6:5). బహుశ హింసలు ఆరంభమైనప్పుడు అతడు స్తెఫను రాళ్ళతో కొట్టి చంపబడిన తరువాత అంతియొకయకు వచ్చి ఉంటాడు. (అ.కా. 8:1). అలాగైతే ఇతర అన్యులకు సువార్తను చెప్పి ఉంటాడు, ఆ విధంగా వాక్యం విస్తరించబడుటకు సహాయపడి ఉంటాడు.

అంతియొకయలో వున్న సంఘాన్ని గురించి చెప్పే కథనం తరువాత రోమా

శతాధిపతియైన కొర్నేలీ మారు మనస్సు పొందడం విషయాన్ని అ.కా 10వ అధ్యాయములో చూస్తాం. ఇది ఎంతో ఆసక్తికరమైన విషయము. అన్యులు సంఘంలో చేరుటకు దేవుడు ద్వారాలను తెరిచాడు. అలా జరుగుటకు దేవుడు చొరవ చూపాల్సి వచ్చింది. ఆత్మయొక్క నూతన కార్యాన్ని అంగీకరించుటకు పేతురును సిద్ధపరచుటకు ప్రభువు దర్శనాన్ని పంపించాడు. ఆలాగున ముగ్గురు క్రొత్త వారి వెంట వెళ్లమని నడిపించాడు. వారు పేతురును రోమా శతాధిపతియైన కొర్నేలీ ఇంటికి నడిపించారు. కొర్నేలీ దేవుని ఎరుగుటకు తహతహలాడుచుండెను. కొర్నేలీ ఇంట పేతురు వాక్యాన్ని బోధించుచుండగా నూతన విశ్వాసులుగా మారిన అతను మీదికి పరిశుద్ధాత్ముడు క్రుమ్మరించబడెను. పెంతెకోస్తు రోజున కుమ్మరింపబడినట్లుగా పరిశుద్ధాత్మని శక్తి ప్రదర్శన దేవుని దైవిక ప్రణాళికలో అన్యులు కూడా ఉన్నారనే విషయాన్ని పేతురును అతనితో కూడా వచ్చిన వారిని ఒప్పింపజేసింది.

అయితే క్రైస్తవులైన యూదులు అనేకులు అన్యులు సంఘంలో చేరుటకు ఇష్టపడలేదు ముందు అన్యులు యూదులుగా మారాలి, ఆ తరువాత క్రైస్తవులుగా మారాలని భావించారు. అయితే ఇది దేవుని విధానం కాదు. ఆ విధంగా అంతియొకయలో యూదులతో పాటు అన్యులు కూడా సంఘంలో చేరుటకు ద్వారము తెరవబడింది.

రక్షణకై యేసుయొద్దకు వచ్చిన అన్యులు వీరు మాత్రమే కాదు, ఇతియోపియాకు చెందిన నపుంసకుడు, కొర్నేలీ వీరుకూడా అన్యులే, వీరు యూదులకు సువార్త అందించుటకు చొరవచూపి రక్షణపొందారు. అయితే మొదటిసారి అన్యుల యొద్దకు సువార్తను తీసుకొనిపోవుటను చూస్తున్నాము (అనుబంధం – 2: రక్షణ చూడండి)

**సామాన్య మనుష్యులు**

అపొ. కా. గ్రంథాన్ని వ్రాసిన లూకా అ.కా 11:20లో ఈ విధంగా నమోదు చేశాడు–" కుప్రీయులు కొందరును కురేనీయులు కొందరును వారిలో ఉండిరి. వీరు అంతియొకయ వచ్చి గ్రీసు దేశపు వారితో మాట్లాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి.

కుప్ర అంతియొకయకు ఎంతో దూరంలో లేదు. వాస్తవానికి, బర్నబా కుప్ర

నుండి వచ్చి అంతియొకయ సంఘంలో కీలక పాత్రను పోషించెను. అయితే లూకా పేర్కొనిన వీరి పేర్లు వ్రాయబడలేదు, తెలిసినప్పటికీ, బదులుగా వారిమీదే మనం దృష్టి నిలుపకుండా చేయుటకు దేవుడే పేర్కొనలేదు కాబోలు. తన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనుటకు దేవుడు సామాన్యులైన వారిని సహితం ఏ విధంగా వాడుకుంటాడు అనే దానికి ఇది సాదృశ్యం. దేవుని కొరకు గొప్ప కార్యాలను చేసిన వారిని గురించి తలంచి వారు మనకంటే మెరుగైన వారని భావిస్తాము, సత్యమేమనగా, దేవుని దృష్టిలో మనమందరము ప్రత్యేకమైన వారమే.

వారు చేసింది దేవుని దర్శకత్వంలో, దేవుని సహాయముతో మనలో అందరం చేయగల్గిందే, వీరందరూ ప్రభువును దర్శించుకున్నవారే, ఇతరులు కూడా ఆయనను ఎరుగాలని కోరుకున్నవారు. మనకు ఆదరణ కల్గించే విషయమేమంటే, అంతియొకయలోని గొప్ప సంఘము అపొస్తలుల ద్వారా స్థాపించబడలేదు. గాని యెరూషలేము నుండి వచ్చిన ముఖ్య వ్యక్తిచేగాని, కొందరు సామాన్య వ్యక్తులు మరికొంతమంది సామాన్య వ్యక్తులతో సువార్తను పంచుకొనుట వలన స్థాపించబడింది.

ఈ విధంగా మనం కూడా చేయగలము. ఈ సామాన్య వ్యక్తులు శిక్షణ పొందిన బోధకులు కారు. అ.కా 11:20లో లూకా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు – వారు అన్యులతో మాట్లాడిరి అని అంటున్నాడు. ప్రకటించిరి అని చెప్పుటలేదు. మామూలుగా మాట్లాడారు. వారి దినచర్యలో ఉంచబడిన వారితో యేసును గురించి ముచ్చటించారు.

సువార్త వ్యాప్తి లేదా సంఘం యొక్క పని కేవలం పూర్తికాల సేవకులు లేదా కాపరుల మీదే ఆధారపడి ఉంటే, ఆ సేవ పరిమితి గలదై ఉంటుంది. క్రీస్తును ప్రభువుగా, రక్షకునిగా నమ్మిన ప్రతి వ్యక్తి ఆయన సేవించాల్సిన బాధ్యతను కల్గిఉన్నాడు. అలాగే ఇతరులకు సువార్తను చెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది. ఆ విధంగా సువార్త ప్రబలి సంఘం కట్టబడును. ప్రతి క్రైస్తవుడు క్రీస్తును సేవించాలనే బాధ్యతను గ్రహించాలి, ఆయన కొరకు సాక్ష్యమివ్వాలి, క్రీస్తును పరిచయం చేయడం బహు తేలిక, మనకు తెలిసిన వారితో మాట్లాడినప్పుడల్లా యేసు మన జీవితాలలో తెచ్చిన మార్పును వారు చూడగలరు. సువార్తకు

శ్రేష్ఠమైన వాణిజ్య ప్రకటన – మార్పు చెందిన జీవితం.

**శుభవార్త**

వారు ప్రభువైన యేసును గూర్చిన శుభవార్త చెప్పారు అని లూకా వ్రాశాడు. (అ.కా 11:20). లోకంలో శ్రేష్ఠమైన వార్త మన దగ్గర ఉంది. అవును, మన సందేశంలో ఇబ్బంది పెట్టే సత్యముంది. పాపం, తీర్పును గురించి దుర్వార్త ఉంది. గాని మనం పంచుకునే శుభవార్త, మంచి వార్త, శ్రేష్ఠమైన వార్త ఏమిటంటే – ఉచిత రక్షణను గురించి. పాపాల క్షమాపణ, అవమానం, దోషభారం నుండి విడుదల. నీవు ఇతరులతో మాట్లాడినప్పుడు ఈ సువార్త మీదే దృష్టిని నిలిపేలా శ్రద్ధ తీసుకొనుము.

ఈ సాక్ష్యాలు ప్రభువైన యేసును గూర్చిన సువార్తను పంచుకున్నారు. (అ.కా 11:20). యేసును "క్రీస్తు" అని పిలుచుట వలన అన్యులకు ఏమి అర్థంకాదు. ఎందుకనగా యూదులు మాత్రమే క్రీస్తు (మెస్సీయా) కొరకు ఎదురు చూచుచుండిరి. అయితే అంతియొకయలోని వారు ప్రభువు అంటే ఏమిటో ఎరుగుదురు. వాస్తవానికి అనేక మంది వాసులకు సీజర్ ప్రభువు (సార్వభౌముడు, రక్షకుడు, దేవుడు), యేసును సీజర్‌కు సమానంగా ఎంచడం లేదా గొప్ప చేసి మాట్లాడడం హింసలను కొని తెచ్చుకోవడమే అయితే వారు తమ సాక్ష్యం విషయాలలో నమ్మకంగా ఉండిరి. అలాగే మనం కూడా మన చుట్టూవున్నవారికి యేసును ప్రభువుగా నమ్మకంగా ప్రకటించ బద్ధులమై ఉన్నాము, వారు ఆయనను తిరస్కరించినప్పటికీ లేదా మనలను విమర్శించినప్పటికీ, అందరూ ఆయనను తిరస్కరించారు. కొందరు స్పందిస్తారు. నిత్య జీవాన్ని పొందుకుంటారు. ఒక వ్యక్తిని క్రీస్తుకు పరిచయం చేయడం ఎంత సంతోషం మరియు ఆధిక్యతగల పనియో!

**గొప్ప స్పందన**

వారి నమ్మకత్వాన్ని బట్టి "ప్రభువు హస్తము వారికి తోడైయుండెను" అని లూకా వ్రాశాడు (అ.కా 11:21). దేవుడు తన పరిశుద్ధాత్మచే మనకు సామర్థ్యాన్ని కలుగజేసి నడిపించకపోతే నిజమైన, నిలిచి ఉండే విజయం మనకు లభ్యం కాదు. ఫలితంగా నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి (21). వీరెవరు? ఈ అన్యులలో అనేకులు దేవునికి భయపడువారు, కొర్నేలీ, ఇతియోపీయుడైన

నపుంసకునివలె, నిజమైన దేవుని మీద ఆధారపడాలని, యూదులతో కలిసి ఆరంభించిన వారు. యూదా మతంలో కలువని వారు, అన్యులు వారి మతం వలన అసంతృప్తి చెంది యేసు సువార్త పట్ల ఆకర్షితులైన వారు అనేక మంది యూదులు కూడా యేసునందు నమ్మకముంచిరి.

ఇక్కడ ఎలాగు సంఘం వర్ధిల్లుచున్నదో దానికి మంచి ఉదాహరణను చూస్తాము. హింసింపబడుతూ బ్రతుకు జీవుడా అంటూ పారిపోయిన చిన్న గుంపు నుండి అంతియొకయలో క్రీస్తునొద్దకు పెద్ద సంఖ్యలో రావడం చూస్తాము. వాస్తవానికి మూడు సార్లు పెద్ద సంఖ్యలో వచ్చి చేరిరి అని లూకా నొక్కి చెప్పెను (అ.కా 11:21, 24, 26). మనం చూసినట్లే, సంఘం ఎదుగుదలకు కారణము చాలా సులువైనది – ప్రభువు హస్తము వారికి తోడుగా ఉండెను (అ.కా 11:21). వారు ఎంతగా విజయవంతమయ్యారంటే, క్రీ.శ 325 లో నికేయ కౌన్సిల్ అంతియొకయలో కూడినప్పుడు, అంటియొకయలో 2 లక్షల మంది క్రైస్తవులు ఉన్నట్లు నమోదు చేయబడింది. ఆ పట్టణంలో వున్న వారిలో నాలుగవ వంతు క్రైస్తవులే.

**నా జీవితం మరియు పరిచర్య:**

రక్షణ నిమిత్తం యేసువొద్దకు నడిపించే అద్భుతమైన ఆధిక్యతను దేవుడు నాకిచ్చాడు. నేను కాపరిగా పని చేస్తున్న సంఘంలోని సభ్యులు కూడా రక్షణ సువార్తను ఎంతో నమ్మకంగా ఇతరులకు పంచుకున్నారో. ఆహారం దొరికే చోటు తెలిసిన పేద భిక్షగాళ్ల వలె మేము భావించి, మిగతా భిక్షగాళ్లకు దాని చిరునామాను చెప్పేవారము మేము అని భావించాము. అయితే సంఘంలో కొద్దిమంది మాత్రమే సువార్త చెప్పే వరాన్ని కల్గిఉంటారు. రక్షింపబడిన వారు ఎదిగేలా, ఆయనను సేవించేలా సహాయపడుటకు నాకు, నా ప్రజలకు దేవుడు ఆధ్యాత్మికవరాలను పంచి ఇచ్చాడు. ఆధ్యాత్మికవరాలను గురించి 8వ అధ్యాయంలో వివరించేటప్పుడు ఈ విషయం మీద వివరిస్తాను.

**నేడు అన్వయము**

సంఖ్యాపరంగా సంఘం వర్ధిల్లినంత మాత్రాన దేవుడు ఆశీర్వాదాలను కుమ్మరించడు, అంతియొకయ సంఘం వాడిన సూత్రాలను ఆచరించుట ద్వారా

సంఘం సంఖ్యాపరంగా విస్తరిస్తుందని చెప్పలేము. దేవుడు ప్రతి ఎదుగుచున్న సంఘాన్ని దీవిస్తున్నాడు అనుకోవడం పొరపాటు, ఎందుకంటే లోక విషయాలను లేదా లోక సంబంధమైన బోధల ద్వారా సంఖ్యాపరంగా సంఘం వర్ధిల్లవచ్చును.

అయినప్పటికీ, అవకాశం దొరికినప్పుడల్లా యేసు గురించిన శుభవార్తను ఇతరులతో పంచుకోవాలి. అవకాశాలను కనిపెట్టుము, నీకొరకు ద్వారాలు తెరచుకోవాలని చూడవద్దు.

కప్ప, బల్లి ఈ రెండు ఆహార సంపాదనకై భిన్నమైన దారులను అనుసరిస్తాయి. కప్ప కీటకం తన దగ్గరకు వచ్చేలా కాచుకొని కూచొని రాగానే నోట్లోకి లాగేసుకుంటుంది. బల్లి అలాగాక నాలుగు దిక్కులా ఆహారం కోసం గాలిస్తూ ఉంటుంది. యేసును గురించి ఇతరులకు చెప్పే విషయంలో నీవు ఎలాంటి వాడివి? నీ సంఘం ఎలాంటిది? మనము బల్లిలా ఉండాలి (1 పేతురు 3:15). బల్లి శక్తినంతా ధారపోస్తుంది, అవసరమైతే తన తోకను త్యాగం చేస్తుంది, అంతేగాని ఆహారం కోసం వెదకకుండా మానుకోదు.

యేసును గురించిన శుభవార్తను ఇతరులకు చెప్పుటకు దేవుడు నీ మీదే ఆశపెట్టుకున్నాడు. సంఘాలనుండి, క్రైస్తవుల నుండి దేవుడు ఆశిస్తున్నది ఇదే. ఆరోగ్యకరమైన సంఘం ఇతరులతో శుభవార్తను పంచుకుంటుంది, హింసలు, వ్యతిరేకతలు ఎదురైనప్పటికీ, దైవభక్తిగల సంఘాలు తమ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకుంటాయి. నాయకులు ఈ విషయంలో మాదిరిని కనబరుస్తూ, సువార్త చెప్పే పని నిమిత్తం ఇతరులకు శిక్షణ ఇస్తారు. సంఘాలు నూతన సంఘాలను స్థాపిస్తూ, తమ చుట్టూ వున్న ప్రజలకు సువార్తను ప్రకటించాలి. సమాజం కోసం, పంపబడిన వారి కోసం ప్రార్థించాలి. అదే మాదిరి యేసు వలె జీవిస్తూ ఇతరులకు మాదిరిని కనబరచాలి, మనకు అవకాశం దొరికినప్పుడల్లా ఇతరులతో మనం మాట్లాడాలి.

మన జీవితము, మాటలు దేవుని కృపను ప్రతిబింబింప చేసినప్పుడు, ఇతరులు రక్షకుని యొద్దకు ఆకర్షితులౌతారు. దేవుడు తన సంఘం నుండి ఆశించేది ఇదొక్కటే – కృపచే జీవించుట.

## 2. దేవుని కృపను ప్రతిబింబించాలి

## (అపో.కా. 11:22-24)

“వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో వున్న సంఘపువారు విని బర్నబాను అంతియొకయకు వరకు పంపిరి. అయితే ఆయన వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను. అతడు పరిశుద్ధాత్మతోను, విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు, బహుజనులు ప్రభువు పక్షమున చేరిరి.”

అంతియొకయ సంఘంలోకి అనేకమంది అన్యులు యేసుయొద్దకు వస్తున్నారనే వార్త యెరూషలేములో వున్న నాయకులకు చేరింది. పెంతెకోస్తునాడు అనేక మంది ఎలాగు మారు మనస్సు పొందారో అలాగున జరిగింది. ఇది దేవుని యొద్దనుండి పలికినదనే నిశ్చయతను కల్గిఉండాలని ఆదిమ సంఘం కోరింది.

**సంఘము**

సంఘము అనే మాటవాడినప్పుడు, యొరూషలేము లేదా అంతియొకయ సంఘాన్ని గూర్చి మేము మాట్లాడుచున్నాము అని అర్ధం చేసుకోవాలి. “సంఘము” అనగా పిలువబడిన వారి గుంపు లేదా సమాజము (అ.కా 7:38, 19:32, 39, 41). క్రైస్తవులు కూడుకొనుట అనే అర్థంతో నేడు వాడుచున్నాము. సంఘమును క్రీస్తు శరీరము అని కూడా పిలుస్తాము (కొలొస్సై 1:18).

యేసు మరణం మరియు పునరుత్థానాల ముందు సంఘము లేదు. పెంతెకొస్తు రోజున దేవునిచే స్థాపించబడింది (1 కొరింథీ 12:13). తన వధువుగా క్రైస్తవులనందరిని పరలోకానికి తీసుకొని పోవుటకు యేసు తిరిగి వచ్చునప్పుడు సంఘము భూమి మీదినుండి కొనిపోబడును (2థెస్స 2, ప్రక 3:10-11, 19:7-9, 1థెస్స 1:10) కాబట్టి సంఘము భూమి మీద పెంతెకొస్తు నుండి ఎత్తబడే వరకు మాత్రమే ఉంటుంది.

తన సంఘముతో తనకున్న సంబంధాన్ని యేసు అనేక రీతులుగా పేర్కొన్నాడు. గొఱ్ఱెల కాపరి, గొఱ్ఱెలు (యోహా 10), ద్రాక్షవల్లి, తీగెలు (యోహా 15), మూల రాయి, రాళ్లు (ఎఫెసీ 2:19-21), ప్రధాన యాజకుడు, రాజ్య యాజకులు (1 పేతురు 2), చివరి ఆదాము, నూతన సృష్టి (రోమా 5), పెండ్లి కూమారుడు,

పెండ్లి కుమార్తె (ఎఫెసీ 5), శిరస్సు, శరీరము 1 కొరింథీ 12) వీటన్నింటిలో తనను అనుసరించే వారికి నాయకునిగా యేసును చూస్తాము.

బైబిలులో సంఘము అనే పదం రెండు విధాలుగా వాడబడింది. ఒకటి, ఈ సమయంలో భూమి మీద వున్న క్రీస్తు శరీరము. ఇందులో నిజంగా తిరిగి జన్మించిన విశ్వాసులు, యూదులైన అన్యులైన మరో విధంగా, ఒక భూభాగంలో వున్న స్థానిక విశ్వాసుల గుంపు. యెరూషలేము సంఘమ, అంతియొకయ సంఘము అని చెప్పినప్పుడు ఈ భావంతోనే చెబుతున్నాము. నేడు సంఘము అనగా ఒక భవనం, విశ్వాసులు కూడుకునే ఒక భవంతి అనే భావనతో వాడుతున్నాము. ఆరంభ సంఘము గృహాలలో కూడుకునేది. గుంపు పెద్దదైనప్పుడు రెండు గుంపులుగా విడిపోయి మరో గృహములో కూడుకునేవారు. ఆ విధంగా అంతియొకయ లేదా యెరూషలేములోని సంఘం అనేక గృహ సంఘాల కలయిక. మనకు నేడు ఉన్నట్లుగా పెద్ద మందిరాలు ఆ కాలంలో లేవు. కాబట్టి అంతియొకయలో సంఘమును గూర్చి మనం మాట్లాడుచున్నప్పుడు. ఆ పట్టణంలో గృహాలలో కూడుకుంటున్న చిన్న చిన్న గ్రూపుల సమూహాలను గురించి చెబుతున్నాము. ప్రతి చిన్న గ్రూపుకు ఒక నాయకుడు మరియు పట్టణములో వున్న సంఘాలన్నింటిని పర్యవేక్షించుటకు ఒక నాయకుడు ఉంటాడు. అప్పుడప్పుడు ఈ చిన్న గ్రూపుల వారందరు కూడుకుని దేవుని ఆరాధిస్తారు. (మరింత వివరాలకు అనుబంధం-2 రక్షణ చదవండి!)

కాబట్టి యెరూషలేములో వున్న సంఘము మొట్టమొదట పెంతుకోస్తు నాడు స్థాపించబడి సువార్త వ్యాప్తి చెందిన కొలదీ వర్ధిల్లుతూ వుంది. అంతియొకయలో సంఘం ఎదుగుదల దేవుని వలన కలిగినదనే విషయాన్ని ఖచ్చితంగా నిర్ధారణ చేసుకునే నిమిత్తం దర్శించారు. యేసుతో జీవించిన వారు, ఆయనతో కలిసి ప్రయాణం చేసిన ఆయన శిష్యులు యాకోబు, యేసు సహచరుడు, పునరుత్థానం తరువాత రక్షణలోకి వచ్చాడు. ఈయన కూడ అపోస్తలులతో పాటు నడిచెను. (అ.కా 1:14, 12:17, 15:13, 21:8 ; గలతీ 1:19).

**అన్యులు యూదులుగా మారాల్సిందేనా?**

యెరూషలేములో వున్న యూదులు క్రైస్తవులుగా మారిన వారు అన్యులు మొదట యూదులుగా మారకుండా క్రైస్తవులుగా మారడం హేయమైన చర్య అని

భావించారు. సున్నతి ముఖ్యమైన ఆచారము. క్రైస్తవ్యం యూదా సమాజంలోనే పుట్టింది గనుక, మొదటి క్రైస్తవులు యూదులే గనుక, సహజంగానే వారు భావించిందే చేయుటకు, సరైనది కాకపోయినా, క్రైస్తవులుగా మారాలంటే ముందు యూదులుగా మారాలి. సున్నతి పొందాలి. అయినా, కొర్నేలి నపుంసకుడైన ఐతియోపీయుని వారు ముందుగా యూదులుగా మార్చబడకుండానే క్రైస్తవులైయ్యారు. అన్యులందరికీ ఇదే సూత్రం వర్తించదా?

అపొస్తలుల నాయకత్వం క్రింద ఉండకుండా నూతన నాయకులు ఏమి చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకొనుటకు యెరూషలేములోవున్న నాయకులు ఇష్టపడ్డారు.

**బర్నాబాను అంతియొకయకు పంపించారు**

బర్నాబా ఈ పనికి తగిన వాడని ఎంచి, ఈ విషయాన్ని తెలుసుకొని వచ్చుటకు బర్నాబాను అంతియొకియకు పంపించారు. ఇతడు కుప్రకు చెందినవాడు, అన్యులకు సువార్తను పంచుకున్న వారిలో ఒకడు (అ.కా 11:20). ఇక్కడి ప్రజలను ఎరిగిన వాడు, వారి సంస్కృతిని గురించి తెలుసుకున్నవాడు. క్రొత్త వారైనప్పటికి అక్కడి వారు నమ్మారు (మరింత వివరాలకై అనుబంధం-4 బర్నబా – క్లుప్త సారాంశమును చదవండి).

బర్నబా 'సత్పురుషుడు' పరిశుద్ధాత్మతోను, విశ్వాసముతోను నిండికొని యుండెను (అపో. కా 11:24). యెరూషలేములో వున్న పేద విశ్వాసులకు చాలా డబ్బును ఇచ్చిన దారాళపు దాత (అ.కా 4:32, 37) బర్నబా నాయకుడు, సేవకుడు, దేవునికి సమర్పించుకున్నవాడు. ఇరు వర్గాల వారికి నమ్మకమైన వ్యక్తి, సానుకూల దృక్పథం కలవాడు. ఆదరించేవాడు, హెచ్చరించేవాడు (అ.కా 4:36). యేసు కొరకు జీవించిన సత్పురుషుడు.

గమనించండి, బర్నబా బాగా చదువుకున్నవాడని, తెలివైన వాడని, తలాంతులు గలవాడని బైబిలు చెప్పడం లేదు. అలాంటి అర్హతలు అతనికి ఉండి ఉండవచ్చును లేకపోయుండి ఉండవచ్చును. వారికి కావలసింది, దేవునికి కావలసింది ఒక్కటే – దేవుని ఆత్మచే నింపబడి, నడిపించబడే నిరూపితమైన శీలాన్ని కలవానిగా ఆమోదించబడ్డాడు. ఈ నాడు కూడా ఇలాంటి నాయకుల కోసమే దేవుడు

చూస్తూ ఉన్నాడు. ఇతరులను వారి విద్యార్హతలు, వృత్తి, శిక్షణ, వరాలు మున్నగు వాటిని చూస్తాము వాటిని బట్టి అంచనా వేస్తాము (1 సమూ 16:7) గాని దేవుడు హృదయాన్ని చూస్తాడు. నమ్మకంగా యేసును సేవించే హృదయాభిలాష గల వ్యక్తి బర్నబా. ఇలాంటి అభిలాష నీకుంటే, పరిశుద్ధాత్మ మీదే నీవు ఎల్లప్పుడు ఆధారపడతావు, దేవుడు తన మహిమార్థం మనకు సామర్థ్యాన్నిచ్చి వాడుకుంటాడు.

బర్నబా చాలా ప్రాముఖ్యమైన పని కల్గిఉండెను. క్రైస్తవులుగా మారుతున్న వారిపట్ల మాత్రమేగాక క్రీస్తును అనుసరించే వారందరి పట్ల కూడా గొప్ప బాధ్యతను కలిగి ఉండెను. సంఘం కొరకు ఇది ముఖ్యమైన ఘట్టం. లేకపోతే యూదుల క్రైస్తవ్యం, అన్యుల క్రైస్తవ్యం రెండుగా సంఘం విభజింపబడి ఉండేది. ఇంకా ఘోరమేమంటే, అసలు అన్యులకు ప్రవేశం లేదు కేవలం యూదులు మాత్రమే యేసులోవున్న రక్షణకు పాత్రులనే వాదం మొదలయ్యేది. ఈనాడు చాలామంది క్రైస్తవులు అన్యులే కాబట్టి బర్నబా ముఖ్యమైన పనిచేయాల్సి ఉంది.

బర్నబా సత్పురుషుడు, విశ్వాసంతోను, పరిశుద్ధాత్మతోను నింపబడిన వాడు అని అన్యుడైన లూకా, అపొస్తలుల కార్యాలు గ్రంథ రచయిత, ఎలాగు తెలుసుకోగలిగాడు? ఆదిమ సంఘ చరిత్రకారుల ప్రకారం, లూకా అంతియొకయకు చెందినవాడు. అతడు కూడా అన్యుడే, లూకా విశ్వాసంలోకి వచ్చాక బర్నబా యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చెను. అందుకే ప్రత్యక్ష సాక్షిగా అంతియొకయ సంఘం గురించి, బర్నబా గురించి లూకా వ్రాశాడు.

**దేవుని కృప కనబడింది**

దేవుని కృప అదృశ్యమైనది కాని కృపచేత మార్చబడిన జీవితాలను మనం చూడగలం. బర్నబా అంతియొకయ సంఘంలో పనిచేస్తున్నా దేవుని కృపను చూశాడు (అ.కా 11:23). దేవుని కృప జీవితాలను మార్చుతుంది, అంతియొకయలో అప్పుడు పనిచేసినట్లే నేడు పనిచేస్తుంది.

కృపకు విరుద్ధమైనది, ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుట ద్వారా దేవుని మెప్పు పొందాలని తమ స్వంత సామర్థ్యాన్ని నమ్ముకుని గర్వించుట (లూకా 18:9). స్వనీతి (గర్వం)దీనికి మూలం సత్యమేమనగా, దేవుని ఎదుట మెప్పు పొందే నీతి మన యొద్దలేదు, ఆయనను సంతోషపరిచేలా మనమేమియు చేయలేము, ఎందుకంటే

శిక్షావిధికి పాత్రులమైన దోషముతో నిండిన పాపులము మనము (ఫిలి 3:9, రోమా 3:22, కీర్తన 16:2) అయితే ఆయనను ప్రేమించడం తప్ప ఇంకేమి చేయలేము మనము (మత్త 22:37, లూకా 10:27). మనకోసం కావల్సినదంతయు ఆయన చేశాడు. అదే కృపంటే, నిర్హేతుకమైన ఆయన ప్రేమను, అనుగ్రహాన్ని ఉచితంగా మనం స్వీకరిస్తాము మనలో గొప్పతనం ఉందని కాదు గాని ఆయనకు మనపట్ల వున్న ప్రేమను బట్టి.

దేవుని మెప్పుపొందాలనే తాపత్రయం హృదయములో నుండి పుట్టేదికాదు బాహ్యమైనది. ఇలాంటి స్వనీతి ప్రయత్నాలు మనకు స్వేచ్ఛను ప్రసాదించలేవు సరికదా మరింతగా మనం బంధీలమైపోతాము. దేవుడు మన చర్యల కంటే ఎక్కువగా మనం ఏ ఉద్దేశంతో చేస్తున్నామో దానిని గమనిస్తాడు. అదే ఆయనకు ముఖ్యము. యేసులా ఉండుటకు మనం ప్రయాసపడాలని ఆయన కోరుతున్నాడు, మన హృదయంలో అది ఆరంభం కావాలి. రక్షణను మనం సంపాదించుకోలేము (ఎఫెసీ 2:8-9). రక్షింపబడ్డాక కృపను సంపాదించుకోలేము, ఎవరైతే దీనులై దేవుని యొద్దకు వస్తారో వారికి కృప ఉచితంగా అనుగ్రహింప బడుతుంది. కేవలం దానిని మనం స్వీకరించాలి (మత్త 5:3; యెష 66:2), స్వనీతి గర్వం, భయంచే ప్రేరేపిత చర్య, కృప ప్రేమచే ప్రేరేపితం - యేసును సేవించుటకు నిన్ను ఏది ప్రేరేపిస్తుంది, గర్వమా లేదా ప్రేమయా?

(మరింత సమాచారం నిమిత్తం అనుబంధం-5,
ధర్మశాస్త్రము మరియు కృప చదవండి.)

అంతియొకయ సంఘంలో దేవుని కృప స్పష్టంగా కనబడుతుంది, ఎందుకంటే అన్యులు, యూదులు అందరికి దేవుని రక్షణ ఉచితంగా అందింది, అందరు కలిసి దేవుని ఆరాధించారు, ఒకరినొకరు సేవించుకున్నారు. మొట్టమొదట అంతియొకయలో వున్న శిష్యులు క్రైస్తవులనబడిరి ఎందుకంటే వారు యేసువలె ప్రవర్తించారు. (అ.కా. 11:26). ఇక్కడున్న క్రైస్తవులు దేవుని కృపను పొంది. దానిని తమ తోటి వారికి పంచారు. ఎలాగంటే, కరవుకాలంలో యెరూషలేములో వున్న పేద క్రైస్తవులకు తమ డబ్బును వారికి సహాయం చేశారు (అ.కా 11:27-30). ఒకరి భారాన్ని ఒకరు భరించారు (లూకా 6:2). వారు భిన్న సంస్కృతుల నుండి వచ్చినప్పటికీ, ఆర్థిక స్థితిగతులు వేరువేరైనప్పటికీ, అంతియొకయ సంఘంలో

సమానత్వం ఉండెను. యేసుకు వారంతా ఒక్కటే సమానమనే భావన వారికి ఉండెను. (అ.కా. 11:18–21) వారి నాయకులలో ఇద్దరు యూదులు, ఇద్దరు అన్యులుండిరి. (ఒకడు మామూలు వ్యక్తి, మరొకరు సంపన్నుడు) ఆఫ్రికా నుండి ఒక నల్ల జాతీయుడు కూడా (అ.కా 13:1). వారంతగా గ్రహించిందేమంటే, సమస్తం దేవుని కృపవలననే కలిగింది. ఈనాడు కూడా సంఘాలనుండి దేవుడు కోరుతున్నది ఇదే. బర్నబా ఇదంతా చూసి సంతోషించాడంటే ఆశ్చర్యం ఏమీ లేదు!

**బర్నబా సంతోషించెను**

బర్నబా వచ్చి దేవుని కృపను చూసి సంతోషించెను (అ.కా 11:23). నిజమైన కృపను నటించలేము. ఒక వ్యక్తి జీవితంలో దేవుని సన్నిధినుండి అది బయటికి వస్తుంది. రక్షింపబడ్డాననుటకు ఋజువు యేసును సేవించాలనే సమర్పణయే. అంతియొకయలోవున్న అన్యులు, యూదుల విషయంలో ఈ విషయం వాస్తవము. బర్నబా, ఒక లేవీయుడు (అ.కా 4:36) దేవుడు అన్యులను కూడా అంగీకరిస్తున్నాడనే విషయాన్ని బర్నబా గ్రహించాడు. మొదట వారు యూదులు కావలసిన అవసరం లేదని దేవుడు స్పష్టం చేశాడు. ఒక వేళ యెరూషలేము నుండి వచ్చిన ధర్మశాస్త్ర ప్రావీణులలో బర్నబా ఒక్కడైతే, అన్యులు మొదట యూదులుగా మారకుండానే క్రైస్తవులవ్వడాన్ని చూసి ఆశ్చర్యపడిపోయేవాడు గాని బర్నబా దేవుని కృపను బట్టి జీవించు వాడు కాబట్టి అతడు దేవుని కృపను చూసి సంతోషించాడు.

నూతన విశ్వాసులలో అనేకమైన లోపాలను బర్నబా చూశాడు. అది వేరే విషయం, ఈ నూతన విశ్వాసులు యేసునొద్దకు వచ్చినప్పుడు వారి అన్యమతాచారాలకు సంబంధించిన భారాన్ని మొత్తం విడిచిపెట్టి రాలేదు. అన్ని వర్ణాల వారితో ఏర్పడిన అంతియొకయా లాంటి సంఘాలలో అనేకమైన ఇబ్బందులు, సంఘర్షణలు ఉంటాయి గాని వాటి మీదే దృష్టిని నిలుపకుండా ఈ ప్రజలను రక్షించిన దేవుని కృప మీదే దృష్టిని నిలిపాడు బర్నబా.

**బర్నబా వారిని ప్రోత్సహించాడు**

బర్నబా అంటే హెచ్చరిక పుత్రుడు (అ.కా. 4:36). ప్రభువును స్థిర హృదయముతో హత్తుకుని ఉండాలని అందరిని హెచ్చరించెను (అ.కా 11:23)

స్థిరంగా ఉండకుండ ఉంటే శోధనలకు గురయ్యే అవకాశం ఉంది, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు (అ.కా 13:43,14:21-22). పాపంద్వారా, భక్తిహీనత ప్రభావం వలన తేలికగా మనం కృపనుండి తొలగిపోయే అవకాశం ఉంది. అంతియొకయలో వున్న నూతన క్రైస్తవులు భక్తి హీనతల సంస్కృతిలో నుండి వచ్చారు ఇంకా దాని ప్రభావం వారి మీద ఉంది గనుక వారికి హెచ్చరిక అవసరం బర్నబాలాంటి ఆదరించే వ్యక్తి వారికి అవసరం ఉంది.

హెచ్చరించుట అనగా "గొప్పతనం వైపు ప్రజలను ప్రేరేపించుట" గ్రీకు పదం 'పారకలియో' అనే మాట యేసు పరిశుద్ధతకు పెట్టెను (యోహా 14:16, 26, 15:26, 16:7). ఆ మాటకు అర్ధం ఆదరణకర్త, ప్రోత్సాహకుడు మనలో పరిశుద్ధాత్మని పని ఆదరించడం, ప్రోత్సహించడం. విశ్వాసంలో నిలకడగా కొనసాగుటకు పరిశుద్ధాత్ముడు మనకు ధైర్యాన్నిస్తాడు, నిరీక్షణనిస్తాడు, ప్రోత్సహిస్తాడు. అంతియొకయలోని క్రైస్తవులకు బర్నబా చేసినట్లే నేడు మనం కూడా చేయాలి.

ఇతరులను ఏ విధంగా ప్రోత్సహించాలో బర్నబాకు బాగా తెలుసు, ప్రజలలో వున్న మంచిని గ్రహించగల్గే మనస్తత్వముగలవాడు. పౌలును బట్టి ఇతరులు సందేహాన్ని వెలిబుచ్చినప్పుడు బర్నబా పౌలు గతాన్ని-అతడు సంఘాన్ని హింసించిన తీరును, గత చరిత్రను చూసికూడా అతనిలో వున్న లోతైన ప్రేమను, దృఢ సంకల్పాన్ని క్రీస్తు పట్ల వున్న విశ్వాసాన్ని పసిగట్ట గల్గాడు. పౌలుకు వత్తాసు పలుకుటకు పూనుకున్నప్పుడు బర్నబా తనను కూడా అపార్ధం చేసుకుంటారేమో అని భయపడలేదు ధైర్యంగా పౌలును వెనుకేసుకొచ్చెను (అ.కా 9:26-27). అతని ప్రోత్సాహం వలననే ఒకప్పుడు సంఘానికి శత్రువుగా వ్యవహరించిన పౌలును ఆదిమ సంఘ నాయకులు తమతో చేర్చుకోగల్గారు (అ.కా 9:27). ప్రతి వ్యక్తిలో వున్న శ్రేష్ఠతను గుర్తుపట్టుటకు, ప్రోత్సహించుటకు సహాయం చేయుమని ప్రభువుని అడుగుము. ఆత్మచేత నింపబడిన వ్యక్తి జీవితంలోని ప్రతి భాగాన్ని పరీక్షించుము. అంతేగాని ఋణాత్మకమైన వ్యర్ధమైన మాటలమీద దృష్టిని నిలుపవద్దు. సగం ఖాళీగా వుందని కాదు, సగం నిండుగా ఉండిన గ్లాసును చూడుము.

తానున్న పరిస్థితుల్లో అప్పుడున్న ఋణాత్మక పరిస్థితులను బట్టి నిరుత్సాహపడే వ్యక్తి కాదు బర్నబా. పౌలుతో విభేదిస్తూనే రెండు మిషనరీలను పూర్తిచేశాడు, క్రీస్తు సువార్త శక్తి ప్రబలుటకు ప్రోత్సహించేందుకు. (అ.కా 11:25–26, 13:2, 15:35) కేవలం తన చుట్టూవున్న వారిని మాత్రమే ప్రోత్సహించుటకు బర్నబా పూనుకోలేదు, అవసరమైన అందరికి క్రీస్తు సువార్తను మోసికొనిపోయాడు. తమ పాపాలచే చెరపట్టబడిన వారందరికి యేసు సందేశాన్ని మోసికొనిపోవుటకు ప్రోత్సహించేందుకు సహాయం చేయుమని ప్రభువుని అడుగుము.

రెండవ అవకాశాన్ని ఎలాగు ఇతరులకు ఇవ్వాలో కూడా బర్నబాకు తెలుసు. పౌలు జాన్ మార్క్ కాదన్నప్పుడు బర్నబా రెండవ అవకాశాన్నిచ్చాడు (అ.కా 15:3–16:10). జాన్‌మార్కును విశ్వాసంలో ప్రోత్సహించినందుకు మనం బర్నబాకు కృతజ్ఞతలు తెలపాలి, తరువాత వారి మధ్యవున్న అభిప్రాయ బేధాలు తొలగిపోయాయి, జాన్ మార్కు నాకు ప్రయోజనకరమై ఉన్నాడని, అతన్ని వెంటబెట్టుకుని రమ్మని తిమోతికి పౌలు వ్రాస్తున్నాడు (2 తిమో 4:11). ఈ జాన్‌మార్కు, మార్కు సువార్తను వ్రాశాడు. ఇది ఎందరినో ప్రోత్సహిస్తూనేఉంది. రెండవ మషనరీ ప్రయాణానికి జాన్ మార్కు తగినవాడు కాదని పౌలు భావించాడు గాని బర్నబా అందుకు ఒప్పుకోలేదు. తొందరపడి వ్యక్తులను దూరం చేసుకోవద్దు, ప్రభువు ఎన్నిసార్లు రెండవ తరుణాన్ని ఇచ్చాడో గుర్తు చేసికొనుము. రెండవ, మూడవ తరుణం అవసరమైన వారిని ప్రోత్సహించుటకు సహాయం చేయుమని ప్రభువును అడుగుము.

### కృప ఇతరులను ఆకర్షిస్తుంది

అంతియొకయలో చూపించబడిన కృప ఫలితంగా, మరియు విశ్వాసంలో నమ్మకం ఉండమని వారిని బర్నబా ప్రోత్సహించిన దానిని బట్టి సంఘం విస్తరించింది, అనేకులను ఆకర్షించింది.(అ.కా 11:24). విగ్రహారాధన చేసే అన్యులు వారి విగ్రహాలను పారవేసి, లైంగిక అపవిత్రతనుండి తొలగిపోయి, అబద్ధమాడుట మాని, వ్యాపారంలో అవినీతిని మానుకుని యేసును ప్రభువుగా అంగీకరించారు. కృప తమ చుట్టూవున్న వారిలో తీసుకొని వచ్చిన మార్పును చూసి, అక్కడున్న అనేకులు యేసును ప్రభువుగా అంగీకరించుటకు ముందుకొచ్చారు.

సువార్త దేవుని వలన కలిగినదనుటకు ఒక ముఖ్యమైన ఋజువు, సువార్త ఎన్నడైనా అదే శక్తివంతమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఆది మానవుల యొద్దకు తీసుకుని పోయిన సువార్తను మార్చాల్సిన అవసరం లేదు. ఎలాంటి సాంస్కృతిక నేపథ్యము లేనప్పటికీ తాము పాపులమని, ఆయన తీర్పును ఎదుర్కోకముందు దేవునిలో ఎలాగు సమాధానపరచబడాలో తెలుసుకోవలసిన అవసరం వారికి ఉంది. ప్రజలకు సరళమైన సువార్త సందేశాన్ని చెప్పినప్పుడు, ప్రజలు మారు మనస్సు పొందుదురు. ఆ విధంగా దేవుడు మన పరిచర్యను ఆశీర్వదిస్తాడు.

## నా జీవితం, పరిచర్య

నేను కాపరిగా పనిచేసే సంఘం ఎంతో ప్రేమించేది, అంగీకరించే సంఘం. వారు ప్రజలకు తీర్పు తీర్చరు. విమర్శించరు, వ్యర్థంగా మాట్లాడరు. మన యొద్దకు వచ్చేవారిలో అనేకులు తమ జీవితాలలో సమస్యలను ఎదుర్కొంటూ వస్తారు. అలాంటి వారు యేసు ప్రేమను, క్షమాపణను ఎంతో ఇష్టపూర్వకంగా కోరుకుంటారు. తమ జీవితాలలో దేవుని కృపానుభూతిని పొందిన వారు, ఇతరులకు ఆ కృపను అందించుటకు ఇష్టపడతారు. ప్రేమ కావలిసిన వారిని, సహాయం కావలసిన వారిని దేవుడు మా సంఘానికి పంపిస్తూ ఉంటాడు. ఇతర సంఘాలలో వున్న ప్రజలు మా సంఘం గురించి చెబుతూ – సమస్యలలో వున్నవారికి సహాయం దొరికే చోటు సంఘం, మాది చాలా చిన్న సంఘం, అయితే మాకు ఇతరులకు సహాయపడే పరిచర్యను దేవుడు మాకిచ్చాడు. మా జీవితాలలో దేవుని కృపను అద్భుతరీతుల్లో మేమంతా అనుభవించిన వారము, ఆయన కృపకై నిత్యము వందనస్థులమై ఉన్నాము. కాబట్టి అవసరంలో వున్న వారికి అదే కృపను మేము చూపగలుగుచున్నాము.

## నేటి అన్వయం

కృప పొందిన లక్షణం కలిగి ఉండాలని దేవుడు నేడు సంఘాల నుండి ఆశిస్తున్నాడు. అందరు సమానంగా అంగీకరించబడాలి, ప్రేమించబడాలి. ఒకరినొకరము మనము ప్రోత్సహించుకోవాలి, సహాయం చేసుకోవాలి. ఇది చేస్తేనే, అది చేయకుండానే మేము నిన్ను ప్రేమిస్తాము అనే కట్టడి ఉండకూడదు. ఒకరినొకరు విమర్శించుకోకూడదు. యేసు మనలను కృపచే అంగీకరించినట్లే

ఇతరులను కూడా అంగీకరించాలి. సంస్కృతిని, విద్యార్హతలు, ఆదాయం ఏదైనా, ఎంతైనా మన ప్రేమ బేషరతుతో కూడినదై ఉండాలి. మనలా ప్రవర్తించని వారి పట్ల కృపను చూపించాలి. అందరిని సమానంగా సంఘంలోనికి ఆహ్వానించాలి. వయస్సు, లింగము, నేపథ్యం ఏదైనా యేసు ప్రేమను చూపించాలి.

నాయకులు ఓపికను, దయను, క్షమాపణను, మృదుత్వాన్ని ప్రతి ఒక్కనికి చూపిస్తూ సంఘం అంతా ఈ లక్షణాలను కలిగిఉండేలా నాయకులు సహాయపడాలి. మన కుటుంబము నుండే ఇది ఆరంభం కావాలి. మనకు భిన్నంగా వున్న వారిపట్ల మరీ విశేషంగా సహనం కలిగిఉండాలి. నిన్ను గాయపరచిన వారిని క్షమించాలి, వారు క్షమాపణ కోరకపోయినా, యేసు మనతో ఈ విధంగానే వ్యవహరిస్తాడు గనుక మనం కూడా అలాగే వ్యవహరించాలి. ఆయనలా ఉండేందుకు ఇలాగు చేయాలి. ఇతరులను విమర్శించకూడదు. తీర్పు తీర్చకూడదు, అవసరమైనప్పుడు, ప్రేమతో సత్యాన్ని తెలుపుము. అయితే ప్రార్థన, స్వీయ పరీక్ష అనంతరం ఎవరి గురించైనా చెడ్డగా మాట్లాడ కూడదు.

అందరిని ఆహ్వానించాము. అందరితో సమానంగా వ్యవహరించుము. యేసు వారిపట్ల ఏ విధంగా వ్యవహరించేవాడో, నీతో ఏ విధంగా వ్యవహరిస్తాడో ఆ విధంగా వారితో వ్యవహరించుము. కృప అంటే అదే మరి. నీ సంఘం ఎంత పెద్దదైనా, ఎంత సంపన్నమైనదైనా, ఈ విధంగా చేయకపోతే యేసును సంతోషపరిచే ఆరోగ్యకరమైన సంఘం అది కానేరదు.

అందరు ఈ విధంగా వ్యవహరించుట ఎలాగో ప్రతి సభ్యునికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం నాయకులకు ఉంది.

## 3. విశ్వాసులకు బోధించుము, శిష్యత్వములో శిక్షణ ఇమ్ము (అ.కా 11:25-26)

"అంతట అతడు పౌలును వెదుకుటకు తూర్సునకు వెళ్ళి అతనిని కనుగొని అంటియొకయకు తోడుకొని వచ్చెను. వారు కలిసి ఒక సంవత్సరమంతయు సంఘములో ఉండి, బహుజనులకు వాక్యము బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి".

అంతియొకయ సంఘం విస్తరించినందున దేవుని వాక్యం బోధించాల్సిన అవసరం ఏర్పడిందని బర్నబా తెలుసుకుని, ఆ విషయాన్ని యెరూషలేములో వున్న సంఘ నాయకులకు సమాచారాన్ని, సంఘం ఎదుగుదలను వారికి తెలియజేసాడు. బర్నబా మాత్రము అంతియొకయలోనే నిలిచిపోయెను. దేవుని ఏ విధంగా సేవించాలో నీవు తెలుసుకోవాలంటే ఆయన ఎక్కడ పనిచేస్తున్నాడో చూసి అక్కడ ఆయనతో కలిసిపోవాలి, బర్నబా చేసిందిదే.

ఆరోగ్యకరమైన, ఎదుగుచున్న క్రైస్తవులుగా ఉండాలంటే దేవుని వాక్యాన్ని వారు నేర్చుకోవాలి అని బర్నబా గ్రహించాడు. బోధించుటకు సామర్ధ్యంగల వ్యక్తి కోసం ఆలోచించగా పౌలు అతని మదిలో మెదిలాడు. అప్పట్లో పౌలు సౌలుగానే పిలువబడుచుండెను, అతడు క్రైస్తవుడు కాకముందే యూదా మత ప్రబోధకునిగా మంచి పేరు గడించాడు. (మరింత సమాచారం కోసం అనుబంధం 6 (అంతియొకయా కంటే ముందు చూడుము) పౌలు యొక్క జీవితం.

### నాయకులకు సహాయం కావాలి

తనకు సహాయం అవసరం ఉందనే విషయాన్ని బర్నబా ఎరిగాడు. తనకున్న నాయకత్వం ప్రోత్సహించడం అనే వరాలను వాడుకున్నాడు. అయితే బోధించుటకు ఒక వ్యక్తి కావాలని తెలుసుకున్నాడు. మంచి నాయకుడు తన బలాన్ని, బలహీనతలను ఎరిగి ఉంటాడు. పరిచర్యలు ఇతరులు తమ వరాలను వాడుకునేలా ప్రోత్సహిస్తాడు. మంచి నాయకుడు సహాయం కోసం అడుగుతాడు, బర్నబా అలాగే చేసాడు.

పౌలు దమస్కు మార్గమున యేసును ఎదుర్కొన్నాడు (అ.కా 19:1-19)

యేసు చనిపోయిన పున:రుత్థానమైన 3 లేదా నాలుగు సంవత్సరాల అనంతరం ఈ సంఘటన జరిగింది. యేసును ఎదుర్కొన్న తరువాత 12 సంవత్సరాలు విశ్వాసంతో ఎదుగుతూ, లేఖనాలను అర్థంచేసుకొనుటలో గడిపాడు. 9 సంవత్సరాల క్రితమే యెరూషలేములో బర్నబా పౌలును చూశాడు. అప్పుడు ఒక తోటి విశ్వాసిగా పౌలును శిష్యులకు పరిచర్య చేశాడు. (అ.కా. 9:26–29). భద్రత కారణాన పౌలు యెరూషలేమును విడిచి తూర్పుకు వెళ్లిన సంగతి బర్నబాకు తెలుసు (అ.కా. 9:30) కాబట్టి పౌలును కనుగొనడం అంత తేలికైన పనేమీ కాదు. పౌలు కోసం ఎంతో జాగ్రత్తగా వెదికాడు. అతని జాడ కనుగొని, అంతియొకయకు తోడుకొచ్చేంత వరకు బర్నబా పట్టు విడువలేదు.

**పౌలు**

ఈ సంవత్సర కాలంలో పౌలు తమ వారిచే తిరస్కరించబడెను (ఫిలి 3:8) తూర్పులో పనిచేస్తున్నప్పుడు తన విశ్వాసం నిమిత్తం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఇబ్బందులు చాలా మట్టుకు యూదుల వలననే కలిగినవి ఎందుకంటే పౌలు అన్యులకు సువార్త ప్రకటించుచుండెను. పౌలు ఎక్కడున్నా ఎంతో నమ్మకంగా సేవ చేయుచుండెను. మనలను గొప్ప సేవ నిమిత్తం దేవుడు పిలువకముందు ఆయన మనకిచ్చిన చిన్న సేవలో నమ్మకంగా కొనసాగుతూ ఉండాలి. కొంచెములో నమ్మకంగా లేకుండా ఎక్కువ వాటిలో నమ్మకంగా ఉండలేము. అదనంగా, ఈ కాలంలో దేవుడు పౌలుకు శిక్షణ ఇస్తూ ఎదిగింపచేసెను. రాత్రికి రాత్రే ఏ నాయకుడు గొప్ప నాయకుడు కాలేడు. నేర్చుకొనుటకు ఎదుగుటకు సమయం పడుతుంది అందుకే పౌలు తిమోతిని హెచ్చరించాడు – క్రొత్త విశ్వాసులను నాయకులుగా నియమించవద్దని (1 తిమోతి 3:6) ఎదుగుదల జీవితంలో కొనసాగుతుంది.

ఆయనను సేవించే వారందరూ ఎదుగుతూ ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఇతరులను నడిపించేందుకు యుక్తి కాలమందు పౌలు అనేక సంవత్సరాలుగా ఎదుగుతూ, నేర్చుకుంటూ ఉండెను.

**బర్నబా పౌలును నియమించాడు**

రక్షింపబడకముందు నుండే బర్నబా పౌలు ఒకరికొకరు పరిచయస్తులే, బహుశా

వారు కలిసిఉంటూ కూర్చునేవారేమో. వారిద్దరి మధ్య ఒకరి మీద ఒకరికి నమ్మకం, గౌరవం పెంపొందింది. పౌలును యెరూషలేములోని నాయకులు అంగీకరించేలా చేసింది బర్నబా (అ.కా 9:27). ఇప్పుడు 90 మైళ్ళ దూరంలో వున్న అంతియొకయకు రమ్మని బర్నబా పౌలును కోరుతున్నాడు.

**బైబిలే మన ఏకైక అధికారం**

బర్నబా మరియు పౌలు దేవుని వాక్యాన్ని ప్రజలకు బోధించారు వారి స్వంత అభిప్రాయాలు లేదా ఆలోచనలు కాదు, ప్రజలను తమ కథలతో లేదా రాజకీయ వాఖ్యానాలతో వినోదం కలిగించ లేదు. విశ్వాసులందరికి దేవుని వాక్యమే అధికారం కలదని వారు నమ్మి ఆ విధంగా బోధించారు. అన్యులు క్రైస్తవులుగా మారాక ముందు యూదులుగా మారాలని కొంతమంది క్రైస్తవులుగా మారిన యూదులు అన్నప్పుడు, అంతియొకయలో వున్న క్రైస్తవులు బైబిలు ఏమి చెబుతుందని లేఖనాలను వెదికారు (అ.కా 15:1-21, 2 తిమో 3:16-17). విశ్వాసానికి మూలము బైబిలు (రోమా 10:7), పవిత్రీకరణకు (కీర్త 119:9, యోహాను 15:3) ఎదుగుదలకు (1 పేతురు 2:2).

అంతియొకయలో బర్నబా పౌలుతో కలిసి ఆరంభించింది పౌలు పరిచర్య అంతం వరకు కొనసాగింది. ఆయన క్రొత్త పట్టణానికి వెళ్ళినప్పుడు, నమాజమందిరాలలోకి వెళ్ళి అక్కడ దేవుని వాక్యాన్ని బోధించేవాడు. కొందరు సానుకూలంగా స్పందించేవారు. మరికొందరు తిరస్కరించేవారు, ఇంకా ఎక్కువగా తెలుసుకొనేవారిని ఒక ఇంటిలో కూర్చి వారితో వుంటూ వాక్యం బోధిస్తూ స్థానిక సంఘాన్ని స్థాపించాడు.

వారు కూడుకున్నప్పుడు సంఘంలో జరిగే ముఖ్యమైన పని వాక్యాన్ని బోధించడమే. వాక్యాన్ని బోధించకుండా ఒక సంఘం సంఖ్యాపరంగా ఎదుగ గలదు కాని, దేవుని వాక్యాన్ని బోధించకుండా, ఎదుగకుండా ఉంటే అది ఆరోగ్యకరమైన సంఘం కాదు.

బైబిలులో లేని బోధను తిరస్కరించాడన్న మాట. అబద్ధ బోధకులు దేవుడు ఆర్థికంగా మిమ్ములను దీవిస్తాడని, మిమ్ములను స్వస్థపరుస్తాడని కబుర్లు చెబుతూ

ఉంటారు. రక్షింపబడుటకు, రక్షణను కొనసాగించుటకు సత్క్రియలు చేయాలని లేకపోతే రక్షణ పోతుందని వారు బోధిస్తారు. ఆచార కర్మకాండలు, సాంప్రదాయాలను బట్టి దేవుడు సంతోషిస్తాడని చెబుతారు. దేవుడు తన సంఘం సైద్ధాంతికంగా పవిత్రులుగా ఉండాలని కోరుతారు (రోమా 16:17, గలతీ 1:6, ఎఫెసీ 4:14-15, 5:11, 2 యోహాను 9-11). తన ప్రజలు, సంఘం పవిత్రంగా ఉండాలని ఆయన కోరుతున్నాడు. మనం చెప్పే విషయాలలో, చేసే వాటిల్లో (1పేతురు 1:14-16, ఫిలి 2:14-16) ప్రతి విషయాన్ని లేఖనాలతో పరీక్షించాలి. దేవుడు చెప్పే విషయాలనే మనం చెబుతున్నామని ఖచ్చితంగా తెలుసుకోవాలి (అ.కా 17:11, 1 థెస్స 5:21, 1 పే 4:11). దేవుడు తన సంఘం పవిత్రంగా, పరిశుద్ధంగా ఉండాలని కోరుతున్నాడు (1పేతురు 1:14-16, ఫిలి 2:14-16) మన జీవితాలలో పరిశుద్ధత, పవిత్రత మనలో స్వార్ధాన్ని తొలగిస్తుంది

**కాపరి– బోధకుడు**

దేవుని వాక్యాన్ని నేర్చుకొనుటకు, జీవితాలకు అన్వయించుకొనుటకు సమయం పడుతుంది. పౌలు12 సంవత్సరాల పాటు నేర్చుకొనుటలో గడిపాడు. బర్నబాతో కలిసి పౌలు అంతియొకయలో బోధించాడు (అ.కా 11:26). బైబిలు స్టడీ, సందేశాలను చెప్పడం కాదు, క్రమబద్ధమైన బైబిలు బోధ చేశారు. విస్తరిస్తూ వున్న సంఘంలో వారు అనేక రకములైన కార్యక్రమాలను చేపట్టేవారు గాని. వాక్యాన్ని బోధించడం ఎంతో కీలకమైనది. దేవుడు నాయకుల నుండి ఆశించేది ఇదే - నా గొఱ్ఱెలను మేపుము (యోహాను 21:15-17),

విశ్వాసులను పోషించుటకు వరాలుగల్గిన బోధకులను సమకూర్చుతానని దేవుడు వాగ్దానం చేశాడు. కాపరి - బోధకుని పని ఇది. దేవుని ప్రజలను నడిపించువారిలో కొందరికి కాపరిగా పనిచేసే వరం ఉంటుంది, అందులో దేవుని వాక్యాన్ని బోధించడం కూడా ఇమిడి ఉంది (ఎఫెసీ 4:11-12) కాపరిగా, శ్రద్ధ చూపాలి, నడిపించాలి, ప్రజలను సంరక్షించాలి. బోధకునిగా దేవుని వాక్యంచే దేవుని ప్రజలను పోషించాలి, అప్పుడు వారు బలంగా, ఆరోగ్యవంతులుగా ఎదుగుతారు. అంతియొకయలో పౌలు బర్నబాలు ఇదే పని చేశారు. అక్కడి

ప్రజలు దేవుని గురించి నేర్చకోవడమే కాదు, వారి అనుదిన జీవితాలలో ఆయన ఆజ్ఞలను పాటించేవారు. యేసు బృహత్తర ఆజ్ఞ ఇస్తూ – నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి"(మత్త 28:20) (మరింత సమాచారం కోసం నేను వ్రాసిన "దేవుడు కాపరులనుండి ఏమి ఆశిస్తున్నాడు" అనే గ్రంథాన్ని చూడుము).

చిక్కటి టీ, చప్పటి టీ మధ్యవున్న తేడాను గమనించండి. రెండింటిలోను అవేనీళ్ళు, చాయిపత్తా వేసి కాయబడుతాయి. చిక్కటి టీ ఎప్పుడు తయారౌతుందంటే టీ పౌడర్ ఎక్కువ కాలం నీళ్లలో మరిగినప్పుడు ఏర్పడుతుంది. నీరు ఆకుల్లోకి, ఆకులు నీళ్లలోకి వెళ్ళినప్పుడు ఎక్కువ సమయం మరిగినప్పుడు టీ పౌడర్‌లో లేదా ఆకుల్లో వున్న సారం నీటిలో కరిగిపోయి టీ చిక్కగా, ఘాటుగా తయారౌతుంది. అలాగే మనం దేవుని వాక్యంలో ఎంత ఎక్కువ సమయం గడిపితే అంత ఎక్కువగా వాక్యం మనలో పనిచేస్తుంది. వాక్యంలో మనం అంతగా లీనమైపోతాము. టీ వలె ఎంత ఎక్కువ దైవ వాక్య అధ్యయనంలో, ధ్యానంలో గడిపితే అంత బలంగా మనం ఎదుగుతాము. బైబిలు నేర్చుకోవడం ఒక సంవత్సరంలో జరిగే పనికాదు. నిరంతరం జరిగే అధ్యయన ప్రక్రియ ఇది. పౌలు, బర్నబాలు ఈ విధంగా చేశారు. వారు ఇతరులకు బోధిస్తుండగా దేవుడు వారికి బోధింస్తుండెను. అంతేగాక వారికి అందుబాటులో ఉన్నది పాత నిబంధన మాత్రమే అని గుర్తుంచుకోండి. అయినా బోధించుటకు, నేర్చుకొనుట అది చాలా ప్రాముఖ్యమైనది, నేడు మనం తరచుగా పాత నిబంధనను పరిగణలోకి తీసుకోము, కేవలం పాత నిబంధన మీదే దృష్టినిలుపుతాము. గాని ఆరంభ సంఘం పాత నిబంధన మీదనే ఆధారపడింది. క్రొత్త నిబంధనలోనుండి మనం ఎన్నో ప్రాముఖ్యమైన సత్యాలను నేర్చుకోగలము పాత నిబంధనలోని సత్యాలను నేర్చుకోవటం వలన క్రొత్త నిబంధనను సరిగ్గా అర్థం చేసుకొనుటకు చక్కటి పునాదిని వేయగలము. ఆరంభ సంఘం వాడుకొనుటకు పాత నిబంధన బాగా పనికి వస్తే నేడు క్రొత్త నిబంధనను అర్థం చేసికొనుటకు మరెంతగానో పనికి వస్తుంది.

పౌలు ప్రజలకు బోధిస్తూ ఉండగా, బర్నబా పౌలును పరిచర్య నిమిత్తం, శిక్షణ ఇస్తూ ఉండెను. బర్నబా పౌలును, పౌలు తిమోతికి శిక్షణ ఇచ్చారు.

తిమోతి సత్యము మనదాకా తెచ్చేవారిని శిక్షణ ఇచ్చాడు(2 తి 2:2). అనేక సంవత్సరాలు యేసు తన శిష్యులతో జీవించినప్పుడు వారు ఇతరులకు శిక్షణ ఇచ్చునట్లు ఆయన కూడా వారికి శిక్షణ ఇచ్చాడు, గుర్తుంచుకొనుము. పది మంది పనిని చేసే దానికంటే పది మందికి శిక్షణ ఇవ్వడం శ్రేష్ఠం. అయితే ఇది కష్టమైన పని.

### నాయకులందరికి ప్రక్రియ

దేవుని ప్రజలకు నాయకుడు కావాలంటే ముందు రక్షింపబడాలి. దేవుని కృపచేత ఉచిత వరాన్ని మనం ముందుగా పొందాలి. తరువాత మనం ఎవరికోసం జీవించాలో నిర్ణయం చేసుకోవాలి – మనకోసమా లేదా యేసు కోసమా? రక్షణ మన పాపములను గురించింది, నిత్యాత్ములముగా ఎక్కడ గడపాలో నిర్ణయించేది. అయితే శిష్యునిగా మారే నిర్ణయం, భూమి మీద ఏ విధంగా మనం జీవించాలో నిర్ణయించేసుకునేది శిష్యత్వం.

ఆయన వెంబడించుటకు, ఆయనను సేవించుటకు నీవు నిర్ణయం చేసుకుంటే, ఆయన వాక్యాన్ని నేర్చుకుని విధేయుడవై ఉండాలి. అప్పుడు ఆయనలా క్రమంగా మారిపోతావు. ఎదుగుదల ఒక్క రోజులో జరిగేది కాదు, సమయం పడుతుంది అయితే ఆయనను సేవించుటకు, దేవునిచే చక్కగా వాడబడాలంటే మాత్రం శిక్షణ అవసరం. కొందరిని ఆయన నాయకులుగా తాము కాపరులుగా, బోధకులుగా ఎంచుకుంటాడు, తరువాత వీరు యేసును వెంబడింపగోరు వారికి బోధించి శిక్షణ ఇచ్చేలా వాడుకుంటాడు. నాయకులముగా బైబిలు వాస్తవాలను మేధస్సులో గ్రహించడం కాదు, ఆయన సత్యాలు మన జీవితాలను మార్చబడుటకు, ఆయనలా మారుటకు మనం జీవించాలి.

### 'క్రైస్తవుడు'

అంతియొకయలోని విశ్వాసులు సమాజంలో వున్న మిగతా వారికి భిన్నంగా జీవించడం చూసిన వారు విశ్వాసులను వారు 'క్రైస్తవులని' పిలవడం మొదలు పెట్టారు. (అ.కా 11:26) 'క్రీస్తు'కు చెందిన వారని దానర్థం. సీజర్‌ను ఆరాధించే వారితో వీరిని వేరుచేసి చూపిస్తుంది. మొదట, యేసు శిష్యులు భిన్నంగా ఉన్నందున మిగతావారు హేళన చేయడానికి, ధిక్కరించడానికి పెట్టిన పేరు. అయితే అదే పేరు గౌరవంగా వాడబడుతుంది.

దానికంటే ముందు, విశ్వాసులు అనేక పేర్లతో పిలువబడ్డారు. వారిని వర్ణించుటకు వాడబడిన మొదటి పేరు “శిష్యులు” ఎందుకనగా వారి బోధకుడైన యేసును నేర్చుకొనువారు. యేసు పరిచర్య అంతటిలో ఆ పేరు వాడబడింది. యేసు తన అనుచరులను “గొఱ్ఱెలు” అని పిలిచేవాడు. “నా గొఱ్ఱెలు నా స్వరమును వినును” (యోహా 10:27-28). యేసు పరలోకానికి ఆరోహణుడయ్యాడు. ఆరంభంలో విశ్వాసులు మార్గమును వెంబడించేవారు అని పిలువబడ్డారు. దేవుని యొద్దకు చేరుటకు యేసు ఏకైక మార్గం (యోహా 14:6, అ.కా 9:2, 22:4). విశ్వాసులకు వాడబడిన సాధారణ పేరు పరిశుద్ధులు,(రోమా 1:7, 8:27, 1 కొరింథి 1:2, 14:33, 2 కొరింథి 1:1, కొలో 1:2, 12,26, ఎఫెసీ 1:1, 2:19, 3:18, 5:3, 6:6, ఫిలి 1:1, యూదా 1:3) అనగా ప్రత్యేకించబడిన వారు అని అర్థం. పరిపూర్ణుడని కాదు అర్థం, దేవునికి సమర్పితుడు అని యేసును వెంబడించువారిని వర్ణించుటకు వాడేవారు.

విశ్వాసులు అని కూడా పిలువబడ్డారు. (1 థెస్స 2:10), కేవలం వాస్తవాలను మనస్సుతో ఎరిగిన వారనికాదు, సువార్తను సంతోషంతో అంగీకరించే వారు అని అర్థం. తరువాత కాలంలో క్రైస్తవులు అనే పదం వాడారు. లేఖనంలో మరో రెండు చోట్ల మాత్రమే ఈ పదం వాడబడింది. అపో.కా 26:28 మరియు 1 పేతురు 4:16) గాని ఆ పదం వాడకం తరువాత కాలంలో విరివిగా అంగీకరించబడి, వాడబడింది. క్రైస్తవులముగా మనం దేవుని వాక్యాన్ని ఎరిగి కృపచే జీవిస్తున్నాము. మనం యేసు వలె జీవించాలి. మాట్లాడాలి. మనం భిన్నమైన వారమని ప్రజలు గుర్తించాలి.

క్రైస్తవులమనగా ఏమిటో లోతుగా ఆలోచించాలి. దరఖాస్తు ఫారంలో నింపుటకు వాడబడిన పదం కాదు. మన జీవితంలో క్రీస్తు ఇచ్చిన ప్రముఖమైన పాత్రను ఇది సూచిస్తుంది. మన మాటల ద్వారా, చర్యల ద్వారా క్రీస్తు పట్ల మనం ఎలాంటి భక్తి భావన కలిగిఉన్నావెూ మన చుట్టూ వున్నవారు గ్రహించగల్గుతున్నారా? అలా కాకపోతే మనం క్రైస్తవులమని ఎలాగు పిలువబడతాము? క్రీస్తు కొరకు ఇతరుల మీద మనం ఎలాంటి ప్రభావాన్ని చూపగల్గుతున్నాము.

బ్యాండ్ మేళం వాయించే వారి గుంపులో అందరూ ఒక ట్యూన్‌కు

వాయిస్తుండగా ఒక్కడు మాత్రము వారికి భిన్నమైన లయతో వాయించడం మొదలుపెట్టాడు. ఇలా ఎందుకు జరుగుతుందని ఒకడు విచారించగా, అతడు చెవిలో ఇయర్ ప్లగ్‌లు పెట్టుకుని మరో ట్యూన్‌ను వింటూ వాయిస్తున్నాడట. అందుకే భిన్నంగా ఉన్నాడు. అలాగే ఆరంభ విశ్వాసులు తమ చుట్టూ వున్న అవిశ్వాసులకు భిన్నమైన ట్యూన్‌ను వింటూ ఆ విధంగా జీవించారు. మనం కూడా అలాగే చేయాలి. నీవు క్రైస్తవుడవు కనుక భిన్నంగా ఉన్నావు అని ఇతరులు నీతో చెప్పగలరా? నీవు క్రైస్తవుడవని పరీక్షించినప్పుడు, క్రైస్తవ లక్షణాలు నీలో కనిపిస్తాయా?

### సంఘ నియమాలు

మనం సంఘం గురించి మాట్లాడుకుంటున్నాము గనుక దేవుడు మనలను ఆచరించమని చెప్పే నియమాలు ఏవి? అంటూ ఆధ్యాత్మిక సత్యానికి బాహ్య గుర్తులే నియమాలు. వీటిని ఆచరించడం ద్వారా మనం కృపను పొందము లేదా దేవుని మెప్పు పొందము. దేవుని గురించా, ఆయనకు మన పట్ల వున్న ప్రణాళికలను గురించి నేర్చుకునే దృశ్య శ్రవణాలు పాత నిబంధనలో యూదులు బలులనర్పించుటకు, ఆరంభించుటకు ప్రత్యక్ష గుడారాలలోపలికి వెళ్ళేవారు. అక్కడికెళ్ళినంత మాత్రానా ఏమి జరుగదు. ప్రత్యక్ష గుడారం బలుల వ్యవస్థ ద్వారా బయలు పరచబడిన తమ కొరకైన దేవుని ప్రణాళికను వారు చూసినప్పుడు వారి హృదయములలో జరిగిన మార్పును బట్టి వారు వెళ్ళేవారు.

సంఘానికి యేసు ఇచ్చిన సంస్కారాలు రెండు. బాప్తీస్మము, ప్రభువు భోజన సహవాసము. ఈ రెండు లోతైన ఆధ్యాత్మిక సత్యాలకు గుర్తులే గాని రక్షణకు అత్యవసరంకాదు.

### బాప్తీస్మము

గ్రీకు పదమైన "బాప్టిజ్" అర్థం - ముంచుట, ఒక దానితో చనిపోయి గుర్తించబడుట, కలిసిపోవుట. బాప్తీస్మము తిరిగి లేచుట. యేసు క్రీస్తులో వున్న జీవానికి నీటిలోకి వెళ్లడం ఆయనతో చనిపోవుటకు, నీటినుంచి బయటకు రావడం నూతన జీవం, ఆయన పునరుత్థానంలో పాలు పంచుకొనుట ఆయనను వెంబడించువారు బాప్తీస్మము పొందాలని ఆజ్ఞాపించాడు (మత్తా 28:16-20). బాప్తీస్మం తీసుకున్నప్పుడు ఏదో అద్భుతం ఏమి జరుగదు. యేసు జీవితం,

మరణ పునరుత్థానంతో మనలను మనం గర్తింపజేసుకున్నామని బహిరంగంగా తెలియజేయుటకు బాప్తీస్మము తీసుకుంటాము.

ఆరంభ సంఘం ముంచడం ద్వారా బాప్తీస్మం ఇచ్చింది. యేసు ఆజ్ఞాపించినట్టుగా గ్రీకులు చిలకరింపును, కుమ్మరింపుకు వేరే పదాలు వాడబడినవి గాని బాప్తీస్మం కోసం అవి వాడబడలేదు. నీటిలోకి వెళ్లడం, నీటిలోంచి బయటకు రావడం గురించి బైబిలు చెబుతుంది మార్కు 1:10, యోహాను 3:23, అ.కా 8:38) వారు నీటిలో పూర్తిగా ముంచబడ్డారు అనే అర్థమిస్తుంది. బాప్తీస్మమిచ్చు యోహాను, నీటిలో ముంచి బాప్తీస్మం ఇచ్చెను. యేసు నీటిలో ముంచబడి బాప్తీస్మం పొందెను. 400 సంవత్సరాలు సంఘం నీటిలో ముంచడం ద్వారా బాప్తీస్మమిచ్చింది. తరువాత సత్యము నుండి తొలగి పోయింది.

యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన వారికే బాప్తీస్మం ఇవ్వబడుతుంది (మత్త 28:1-20) శిశువుకు కాదు (యోహాను 1:33, 3:28). యేసు, ఆయన శిష్యులు విశ్వాసముంచిన పెద్దవారిగానే బాప్తీస్మం పొందారు (మత్తయి 3:13-17, మార్కు 1:9-11). అపొస్తలులు కూడ విశ్వాసులకే బాప్తీస్మం ఇచ్చారు (అ.కా 2:38-47, 8:13-40, 9:18, 10:16:14, 15:32-34, 18:8-15, 19:17, 1కొరింథి 1:14-10). నూతన నిబంధన సంఘము నూతన విశ్వాసులకు బాప్తీస్మం గురించి బోధించింది (రోమా 6:3-4, గలతీ 3:2-3, ఎఫెసీ 4:5, కొలస్సై 2:12, 1 కొరింథి 10:1-2, 1 పేతురు 3:21). రక్షింపబడిన తరువాత పౌలు బాప్తీస్మం పొందెను. యూదా బాలునిగా ప్రతిష్ఠింప బడినప్పటికీ (అ.కా 9:18, 22:16), రక్షింపబడక ముందు బాప్తీస్మము పొందిన వారు రక్షింపబడ్డాక బాప్తీస్మము పొందిరి (అ.కా 9:5).

యేసుతో చనిపోయి తిరిగి జీవంలోకి వచ్చాము అనుటకు సాదృశ్యం బాప్తీస్మము. ఈ విషయాన్ని అర్థం చేసికొనుటకు పెద్దవారై ఉండాలి. బాప్తీస్మము పశ్చాత్తాపం అనంతరం, విశ్వాసం తరువాత జరగాలి. అ.కా 2:36, అ.కా 2:41, 8:12, గలతీ 3:26-27), “వినుము, విశ్వసింపుము, బాప్తీస్మం పొందుము”. ఇది క్రమము (అ.కా 18:8).

**ప్రభువు బల్ల**

బైబిలు సంఘం కూడి ప్రభువు భోజన సహవాసంలో పాల్గొంటుంది (1 కొరింథి 11:23-20) కొన్ని సంఘాలవారు వారానికోసారి (అ.కా 20:5) మరికొన్ని సంఘాలవారు అప్పుడప్పుడు పాల్గొంటారు. ఆచరించమని ప్రభువే ఆజ్ఞాపించాడు (1 కొరింథి 11:24) అందుకు కారణం మన పాపం కోసం యేసును శిలువ మీద మరణించడాన్ని జ్ఞాపకం చేసికొనుటకు ("నన్ను జ్ఞాపకం చేసికొనుటకు దీనిని చేయండి") (1 కొరింథి 11:24) ఆయన రాకడకై ఎదురుచూచుట (ఆయన వచ్చే పర్యంతం ఆయన మరణమును ప్రచురించుటకై (కొరింథి 11:20). రొట్టె, ద్రాక్షరసం అలాగే వుంటాయి వాటిలో ఏ మర్మము, మార్పు జరుగదు జ్ఞాపకార్థ, సాదృశ్య రూపకంగానే ఆచరిస్తాము బాప్తీస్మము వలె. దాని ప్రాధాన్యతను బట్టి సంస్కారముతో పాల్గొనేవారు ఒప్పుకోని పాపం ఉన్నట్లైతే చేయి వేయరాదు. (1కొరింథి 11:27-28).

అలాగే, ప్రభువు భోజనంలో వాడే పదార్థాలు బైబిలు చెప్పిన ప్రకారం ఏర్పరచుకోవడం కూడ ప్రాముఖ్యమైనదే. యూదుల పస్కా పండుగ ఆచారంలో భాగంగా యేసుతన శిష్యులతో పాటు ప్రభు రాత్రి భోజనాన్ని చివరి భోజనంగా ఏర్పాటు చేశాడు (మత్త 26:26-30, మార్కు 14:22-26), లూకా 22:14-20) పులియని రొట్టె, ద్రాక్షరసము అందులో వాడే పదార్థాలు. రొట్టె తన శరీరానికి సాదృశ్యం, ద్రాక్షరసము తన రక్తానికి సాదృశ్యమని యేసు చెప్పెను. పులియని రొట్టె క్రీస్తు పవిత్రతకు గుర్తు, ఎందుకనగా ఆయన పాపరహితుడు (హెబ్రీ 4:15). ఆ విధంగా ఆయన శరీరము మన పాపముల నిమిత్తం నిర్దోషమైన బల్యర్పణ. ద్రాక్షరసము మన కోసం కార్చబడిన ఆయన రక్తానికి సాదృశ్యం.

రొట్టె ద్రాక్షారసములో పాలుపొందుట వలన క్రీస్తు శిష్యులు సిలువలో ఆయన అర్పించిన శరీరమును, ఆయన రక్తాన్ని జ్ఞాపకం చేసుకొందురు. రొట్టె, ద్రాక్షారసములు వాస్తవానికి ఆయన శరీర రక్తములు కావని బైబిలు బోధిస్తుందని బాప్టిస్టులు నమ్ముతారు.

ఆయన శరీరమునకు, రక్తమునకు సాదృశ్యములు మాత్రమే. రొట్టెను తిని, ద్రాక్షారసమును త్రాగుటవలన ఆయన శరీరమును తినుటలేదు, ఆయన రక్తమును

త్రాగుటలేదు. కేవలం మన కోసం చేసిన బల్యార్పణను జ్ఞాపకం చేసుకొనుటకు మాత్రమే. ఆయన సన్నిధి మనలో ఉన్నదని, తిరిగి ఆయన రాబోవుచున్నాడని గుర్తుపెట్టుకొనుటకు (1కొరి 11:24-28) ఆయన సంఘమునుండి దీనినే కోరుతున్నాడు.

**నా జీవితం -పరిచర్య**

బైబిలును అధ్యయనం చేసి అర్థం చేసుకునే సామర్థ్యాన్ని దేవుడు నాకిచ్చాడు. దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి ఇతరులకు బోధించుట నాకెంతో ఇష్టం. నా పరిచర్యలో ఎక్కువ భాగం క్రమమైన బైబిలు అధ్యయనాన్ని బోధించడం, ఇతరులు ఎదిగేలా సహాయపడడం, సందేశాలను ఇవ్వడం, నేను చిన్న పిల్లలకు, యౌవ్వనులకు, పెద్దలకు బోధించాను. ఇప్పుడు గ్రంథాలను వ్రాసే ఆధిక్యతను దేవుడు నాకిచ్చాడు. ప్రజలు దేవుని వాక్యాన్ని అర్థంచేసికొని, వారు సత్యాలను తమ జీవితాలకు అన్వయించుకొని యేసులా మారాలన్నదే అన్నింటిలో ఆయనకు ప్రథమ స్థానం ఇవ్వాలన్నదే నా అభిలాష. దేవుని ప్రశస్థమైన వాక్యాన్ని ఇతరులకు బోధించే దీనత్వంతో కూడిన గౌరవం నాకు దక్కడం ఎంతో గొప్ప విషయం. ఇలాంటి సేవను నాకిచ్చినందుకు నేను దేవునికి వందనస్థుడను. దేవుని వాక్యాన్ని ఇతరులతో పంచుకొని, వారి జీవితాలు మారడం చూసే భాగ్యం ఎంత గొప్పది, ఎంత ఆనందమో!

నాకు లేని వరాలను కలిగిన వ్యక్తులతో కలిసి పని చేసే భాగ్యాన్ని దేవుడు నాకనుగ్రహించాడు. నా భార్య, ఇతరులను దేవుడు సమకూర్చాడు. నా భార్య ఇతరులతో యేసును పంచుకొనుటలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు. మరికొంత మంది ఆరాధనను నడిపిస్తారు – నేను చేయలేని పనులను చేయుటకు దేవుడు ఇతరులను సమకూర్చాడు. మరి కొంతమంది సంఘంలో చేర్చబడిన వారికి ప్రోత్సాహకరణ ఆచరించే విధంగా మసలుకొనే స్వభావం కలవారిని దేవుడిచ్చాడు. శరీరములోని అవయవముల వలె దేవుడు అందరిని సమకూర్చాడు, ఆయన రాజ్యం కొరకు భిన్నమైన వరాలను వాడుకునేందుకు (1 కొరింథి 12:12-27)

**నేటి అన్వయం**

ఆరోగ్యకరమైన సంఘాలు బోధించి, శిష్యులకు శిక్షణ ఇవ్వాలని దేవుడు

కోరుతున్నాడు. అన్ని వయస్సుల వారికి, స్త్రీ పురుషులకు, అందరూ దేవుని వాక్యాన్ని నేర్చుకోవాలి (మరింత సమాచారం కోసం "ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు శిష్యత్వం" అనే గ్రంధాన్ని చదవండి). వారమంతటి బోధ ఉండాలి. అంతియొకయ సంఘంలో పౌలు బర్నబాలు చేసినట్లు స్త్రీలు యువకులకు శిక్షణ ఇవ్వాలి (యోహా 2:3-5) కాపరులు భవిష్యత్ నాయకులకు శిక్షణ ఇవ్వాలి (2తిమో 2:2) పాస్టర్లకు జీతం ఇవ్వాలి. అప్పుడు వారి సమయాన్ని, కృషిని బైబిలు యొక్క అధ్యయనం, బోధించుట మీద పెట్టగలరు. లేకపోతే వారి జీవనోపాధి కోసం ఇతర పనులను చూసుకోవలసి వస్తుంది (గలతీ 6:6).

బైబిలు బోధ యొక్క ఉద్దేశము జీవితాలను మార్చుటే. బైబిలు సత్యాలను మన జీవితంలో ఆచరించి చూపెట్టాలి. క్రైస్తవులు యేసువలె మారాలి, అది లోపలినుండి బయటకు జరగాలి (రోమా 12:1-2) దైవ భక్తిగల జీవితాన్ని చూసి మనలను ఇతరులు క్రైస్తవులని పిలవాలి. అన్ని విషయాలలో యేసు దేవునికి సమర్పితాలమనే విషయాన్ని బాప్తిస్మము గుర్తుచేస్తుంది. దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం, బల్లలో పాల్గొనడం వలన మన సమర్పణ ఇంకా బలోపేతమౌతుంది.

అమెరికాలోని, ఇండియాలోని కాపరులు, సంఘాలు ఎక్కడైనా దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలి, ఎలాగు సేవించాలో తెలుసుకునేందుకు పెద్ద సంఘాలను అనుకరించకూడదు, వారి నుండి నేర్చుకొనవచ్చును మనం అంతియొకయ సంఘం నుండి నేర్చుకొనుచున్నట్లు, దాని దేవుడు నీవు ఏ మార్గం గుండా వెళ్లాలో ఆయనే నిన్ను నడిపిస్తాడు. ఆయన మాట విని, వెంబడించుము, ఇతరుల మాట కాదు.

నేడు సంఘాలనుండి దేవుడు ఆశించేదేమంటే, నమ్మకంగా సువార్తను పంచుకోవాలి. దేవుని కృపను ప్రతిబింబించాలి. విశ్వాసులకు బోధించి శిష్యులుగా తయారుచేయాలి. అవసరంలో వున్న వారికి సహాయం చేయాలి.

## 4. అవసరములో వున్నవారికి సహాయం చేయాలి (అ.కా 11:27-30)

అ.కా. 11:27-30 "ఆ దినముల యందు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి. వారిలో అగబు అను ఒకడు నిలువబడి భూలోకమంతటా గొప్ప కరవు రాబోవుచున్నదని ఆత్మద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను. అప్పుడు శిష్యులలో ప్రతివాడును తన తన శక్తి కొలది యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పంపుటకు నిశ్చయించుకొనెను. అలాగున చేసి బర్నబా సౌలు అనువారిచేత పెద్దలయొద్దకు దానిని పంపిరి".

ఈ కాలంలో అంతియొకయలో ఏమి జరుగుచున్నదో మనం చూశాము. పట్టణము బయట కొన్ని ప్రాముఖ్యమైన సంఘటనలు సంభవించుచుండెను. అనేక మంది క్రైస్తవులు ప్రభావితులయ్యారు. యెరూషలేములో నుండి వారికి అంతియొకయకు వచ్చిన ఒక ప్రవక్త ద్వారా తెలుసుకున్నారు.

### ప్రవక్తలు

నూతన నిబంధన పూర్తి అయ్యే వరకు ప్రత్యేక సామర్థ్యం కలిగి ఆధ్యాత్మికంగా వరాలు గల ప్రవక్తల ద్వారా దేవుడు మాట్లాడాడు. (1కొరింథి 12:28, ఎఫెసీ 4:11, 1కొరింథి 14:1-5) కొన్ని సార్లు వారు నూతన ప్రత్యక్షతను ప్రకటించారు (అ.కా 11:27-28) 13:1, 15:32, 21:9-10). అయితే చాలా సార్లు దేవుడు ఇంతకు ముందే బయలుపరచబడిన సత్యాన్నే ప్రకటించారు, నేడు బోధకులు లేదా సువార్తకులు చేస్తున్నట్లే బైబిలు పూర్తిగా వ్రాయబడిన తరువాత, ప్రతులను పంచిపెట్టిన, అది దేవుని ప్రత్యక్షత మరియు అధికారానికి మూలాలుగా మారింది. ప్రవచన వరం ఇంకా అవసరం లేదు (1 కొరింథీ 13:8). అది ఆ విధంగా అంతరించి పోయింది. నేడు దేవుడు ప్రవచన వరాన్ని ఇవ్వడం లేదు. నూతన నిబంధనలో ప్రవక్తలు చేసినట్లు నేడు బోధకులు, సువార్తికులు ఆయన సత్యాన్ని ప్రకటిస్తున్నారు. వారి సందేశానికి ప్రజలు స్పందిస్తారని ఎరిగి, అంతియొకయలో సంఘం ఆరంభ దినాలలో దేవుడు కొంత మంది ప్రవక్తలను అంతియొకయకు పంపించాడు.

**అగబు**

వీరిలో ఒక వ్యక్తి అందరికి సుపరిచితుడు అగబు (అ.కా 21:10–12) అతని ద్వారా దేవుడు రోమా సామ్రాజ్యమంతట గొప్ప కరవు రాబోవుచున్నదని ప్రత్యక్షపరిచాడు.క్లౌదియ చక్రవర్తి కాలంలో ఇది సంభవించబోవుచున్నదని చెప్పడం జరిగింది. చరిత్ర దానికి ఋజువులను చూపుతుంది. రోమా సామ్రాజ్యమంతట అనేక కరవు సంఘటనలు సంభవించాయి. క్రీ.శ. 45–47 లో వచ్చిన కరవు ఇశ్రాయేలు దేశపు పంటలను నాశనం చేసింది. అనేకమంది ఆకలితో చనిపోయారు. ఇది రాబోవుచున్నదని అంతియొకయ సంఘాన్ని దేవుడు హెచ్చరిస్తున్నాడు.

**త్యాగపూరితంగా ఇచ్చారు**

రాబోయే ఈ ఉపద్రవం గురించిన మాట అంతియొకయలోని ప్రతి గృహ సంఘాలలో వ్యాప్తి చెందింది. ఈ హెచ్చరికను వారు నమ్మి వెంటనే స్పందించారు. యెరూషలేములో వున్న క్రైస్తవులు ఎదుర్కొంటున్న హింసలను, పేదరికాన్ని వారు తెలుసుకున్నారు. కరవు వారికి తటస్థిస్తే ఏ విధంగా ఎదుర్కోవాలో అని తమ కొరకు దాచుకోకుండా అవసరమైన సహాయాన్ని యెరూషలేములో వున్న క్రైస్తవులకు అందించారు. ఈ విధంగా బహుశా వారు అనేక మంది ప్రాణాలను కాపాడారు. అగబు మరియు మిగతా వారు ఈ విధంగా చేయమని చెప్పలేదు, కరవు వస్తుందనే వార్తకు వారి సహజ స్పందన ఇది.

అంతియొకయలో వున్న క్రైస్తవులు ధనవంతులు కారు. సగటు పౌరులు, అయితే వారు ధారాళంగా ఇచ్చారు. (అ.కా 11:29). అందరూ వారి సామర్థ్యం కొద్ది ఇచ్చారు. అన్యులు క్రైస్తవులుగా మారక ముందు యూదులు కావాలని పట్టుబట్టిన యెరూషలేములోని క్రైస్తవులుగా మారిన యూదుల సహాయార్థం అంతియొకయలోని క్రైస్తవులుగా మారిన అన్యులు ధారాళంగా ఇచ్చారు. అంతియొకయలోని క్రైస్తవులు, యెరూషలేములో వున్న క్రైస్తవులు ఎన్నడూ కలుసుకోక పోయినా ఒకరినొకరు ఆర్థికంగా సహాయం చేసుకున్నారు. ఇప్పటికీ యెరూషలేములో వున్న క్రైస్తవులు పేదరికంలో అలమటిస్తున్నారు, కరవు వస్తే ఇంకేముంది భయంకరమైన పరిస్థితి. వనరులు వున్నవారు ఇతరులకు సహాయం చేయ బద్ధులైయున్నారు (1యోహా 3:17–18).

ఒక్కొక్కరు వారి సామర్థ్యం కొద్ది ఇచ్చారు. త్యాగ పూరితంగా ఇచ్చారు. స్వచ్ఛందంగా ఇచ్చారు (1కొరింథీ 16:2, 2 కొరింథీ 9:7) ఈనాడు క్రైస్తవులు ఇవ్వాలంటే అలాగే త్యాగపూరితంగా, సామర్థ్యం కొలది. దేవుడు మనకు ఇచ్చిన దానికి మనం కేవలం గృహ నిర్వాహకులం మాత్రమే (మత్త 25:14-30) మనకున్న సమస్తం దేవునిదే. మనం కొంత వాడుకొనుటకు, మరికొంత ఇతరులకు పంచుటకు ఆయన మనకిచ్చాడు. దేవుడిచ్చినది దాచుకుంటే మనం పాపం చేస్తున్నాము (మలాకీ 3:8-18) ఇతరులకు చెందాల్సిన దానిని మనకోసం మనం దాచుకుంటే మనం దొంగిలించిన వారమౌతాము. మాదిరిగా నడుచుకుంటూ, బోధిస్తూ సంఘ నాయకులు వారి విశ్వాసులకు ఈ విషయాన్ని బోధించాలి.

### కాపరుల జీతము

బోధకులు అధ్యయనం చేయుటకు, బోధించుటకు వినియోగదారులైన విశ్వాసులు ఆర్థికంగా పరులకు సహాయపడాలి (1 కొరింథి 9:11, 14:1, 1తిమోతి 5:17-18, గలతీ 6:6-10) దేవుడాజ్ఞాపిస్తూ ఉన్నాడు. సమాజంలో వున్నవారు ఏ స్థాయిలో జీవిస్తున్నారో ఆ స్థాయిలో జీవించే విధంగా కాపరులకు జీతభత్యాలు ఇవ్వాలి. వారు లోభులు కాకూడదు. సంపన్నులు అగుటకు ఆరాటపడకూడదు. అలాగే సంఘ సభ్యులు లోభులు కాకూడదు. వారికంటే తక్కువ స్థాయిలో కాపరి జీవించాలని కోరకూడదు.

### ఇచ్చుటకు ప్రేరణ ప్రేమ

ఎంతో ఉపశమనం ఇచ్చే డబ్బును యెరూషలేములో వున్న క్రైస్తవులకు అంతియొకయలోవున్న క్రైస్తవులు పంపించుట ద్వారా ప్రేమను ప్రదర్శించారు. ప్రేమను ధారాళత్వాన్ని యెరూషలేములో వున్న క్రైస్తవులకు చూపించారు. (అ.కా 2:42, 4:32-35). వారెవరో ఎరుగకపోయినా, వారి ముఖాలు చూడకపోయినా వారిని గురించి శ్రద్ధకలిగి ధారాళంగా డబ్బును పోగుచేసి పంపించారు. ఆ కాలంలో వున్న అన్యులు వీరిని గురించి – చూడండి, ఒకరినొకరు ఏ విధంగా ప్రేమించుకుంటున్నారో, ఒకరికొకరు తమ ప్రాణాలను అర్పించుటకు కూడా సిద్ధంగా ఉన్నారు" అని చెప్పుకునేవారని సంఘ చరిత్రకారుడు టెర్టూలియన్ నమోదుచేశాడు. అంతియొకయ సంఘంలో వున్న వారి ప్రేమ తేటగా కనబడింది. దేవుడు మన సంఘంలో ఇలాంటి ప్రేమ, ధారాళత్వము ఉండాలని కోరుతున్నాడు.

వ్యక్తిగతంగా, సంఘంగా ఒకరి భారాన్ని ఒకరు భరించాలి (గలతీ 6:2; 1యోహా 3:17-18). అంతియొకయలో వున్న క్రైస్తవులు దేవుని కృపను చూపే మరో విధానం ఇది.

**బర్నబా, పౌలు యెరూషలేముకు రావడం**

పోగైన డబ్బును యెరూషలేములో వున్న క్రైస్తవులకు పంచుటకు బర్నబా, పౌలు యెరూషలేము వచ్చారు. (అ.కా 11:30) యూదయ ప్రాంతాన్ని తీవ్రంగా బాధించిన కరవు క్రీ.శ. 46లో వచ్చింది. గలతీ 2:1-10లో ఈ విషయాన్ని పౌలు ప్రస్తావించాడు. ఈ సమయంలోనే యెరూషలేములో వున్న నాయకులు పౌలు అన్యులకు మధ్య పరిచర్య చేయుటకే పిలువబడ్డాడని నిర్ధారించుకున్నారు.

అంతియొకయలోవున్న క్రైస్తవులకు నాయకులను, బోధకులను యెరూషలేములో వున్న సంఘాలవారు పంపించేవారు. ఇప్పుడు వారికి ఆర్థిక సహాయం చేసి వారికి పరిచర్య చేస్తున్నారు. వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను (గలతీ 6:6). బహుశా, లూకా ఈ ఉపశమన సామాగ్రిని వివరించుటకు ఈ రెఫరెన్సును వాడుకొని ఉంటాడు. మిగతా విషయాలతో పాటు. యెరూషలేము బయట అన్యుల సంఘము, యూదయ, సమరయ ప్రాంతాల వారికి వివరించి ఉంటాడు. అనేక అన్య సంఘాల ద్వారా దేవుడు దీవిస్తూ, ప్రోత్సహిస్తూ, పనిచేస్తూ ఉండెను.

యెరూషలేము క్రైస్తవులకు ఇది ఎంతో సాత్వికతను నేర్పించి ఉంటుంది. మొట్ట మొదటగా స్థాపించిన సంఘం, అంతియొకయలో వున్న అన్యజనంలో నుండి వచ్చిన క్రైస్తవుల మీద ఆధారపడడం చూసి తల్లి సంఘం నుండి డబ్బు పిల్ల సంఘాలకు వెళ్లడం లేదు. పిల్ల సంఘాలనుండి తల్లి సంఘానికి వెళ్తుంది. వారు కలిసి సవాలును ఎదుర్కొన్నందున ఈ రెండు సంఘాలను అనగా అన్యుజనుల, యూదయ క్రైస్తవులను ఐక్యపరచింది.

**నా జీవితం, పరిచర్య**

నేను ఇంతకు ముందే పేర్కొనినట్లు, నేను కాపరిగా పనిచేసే సంఘస్తులు చాలా మంచివారు, ఇతరులకు సహాయపడుటలో ఎప్పుడూ ముందుంటారు. ఎకరికైనా తమ సాయశక్తులా సహాయం చేస్తారు, డబ్బును, సమయాన్ని వెచ్చిస్తారు. వారి యొద్ద పెద్ద మొత్తంలో డబ్బు ఉండాల్సిన అవసరం లేదు గాని దేవుడు వారిని నడిపించిన కొలది త్యాగపూరితంగా ఇస్తారు. వారు సమయాన్ని,

డబ్బును ధారాళంగా ఇవ్వడం వలననే నేను ఇన్ని సార్లు భారతదేశంలో వున్న ప్రజలు, కాపరులు వారి హృదయంలో ఉంచుకొని వారికి సహాయపడుటకు ఏదైనా వారు చేయగలరు.

**నేటికీ అన్వయము**

దేవునికి అంకితమైన హృదయం యొక్క సహజ స్పందన త్యాగపూరితంగా ఇవ్వగల్గడం మనకున్నదంతయూ ఆయన నుండే వచ్చిందని గుర్తిస్తాము. సమస్తము ఆయనది, మనది కాదు గనుక అవసరములో వున్న వారితో దానిని పంచుకుంటాము. వారి డబ్బుతో, సంపదతో ఏ విధంగా వ్యవహరిస్తారో సంఘ నాయకులు మాదిరిని కనబరచాలి. మన వ్యక్తిగత జీవితాన్ని పంచుకోవడంలో ఇది ఆరంభమౌతుంది. తరువాత మన సంఘంలో దేవుడు ఏమి దయచేశాడో అది వస్తుంది. అందులో కేవలం డబ్బును మాత్రమేగాక, నైపుణ్యాన్ని సమయాన్ని ఇతరుల సేవార్థం వాడడం.

కొన్ని సంఘాలవారు వారి వనరులను దాచుకుంటారు, వారి సమయాన్ని, నైపుణ్యతలను వారి సంఘాన్ని విస్తరించుకొనుటకే వాడతారు. మన సంఘాన్ని నిర్మించుకోవాలని దేవుడు మననుండి కోరడం లేదు. అది ఆయన పని, నా సంఘమును నేను కట్టుదును అని ఆయనే చెప్పెను (మత్త 16:18) నమ్మకంగా సువార్తను పంచుకోవాలనే మననుండి ఆయన కోరుతున్నాడు. ఆయన కృపను ప్రతిబింబించాలని, విశ్వాసులకు బోధించి, శిష్యత్వంలో శిక్షణ ఇవ్వాలనే కోరుతున్నాడు. దైవ భక్తిగల నాయకులను కలిగి ఉండాలని, ఆరంభించాలని, ప్రార్థించాలని, అవసరంలో వున్నవారికి సహాయపడాలని ఆయన కోరుతున్నాడు. మన ప్రతి అవసరాన్ని తన ఐశ్వర్యం చొప్పున తీర్చుతాడు. తన సంఘం నుండి అలాంటి ధారాళత్వాన్ని ఆశిస్తున్నాడు. ఎందుకనగా మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు కనుక మనం కూడ పరిపూర్ణులమై ఉండవలెను (మత్త 5:48).

ఇలా జరగాలంటే సంఘంలో దైవభక్తిగల నాయకులు కావాలి. అంతియొకయలో వున్న నాయకులను మనం కలువకముందు చెఱసాల నుండి పేతురు ఎలాగు అద్భుతంగా ఇప్పించ బడెనో వ్రాస్తున్నాడు (అ.కా 12:1-19), అలాగే హేరోదు మరణం (అ.కా 12:19-34). తరువాత అంతియొకయలో ఏమి జరుగుచున్నదో దానిని వివరించెను ఎందుకనగా ఇది సత్యమైన, ప్రపంచ వ్యాప్త పరిణామాలు గలది. వారి ద్వారా దేవుని పని నమోదు ఇంకా పూర్తికాలేదు.

## 5. దైవ భక్తిగల నాయకులను కలిగిఉండాలి (అ.కా 13:1)

అ.కా 13:1 – “అంతియొకయలోనున్న సంఘములో బర్నబా, నీగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియా చతుర్ధాతిపతియైన హేరోదుతో కూడ పెంచబడిన మనయేసు పౌలు అను ప్రవక్తలును బోధకులును ఉండిరి”. యెరూషలేములో వున్న పేద క్రైస్తవులకు చందాను పోగుచేసి బర్నబా, పౌలు వారికిచ్చి తిరిగి అంతియొకయకు వచ్చాక, వారితో పాటు జాన్ మార్కును (అ.కా 12:12) తీసుకుని వచ్చారు (అ.కా 12:25).

బర్నబాకు మార్కు బంధువుడు. పరిచర్యలో అతనికి తర్ఫీదు ఇవ్వాలని వెంటబెట్టుకు వచ్చాడు. పౌలు విషయంలో కూడా అలాగే చేశాడు బర్నబా. తన జీవితకాలమంతా పరిచర్యలో ఇతరులకు శిక్షణ ఇస్తూనే కాలం గడిపెను. యెరూషలేములో వున్న సంఘములు రెండు ఐక్యంగా పనిచేయుచుండెనని లూకా స్పష్టం చేస్తున్నాడు.

**సంఘనాయకులు**

యెరూషలేములో వలె అంతియొకయ సంఘంలోను ప్రవక్తలు, బోధకులు ఉండిరి (అ.కా 13:1, 11:27). దేవుని వాక్యాన్ని ప్రకటించుట, బోధించుట, సత్యాన్ని అయ్యింపజేయుటే ప్రవక్త యొక్క పని అని ఇంతకు ముందు చూశాము (1 కొరింథి 14:3). కొన్ని సార్లు వారి ద్వారా దేవుడు నూతన సత్యాన్ని బయలు పరుస్తాడు, అయితే నూతన నిబంధన పూర్తి కాగానే ఆ వరం ఆగిపోయింది. అప్పటి బోధకులు ఇప్పటిలాగే వినువారు గ్రహించి వారి జీవితాలలో అన్వయించుకునేలా దేవుని సత్యాన్ని విశదపరచాలి.

యెరూషలేములో పెద్దలు ఉన్నారని చూశాము (అ.కా 11:30). ఈ పెద్దలయొద్దకు అంతియొకయ సంఘం ఇచ్చిన చందాను పౌలు, బర్నబాలు తీసికొనిపోయారు. పెద్దలు అనే పదం అ.కా లో మొదటిసారి ఇక్కడే వాడబడింది. పెద్ద అనగా వయస్సులో కూడా పెద్దవాడని కూడ అర్ధమిస్తుంది. (1 తిమో 5:1). లేదా సంఘంలో అధికారులు (తీతు 1:5) సంఘంలో అధికారులుగా ఉన్న వారు డబ్బును పంచే బాధ్యతను కల్గిఉంటారు. అపొస్తలు పెద్దలను ఏర్పాటు చేశారు. ఏడుగురిని ఏర్పాటు చేసినట్లు, పరిచర్య కొనసాగునట్లు యూదులు

సమాజ మందిరాలలో పెద్దలు వ్యవహారాలను చూస్తూ ఉంటారు. క్రైస్తవ సంఘంలో కూడ వ్యవస్థీకృతమై పోయింది. కాలక్రమేణా అన్యుల సంఘాలలో పెద్దను "బిషప్" అని పిలువడం అలవాటైంది. "కాపరి" అనే పదం కూడా ఈ అర్థంతోనే వాడబడింది. కాపరి వరాన్ని వాడుటను గురించి ఇది నొక్కి చెబుతుంది. (అ.కా 20:28). విశ్వాసులకు బోధిస్తూ, శ్రద్ధ చూపెట్టుట ద్వారా ఈ విధంగా పనిచేయు వారికి పౌలు కొన్ని అర్హతలను నిర్ధారించాడు (1 తిమో 3:1-7, తీతు 1:5-9). అర్హులైన, వరాలు కల్గిన, పిలువబడిన వ్యక్తులచే తన సంఘం నడిపించ బడాలని దేవుడు కోరుతున్నాడు. ఇలాంటి వారితో నడిపించబడక పోతే అది దేవుడు కోరిన సంఘం కానేరదు.

ప్రతి గృహ సంఘంలో ఇద్దరు లేక ముగ్గురు నాయకులు ఉండేవారు (అ.కా 14:23). క్రొత్తగా సంఘంలో చేరిన వారికి శిక్షణ ఇచ్చేవారు భవిష్యత్‌లో వారు నాయకులుగా పనులను నిర్వర్తించుటకు నాయకులు విధి ఏమిటంటే సంఘంలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించుట (1తిమో 3:1), బోధించాలి (యోహా 21:7), సిద్ధాంతాలను సంరక్షించాలి (తీతు 1:9), అధికారం కల్గి ఉంటారు గాని నియంతృత్వాన్ని ప్రదర్శించకూడదు (1తిమో 1:17) ప్రజల మనోభావాలను వారు గౌరవించాలి, పెద్ద సమస్య తలెత్తినప్పుడు ప్రజలను సంప్రదించాలి. లక్ష్యం ఏమిటంటే, అందరూ కలిసి ఐక్యమత్యంతో నిర్ణయం చేయాల్సి ఉంటుంది.

ఆ విధంగా ప్రతి సంఘము దైవభక్తి కలిగి, వరాలు కలిగి, పిలువబడిన వారు నాయకులుగా నియమింపబడి, వారి ద్వారా ఆధ్యాత్మిక నాయకత్వం మరియు పర్యవేక్షణ మార్గ దర్శకత్వాన్ని సంఘానికి వారు అందించే విధంగా ఏర్పాటు చేయబడింది. పెద్దలు, కాపరి, బిషప్‌లని వేరు వేరు పేర్లతో పిలువబడ్డారు. అయితే వారు పోషించే పాత్ర, అర్హతలు, బాధ్యతలు ఒకే రకంగా ఉంటాయి. అన్నింటిని కలిపి నేడు "పాస్టర్ (కాపరి)" అంటున్నాము.

ఈ నాయకులకు భౌతికంగా సహాయపడుటకు కొంతమంది వ్యక్తులను ఏర్పాటు చేసుకున్నారు. వారినే "పరిచారకులు" (డీకెన్స్) అంటాము. వీరు పంచిపెట్టు పనిని చేస్తారు. కాపరి బైబిలు అధ్యయనం, ప్రార్థనలో ఎక్కువ సమయం గడుపునట్లు, ఈ పరిచారకులు ఎర్పాట్లను చూసుకుంటారు. (అ.పా 6:1-6). సంఘంలో వున్న వారి భౌతికావసరాలను వారు తీర్చుతారు. విధవరాళ్లకు, అనాథలకు

ఆహారం, డబ్బును పంచిపెడతారు. అలాగే మందిరాన్ని సిద్ధంచేస్తారు. అలాగే కొన్ని సంఘాల వారు చిన్న పిల్లలకు, మహిళలకు పరిచర్య చేయుటకు మహిళా పరిచారకులను కూడా ఏర్పాటు చేసుకుంటారు (రోమా 16:11, 1 తిమో 3:11).

**అంతియొకయ నాయకులు**

అంతియొకయ సంఘంలో ఐదుగురి నాయకుల పేర్లు పేర్కొనబడినవి (అ.కా 13:1)

**బర్నబా** – లేవీయుడు, భక్తిపరుడు, ఇతని గురించి ఇంతకు ముందే నేర్చుకున్నాం.

**నిగేరనబడిన సిమియోను** – నల్ల జాతీయుడు, యేసు శిలువను మోసిన సిమియోను ఇతడే అని కొందరు నమ్ముతారు (లూకా 23:26)

**కురేనీయుడైన లూకియా** – ఉత్తర ఆఫ్రికాకు చెందిన వాడు, సిమియోను ఇతని ప్రభుయొద్దకు నడిపించి, అంతియొకయ సంఘంలో చేర్పించాడని కొందరు నమ్ముతారు. అతని పేరు సామాన్యంగా రోమీయులు పెట్టుకునే పేరు – 'లూకా'

**మనయేను** – చాతుర్థాతి పతియైన హేరోదుతో కూడ పెరిగిన వాడు, బాప్తిస్మమిచ్చు యోహాను తల నరికించిన వాడు, యేసును చంపాలని చూసినవాడు. ఈ హేరోదే (మార్కు6:14–19, లూకా 13:31–33, 23: 7–12) ఆ విధంగా ఇతను ఎంతో విద్యావంతుడు, సామాజికంగా ఉన్నత వర్గానికి చెందిన వాడు.

**సౌలు** – పౌలుగా పిలువబడ్డాడు తరువాత, క్రైస్తవునిగా మారకముందు యెరూషలేములో వున్న పరిసయ్యులలో మంచి ప్రభావం కలవాడు (అ.కా 9) క్రొత్తగా క్రైస్తవునిగా మారాడు, యువకుడు, పెద్దలనుండి నేర్చుకుంటున్నాడు. ఎదుగుచూ ఉన్నాడు.

ఈ సంఘంలో వున్న నాయకులు వయస్సులోను, హోదాలోను, సామాజిక. ఆర్థిక విషయాలలో ఎంతో వైవిధ్యముకలవారు. ధనవంతులు, పేదవారు, వయస్సుమళ్ళిన వారు, నవ యువకులు, యూదులు, రోమనులు, ఆఫ్రికావారు, కొందరు బోధించుటకు, హెచ్చరించుటకు, సువార్తను ప్రకటించుటకు. కొందరు ఆధ్యాత్మిక నాయకత్వాన్ని సమకూర్చుటకు. సంఘం నుండి దేవుడు కోరుతున్నది ఇదే.

**నా జీవితం – నా పరిచర్య**

కొన్ని సార్లు అమెరికా సంఘాలలో ఎక్కువ ధనవంతులైన వారిని లేదా

అధికారం గలవారిని నాయకులుగా చేస్తారు. వారు భక్తిగల వారైతే ఇదేమి సమస్య కాదు, అలా కాకపోతే వారు నాయకులు కాకూడదు. నా పరిచర్యలు దేవుడు నాకు మంచి నాయకులను ఇచ్చి ఆశీర్వదించాడు నాతో కలిసి సేవచేయుటకు, నాకు సహాయపడుటకు, తెర వెనుక నుండి నాకు సహాయం చేస్తూ ఎంతో నమ్మకంగా ఉన్నారు. ఎంత కష్టమైన, అవసరమైనప్పుడల్లా వారు ముందుండి సహకరిస్తారు - వారు చేస్తున్నది ఇతరులకు తెలియదు, అయితే యేసు కొరకు శ్రేష్ఠమైన దానిని వారు చేస్తున్నారు. కొన్ని సార్లు ఎక్కువ మంది నాయకులు కావలసి వస్తుంది. అయితే పౌలు ఇచ్చిన అర్హత పట్టికకు సరితూగే వారు దొరకరు (1 తిమోతీ 3:1-13, 2 తిమోతి 2:1-13, తీతు 1:5-9) అప్పుడు ఎవరిని పడితే వారిని అధికార పీఠం మీద కూర్చోబెట్టం. మంచి నాయకులకు నేను శిక్షణ ఇస్తాను వారితో కలిసి పని చేస్తూ, అయితే ఇది కొంత సమయాన్ని తీసుకుంటుంది. వారు ఆ పనికి సిద్ధమయ్యేదాక వున్న వారితోనే పని జరిపించుకోవడం ఉత్తమం. మహిళల మధ్య, చిన్న పిల్లల మధ్య పని చేసే దైవభక్తిగల మంచి మహిళలు మా సంఘంలో ఉన్నారు. వారు సేవలో ఎంతో సహాయపడతారు. సంఘానికి వెన్నెముకలాంటి వారు దైవభక్తిగల మహిళలు వారి ప్రార్ధన, నమ్మకత్వం, త్యాగపూరిత పనిని బట్టి. వారందరిని బట్టి నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను.

**నేటకి అన్వయము**

నీ సంఘంలో దైవభక్తిగల, వరాలు కల్గిన, అర్హులైన నాయకులు ఉన్నారా? జట్టుగా పని చేసి, వారు భవిష్యత్ నాయకులను తయారు చేస్తున్నారా? వారు సంఘానికి సేవ చేస్తున్నారా లేదా సంఘమే వారికి సేవ చేస్తుందా? దేవుడు ఆశించేది వారు సంఘంలో కలిసి సేవ చేయాలని. మరింత సమాచారం కోసం నేను వ్రాసిన- "కాపరులనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు" అనే గ్రంథాన్ని చదవండి).

అంతియొకయ సంఘం నుండి మనం నేర్చుకోవలసిన మరో ప్రాముఖ్యమైన విషయం - ఆరాధన, ప్రార్ధన. దేవుడు మాట్లాడుతూ ఉండగా వినుట కొరకేగాక, వాక్యము ప్రకటించబడునప్పుడు) వారు దేవునితో ఆరాధనలో, ప్రార్ధనలో మాట్లాడారు.

## 6. ఆరాధన మరియు ప్రార్థన (అ.కా 13:2-3)

**"వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ - నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారి మీద చేతులుంచి వారిని పంపిరి".**

**ఆరాధన**

వారు అందరు కూడినప్పుడు ఆరాధనలో సమయం గడపడం ఆ సంఘంలో అభ్యాసంగా కొనసాగింది. ఇలా చేయాలని ఎవ్వరూ చెప్పాల్సిన పనిలేదు. యేసును ప్రేమించి, ఆయనను అనుసరించే వారికి సహజంగానే ఇది అలవాటైంది. మనము దేవునికి కృతజ్ఞతలు తెలియజేసినప్పుడు, ఆయన చేసిన గొప్ప, అద్భుత కార్యాలను గుర్తిస్తాము. అయితే ఎప్పుడైతే ఆరాధిస్తామో ఆయన ఏమైయున్నాడో దానిని గుర్తిస్తాము. కృతజ్ఞతలు చెల్లించుట ఆయనేమైయున్నాడో, ఆయన మనకేమి చేశాడని గుర్తించుట. ఆరాధన ఆయన మహిమను గుర్తిస్తుంది. ఆయన మనకు చేసినదానిని బట్టి కాదు ఆయన వాస్తవంగా ఏమైయున్నాడో ఆ విషయాన్ని గుర్తిస్తాము.

**ఉపవాసము**

వారు క్రమంగా ఆరాధించడమే కాక వారు ఉపవాసం కూడా ఉండేవారు. ఆయన మాటలను స్పష్టంగా వినుటకు దేవుని మీద దృష్టిని నిలుపుటకు తమ్ముతాము ఉపేక్షించుకుని తగ్గించుకునేవారు. ఆరాధన, ప్రార్థనలే భోజనం కంటే ప్రజలకు అధికంగా ఉండెను.

యూదా మతంలో ఉపవాసం ఉండడం క్రమంతో జరిగేది. ఇదే సాంప్రదాయాన్ని ఆదిమ సంఘము కూడా కొనసాగించింది (మరింత సమాచారం కోసం అనుబంధం - 7, ఉపవాసంను చూడండి).

**పరిశుద్ధాత్ముడు మాట్లాడెను**

ప్రజలు ఉపవాసం ఉండి ఆరాధిస్తూ ఉండగా పరిశుద్ధాత్ముడు మాట్లాడెను. దేవుడు తన ఆత్మ ద్వారా వారితో మాట్లాడెను. ఎవరిని పంపించుదాము అని నిర్దిష్టంగా వారు కనిపెట్టుట లేదు. అయినా ప్రవక్త చేత మాటలాడలేదు. దేవుడు

తమ హృదయాలలోనే నేరుగా తన చిత్తాన్ని బయలుపరిచాడు. నేడు మనతో మాట్లాడే విధానాలలో ఇది కూడా ఒకటి. (మరింత పమాచారం కోసం లనుబంధం 8: దేవుని మాటలు వినుటను చూడండి).

పరిశుద్ధాత్మను గురించి చెప్పినప్పుడు వాడబడిన గ్రీకు పదం – "న్యూమా" అనగా ఊపిరి అని అర్ధం. అదృశ్య శక్తి ("ఆత్మ") పరిశుద్ధాత్మను "అది" అని కాదు "ఆయన" అని సంబోధించాలి. ఆయన గుణ లక్షణాలు, పనులు ఆయన వ్యక్తిత్వాన్ని సూచిస్తాయి. పరిశుద్ధాత్మ దేవుడు అని కూడా పిలువబడ్డాడు (అ.కా 5:4). దేవుని గుణ లక్షణాలు అన్నియు ఆయనకు గలవు. అరణ్య ఎడారిలో ఎప్పుడు మార్గం తప్పని ఒక గైడ్ (మార్గదర్శి) ఉండే వాడట. ఆయన యొద్ద ఎప్పుడు ఒక పావురము ఉండేది దాని కాలుకు ఒక సన్నని దారం కట్టబడి ఉండేది. ఏ మార్గం గుండా వెళ్ళాలో సందేహం కలిగినప్పుడు, ఆ పావురాన్ని గాలిలోకి ఎగరేసేవాడు. అది ఇంటి దారిని కనుగొని ఆ వైపున ఎగిరేదంట. ఆ విధంగా ఆ గైడ్ మార్గం తప్పేవాడు కాదు. అందుకే ఆ వ్యక్తిని "పావురపు మనిషి" అని పిలువబడెను. అలాగే పరిశుద్ధాత్ముడు, పరలోకపు పావురము, విశ్వాసులకు ఇరుకైన మార్గంలో మనలను నడిపించుటకు ఇష్టపడుతాడు. సమృద్ధి జీవితంలోకి నడిపిస్తాడు. స్వీయ ఉపేక్షణలో మనలను నడిపిస్తాడు. ఆయన మార్గం తప్పని పర్యవేక్షణ క్రింద మనం నడిచినట్లయితే మార్గం తప్పము.

**పరిశుద్ధాత్మ పనులు**

పరిశుద్ధాత్ముడు బైబిలు గ్రంధకర్త, రచయితలకు బయలుపరచి ప్రేరేపించాడు. పాత నిబంధనలో వారి జీవితంలో, పరిచర్యలో ప్రత్యేక అవసరమున్నప్పుడు వారి మీదకు వచ్చి, నింపిన వాడు. యేసు పరిశుద్ధాత్మ బలము చేతనే పరిచర్య చేశాడు, అద్భుతాలు చేసి చూపాడు. ఎందుకనగా యేసు స్వచ్ఛందంగా దైవత్వాన్ని విడిచిపెట్టి రిక్తునిగా భూమి మీదకు వచ్చాడు (ఫిలి 2:7).

పాపమును నిరోధించువాడు పరిశుద్ధాత్ముడు (2 థెస్స 2:7), అవిశ్వాసులను పాపము ఒప్పుకునేలా చేస్తాడు (యోహా 16:8–9) ముద్రవేస్తాడు (నిశ్చయతను ధృవపరుస్తాడు) రక్షింపబడినప్పటినుండి ప్రతి విశ్వాసిలో నివాసం చేస్తాడు (యోహా 7:37–39, 14:16–17, 1కొరి 6:19–20) ఫలాన్ని పుట్టిస్తాడు (సత్క్రియలను)

విశ్వాసుల్లో పుట్టిస్తాడు. (గలతీ 5:2-16) క్రైస్తవులనందరిని క్రీస్తు శరీరములోకి బాప్తిస్మమిస్తాడు (1 కొరింథి 12:13). ఆయన విశ్వాసులను నడిపిస్తాడు, నిర్దేశిస్తాడు, దేవుని వాక్యాన్ని వారికి గుర్తుకు తెస్తాడు, బోధిస్తాడు (యోహా 14:26). ప్రతీ విశ్వాసునికి కృపావరాలను ఇచ్చి వారి ద్వారా శరీరమంతటికి పరిచర్య చేయిస్తాడు (1 కొరింథి 12:4-13).

ఆత్మచేత నింపబడాలి అని ఆజ్ఞాపించబడ్డాము (ఎఫెసీ 5:18), దేవునికి సంపూర్ణంగా లోబడుతూ నియంత్రించబడాలి (గలతీ 5:16,25) అవిధేయత, పాపము మనలో లేకుండా ఉండాలి (ఎఫెసీ 4:30, 1 థెస్స 5:19).

ఒక రోజున ఒక క్రైస్తవుడు ఒక పెద్ద జలపాతాన్ని ఒక స్నేహితునితో కలిసి చూస్తున్నాడు. లోకంలో నిర్లక్ష్యం చేయబడుచున్న శక్తి వనరు ఈ జలపాతం అని ఆ స్నేహితుడు గమనించాడు. “అలాంటిదేమి లేదు” అని ఆ క్రైస్తవుడన్నాడు. పరిశుద్ధాత్ముడే లోకంలో నిర్లక్ష్యం చేయబడుచున్న గొప్ప శక్తి వనరు అని చెప్పాడు. దేవుని ఆత్మ లేకుండా క్రైస్తవ జీవితాన్ని జీవిస్తున్నావా? అలాంటిది కుదరదు. బ్యాటరీ లేకుండానే మానవుడు ఈ లోకంలోకి వస్తాడు. పరిశుద్ధాత్ముడే మన శక్తి వనరు. ఆయన లేకుండా మనం ఏ విధంగా పనిచేయుటకు సృష్టించబడ్డామో ఆ విధంగా పని చేయలేము నీ గురించి ఏమిటి? బ్యాటరీస్ లేకుండా నీవు పరుగెత్తుటకు ప్రయత్నిస్తున్నావా? శక్తి మనకు అందుబాటులో వుంది, ఉచితంగా, కేవలం దానిని వాడుకొనుము!

**“నా కొరకు వేరుపరచుడి”** - లూకా వాడిన గ్రీకు పదానికి అర్థం - పరిశుద్ధపరచుట, వేరుపరచుట, ప్రత్యేకమైన సేవార్థం ప్రత్యేక పరచుట. బర్నబా, పౌలు కొరకు దేవుడు ప్రత్యేకమైన పనిని కల్పించాడు. అంతియొకయలో వారు చేస్తున్న పరిచర్యను ఆపి క్రొత్త పరిచర్యను చేయుమని కోరుతున్నాడు. దేవుడు మనలను పిలుస్తాడు, ఏ పనిని అప్పగిస్తాడు, మనం చేయాల్సిన పనిని అయితే మనం ఆయన మాటను వినాలి. ఆయనకు అందుబాటులో ఉండాలి. ఆయన మనలను పిలువక ముందు, ఆయన ఎక్కడికి వెళ్లమంటే అక్కడికి, ఏమి చేయమంటే దానిని చేయుటకు సిద్ధ మనసు కలిగి ఉండాలి.

మొదట బర్నబా, పౌలు ఈ ఇద్దరు కలిసి పరిచర్య చేశారు (అ.కా 11:30,

12:25, 13:2) తరువాత ఆ కార్యాలలో పౌలు, బర్నబాలు (అ.కా 13:43, 46, 50) బర్నబా గుర్తించబడిన నాయకుని స్థానాన్ని వదలుకున్నాడు. ఆ స్థానంలో పౌలును దేవుడు నియమించగా దానికి బర్నబా సమ్మతించాడు. బర్నబాలాంటి వ్యక్తులు బహు అరుదుగా కనిపిస్తారు (బాప్తిస్మమిచ్చు యోహానులో) – నేను తగ్గవలసి ఉంది, ఆయన హెచ్చవలసి ఉంది (యోహాను 3:30) దేవునికి కావలసింది ఎవరికి పేరొస్తుంది అని కాదు దేవుని పనిని ఎంత ఎక్కువగా జరిగిందని చూసేవారు.

**ప్రార్థించే సంఘము**

అంతియొకయకు దూరంగా ఈ ఇద్దరు తనకు సేవచేయాలని దేవుడు ఏర్పరచుకున్నాడని నాయకులు, ప్రజలు గుర్తించారు, వారు దేవునికి విధేయులయ్యారు. పరిచర్యకు పూనుకునేముందు వారు ప్రార్థన, ఉపవాసంలో సమయాన్ని గడిపారు. దేవునికి కావలసిందేమిటో వారికి తెలుసు గాని ఆయన నడిపింపు, జ్ఞానము, మార్గదర్శకత్వం మరియు విజయవంతంగా పని చేయుటకు శక్తి వారికవసరమై ఉండెను. కాబట్టి నాయకులు మరియు ప్రజలు ప్రార్థించారు (అ.కా 13:3, 14:27, 15:2), చేయబోయే పనిని దీవించమని దేవుని అడిగారు (అ.కా 14:23, నెహెమ్యా 1:4, లూకా 2:37) ప్రార్థన మీద దృష్టిని నిలుపేలా వారు ఉపవాసంకూడా ఉన్నారు. (మరింత సమాచారం కోసం అనుబంధం 4 – ఉపవాసం గురించి చదవండి).

ఆరంభ సంఘము ప్రార్థించే సంఘము వారంతా నిరంతరం కలిసి ప్రార్థించారు (అ.కా 1:14) పరిశుద్ధాత్ముడు దిగి వచ్చినప్పుడు వారంతా మేడగదిలో ప్రార్థించుచుండిరి (అ.కా 3). తన వాక్యమును బోధించుట, ప్రకటించుట ద్వారా దేవుడు మానవునితో మాట్లాడెను. మరియు మానవుడు దేవునితో ఆరాధన, ప్రార్థన ద్వారా మాట్లాడుచుండెను (అ.కా 2:42). దేవుడు తన సంఘం ప్రార్థించేదిగా ఉండాలని ఆశిస్తున్నాడు.

ఒక సంఘము ఎంత పెద్దదైనా, చిన్నదైనా, ప్రార్థనకు ప్రాధాన్యతనివ్వకపోతే ఆరోగ్యకరమైన సంఘము కానేరదు. ప్రార్థన అంటే నీవు కోరుకున్నట్టు చేయమని దేవునికి చెప్పడం కాదు, ఆయన చెప్పే వాటిని వినుటకు హృదయాన్ని సిద్ధం

చేసుకొని ఇష్ట పూర్వకంగా రావడం. ప్రతి వ్యక్తి జీవితాలను, గుంపుతోను ప్రార్థన యొక్క ప్రాధాన్యతను తెలుసుకొని ఉండాలని సంఘం నుండి దేవుడు కోరుచున్నాడు. నాయకులు ఈ విషయములో మాదిరిని కనబరచవలెను మరియు సంఘం కూడినప్పుడు ఆచరింపజేయవలెను. ప్రార్థన గురించి వారికి బోధించడం ద్వారా మాదిరిని కనబరచుట ద్వారా ప్రజలకు ప్రార్థనలో శిక్షణ ఇవ్వవలెను ప్రార్థనలో ఈ క్రింది విషయాలు ఇమిడి ఉంటాయి.

**1. ఒప్పుకొనుట:** (1 యోహా 1:9, కీర్త 66:18, 51:1) – ఒప్పుకొనుట అనగా అసలు సమస్య పాపం అని దేవునితో సమ్మతించుట. (పొరపాటు కాదు, తప్పిదము కాదు). నీవు నీ పాపాన్ని ఒప్పుకున్న తరువాత, దేవుని క్షమాపణను నీవు అంగీకరించేలా జాగ్రత్తపడుము. (దానియేలు 9:9, 19, కీర్త 130:4, 86:5, 99:8, 103:3, ఆమోసు 7:2). కేవలం దేవుడు మాత్రమే పాపాన్ని క్షమించగలడు. (మార్కు 2:7, 11:25, లూకా 5:24, మత్తయి 6:14, కొలస్సీ 3:13). దేవుడు పాపాన్ని చూసీ చూడనట్లు ఉండడు, ఆయన క్షమించుతాడు, ఎందుకంటే యేసు శిలువ మీద కార్చిన రక్తముతో దాని రుసుము చెల్లించి వేయబడింది (హెబ్రి 9:12, ఎఫె 4:32, 1:7, 1పే 2:24, 3:18, లూకా 24:46–47, కొలో 1:14, యోహా 19:30).

**2. స్తుతి:** (కీర్తన 34:1–3, 48:1, హెబ్రి 13:15) దేవుడేమై ఉన్నాడో దానిని బట్టి మహిమపరచుటే స్తుతి. ఆయనకు మనకు చేసిన వాటిని బట్టి కృతజ్ఞతలు తెలయచేస్తాము, నిత్యజీవితంలో కూడా మనం ఆయనను స్తుతిస్తూనే ఉంటాము కాబట్టి స్తుతించడం భూమ్మీద వున్నప్పుడే ఆరంభించాలి. మన స్తుతులను బట్టి దేవుడు సంతోషిస్తాడు (కీర్త 22:3, హెబ్రి 13:15) స్తుతులలో శక్తి వుందని బైబిలు చెబుతుంది. (కీర్త 22:3).

**3. కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట:** (కీర్తన 116:12, ఫిలి 4:6, 1 థెస్స 5:15) ఆయన చేసిన మేలులకై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుట అంతేగాక ఇప్పుడు చేస్తున్న వాటికి, భవిష్యత్‌లో చేయబోయే వాటికై – అలాగే ఇతరుల జీవితాలలో చేస్తున్న వాటికి కూడా, మనం ఏదైనా మేలు చేస్తే కృతజ్ఞతలు చెప్పాలని కోరుకుంటాము. దేవుడు కూడా తాను మనకు చేసిన వాటికి కృతజ్ఞత

తెలపాలని కోరుతున్నాడు. నీవు కృతజ్ఞతలు చెల్లించేటప్పుడు నిర్దిష్టంగా ఉండుము గుర్తుంచుకొనుము. సమస్తం ఆయనయొద్దనుండే వస్తాయి. మన మంచికోసమే (రోమా 8:28) కాబట్టి అన్నింటికై దేవునికి కృతజ్ఞతలు తెలియచేయాలి.

**4. విజ్ఞాపన :** (కీర్త 28:9, యాకోబు 5:14-20, 1తిమోతి 2:1-4, 1 సమూ 12:23) విజ్ఞాపన అనగా ఇతరుల కోసము ప్రార్థించుట. ప్రార్థనాంశాల పట్టికను ఏర్పాటు చేసికొని ప్రార్థించుట మంచిది. జవాబులను కూడా వ్రాసిపెట్టుకోవచ్చును. అప్పుడు ఇచ్చిన జవాబులకై దేవునికి వందనాలు చెల్లించవచ్చును. గుర్తుంచుకొనుము. దేవుడు ప్రతి ప్రార్థనకు జవాబిస్తాడు. జవాబు అవును (ఇప్పుడే) కావచ్చును లేదా కనిపెట్టుము (తరువాత) లేదా అసలుకాదు (ఎన్నటికి) అని ఉండవచ్చును.

**5. మనవులు:** (యాకోబు 4:2, హెబ్రి 4:15-16, యోహాను 15:7) నీకొరకు నీ అవసరాలను తీర్చమని దేవుని అడుగుట. ఇది చట్టరిత్యా సబబే. కేవలం మనకోసమే ప్రార్థించకూడదు, అలాగే మన కోసం ప్రార్థించి పొందుకొనుటకు అనర్హులమని అనుకోవద్దు. మనం కొన్నింటి కొరకు అడగాలి అని బైబిలు చెబుతుంది. అర్థం చేసుకునే హృదయం (1 రాజు 3:7,4), ఇతర విశ్వాసులతో సహవాసం (ఫిలెమో 4-6), క్షమాపణ (కీర్త 25:11, 18, 20) నడిపింపు (కీర్త 25:4-5, 27:11), పరిశుద్ధత (థిస్స 5:23), ప్రేమ (ఫిలి 1:9-11), దయ (కీర్త 6:1-6), శక్తి (ఎఫెసీ 3:16). ఆధ్యాత్మిక ఎదుగుదల (ఎఫెసీ 1:17-19) మరియు దేవుని చిత్తాన్ని తెలుసుకొని చేయుటకై అడగాలి (కొలో 4:12).

**6. వినుట:** (1 సమూ 3:10, హెబ్రీ 1:1-2, 3:15, కీర్త 62:5, 46:10). దేవుడు సంభాషిస్తాడు. కొన్ని నిముషాలు మౌనంగా ఉండి దేవుడు మాట్లాడుతుండగా వినుము. రోజంతా ఇలాగే చేయుచూ ఉండి దేవునికి నీవు సమాచారాన్ని అందించడమా? లేదా దేవుడు నీకు సమాచారాన్ని అందించడమో ఏది ముఖ్యమో నీమనస్సులో స్థిరంగా ఉండుము. ఆయన నీ మనసులో ఆలోచనలను, భావాలను, పుట్టింపనిమ్ము, నీకు కావలసిన తలంపులను. ఆయన నడిపింపునకు నీవు సున్నితంగా ఉండుము. (అనుబంధం 8 - దేవుడు చెప్పగా వినుట)

ఆరంభ సంఘానికి ప్రార్థన క్రమంగా జరిగే కార్యక్రమాలలో ఒకటి (అ.కా 6:4). అలాగే మీకు కూడా కావాలి. ఈ యూ బాండ్స్ ఇలా చెప్పాడు – “ఈనాడు సంఘానికి కావలసింది మరికొన్ని మంత్రాలు లేదా నూతన సంస్థలు, నూతన విధానాలు కావు. పరిశుద్ధాత్ముడు వాడుకునే మనుష్యులు కావాలి – ప్రార్థనపరులు, ప్రార్థనా యోధులు”.

అల్‌ఫ్రాయిడ్ లార్డ్ టెనిసన్ ఇలా అన్నాడు – “లోకం కలలుకనే దానికంటే ఎక్కువ విషయాలను ప్రార్థన ద్వారా పొందుకోగలము” సంఘ నాయకులకు మూడు ప్రాముఖ్యమైన ప్రాధాన్యతలు: “ప్రార్థన మొదటిది, ప్రార్థన రెండవది, ప్రార్థన మూడవది. సువార్త ప్రభావభరిత పరిచారకునికి అవసరమైనది” – ఈ స్టాన్లీజోన్స్.

**పంపించే సంఘము:** సంఘ నాయకులు బర్నబా, పౌలుల మీద చేతులుంచి, వారితో గుర్తింపబడునట్లు వారితో బాటు ఉంటామని సమర్పణ భావంలో పంపించారు. (అ.కా 13:3) బర్నబా పౌలులు అంతియొకయ సంఘ ప్రతినిధులుగా వ్యవహరించి పరిచర్య చేయుటకు అనుమతించారు.

వారు ఆయా చోట్లలో పరిచర్య చేయునట్లు వారికి ఆర్థిక సహాయం చేయుటకు దేవుడు కొందరిని ఏర్పాటు చేసుకుంటాడు. స్థాపించబడిన సంఘాల బాధ్యత ఏమంటే క్రొత్త సంఘాలను స్థాపించాలి. అంతియొకయలోని శిష్యులు ఆధ్యాత్మిక సహాయంతో అన్యులను చేరుకున్నారు. యెరూషలేములో వున్న యూదులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. వారు డబ్బును ఇవ్వడమేకాదు త్యాగపూరితంగా ఇవ్వడమే కాకుండా వారికి పరిచర్య చేస్తున్న శ్రేష్ఠమైన నాయకులను కూడా ఇచ్చారు (అ.కా 13:2-3).

బర్నబా, పౌలు తమ ప్రయాణాన్ని పూర్తిచేశాక, వారు అంతియొకయకు వచ్చారు. పరిచర్య వివరాలను తెలియజేయుటకు తద్వారా విశ్వాసులు సంతోషించుటకు, ప్రార్థించుటకు (అ.కా 14:26-28). తరువాత వారిని రెండవ మిషనరీ ప్రయాణానికై పంపించారు. తరువాత మూడవ మిషనరీ ప్రయాణానికై పంపించారు. దేవుడు పంటను పండిస్తాడుగాని కోయడం, కోసే పనిని మనం చేయాలని ఆశిస్తాడు. ఆ పనిని పౌలు బర్నబా చేయుచుండిరి. దీనితో అ.కా

గ్రంథం పూర్తిగా మారిపోతుంది. ఇక మొత్తం సంఘం దృష్టిలో ఉండకుండా అన్య ప్రపంచానికి సంఘం విస్తరించుట మీద దృష్టిని నిలుపుతుంది. క్రైస్తవులు తమ అనుదిన జీవితంలో అన్యులతో కలిసి సువార్తను పంచుకొనుట ద్వారా సంఘం విస్తరించింది.

బర్నబా, పౌలులు అన్యులు సమాజంలోకి వెళ్ళి వారికి సువార్తను ప్రకటించుచుండిరి. అయితే ప్రతీ పట్టణములోను అల్ప సంఖ్యాకులైన యూదులయొద్దకే ముందుగా వెళ్తూ, తరువాత అన్యులను సువార్తతో చేరుకున్నారు. ఈ పరిచర్య ఐరోపా మరియు ప్రపంచ చరిత్రను మార్చివేసింది.

**ఆధ్యాత్మిక (కృపా) వరాలు:** దేవుడు బర్నబా పౌలులనే సువార్తను ఇతరులకు పంచే పనికై ఎంచుకున్నాడు? దేవుడు ఈ పని చేయుటకు వారికి వరాలనిచ్చాడు, వారిని పిలువకముందే, వారిలో పరిశుద్ధాత్ముడు పనిచేస్తూ ఉండగా వారికివ్వబడిన వరాన్ని బట్టి క్రొత్త వారితో యేసును గురించి పంచుకోగలిగారు.

దేవుడు ప్రతి విశ్వాసికి వరాలను ఇస్తాడు, మరియు స్థానిక సంఘంలో వారు ఆ వరాలను వాడుకోవాలని ఆశిస్తున్నాడు. అంతియొకయ సంఘంలో అనేక ఆధ్యాత్మిక వరాలు పనిచేయడాన్ని మనం చూశాము. సువార్తను ఇతరులతో పంచుకోవాలనే అభిలాష, సామర్థ్యం గలవారికి సువార్తీకరణ వరాన్ని పొందినవారు. (అ.కా 11:19–21). మరికొంత మంది నాయకత్వం వరాన్ని కలిగిన వారున్నారు. (అ.కా 11:22–24, 13:1). విశేషంగా పెద్దలు / కాపరులు (అ.కా 11:30) బర్నబా వివరించడంలో, ప్రోత్సహించడంలో వరాన్ని పొందాడు (అ.కా 11:23). పౌలు బోధించుటలో వరాన్ని పొందినవాడు (అ.కా 11:25–26, 13:1) మరికొంతమంది ప్రవచించే వరాన్ని తాత్కాలికంగా పొందారు (అ.కా 11:27–28). కొంత కాలానికి దాని స్థానంలో బోధించు / ప్రకటించు, సువార్తీకరణ వరం అందుబాటులోకి వచ్చింది (1కొరింథి 12:10, రోమా 12:6). అంతియొకయలోని క్రైస్తవులు సహాయపడే, పంచుకునే, ఆతిథ్యమిచ్చే వరాన్ని పొందారనిపిస్తుంది (అ.కా 11:29).

రక్షణ పొందే సమయంలో, మనం పొందుకునే అనేక ఆశీర్వాదాలలో ఒకటి. కృపా వరాలను పొందుకోవడం (1కొరింథి 12). ఇతరులకు పరిచర్యచేయుటకే

క్రైస్తవులకు ఆత్మ వరాలను సమకూర్చుతాడు. ప్రతి వ్యక్తికి విశేషమైన తలాంతులు ఉన్నట్లే, అయితే తలాంతులు దేవుని పనిచేయుటకు సరిపోవు. క్రీస్తు శరీరంలో ఇతరులకు పరిచర్య చేయుటకు ఇవ్వబడే ప్రత్యేక సామర్థ్యాలు / నైపుణ్యతలే కృపా వరాలు. (1 కొరింథి 12:4-31).

కృపావరాలు మన ప్రయోజనం నిమిత్తం ఇవ్వబడవు. క్రీస్తు శరీరంలో ఇతరులకు పరిచర్యార్ధమే ఇవ్వబడతాయి (ఎఫెసీ 4:12) నీకున్న వరాన్ని నీవు వాడుటలేదంటే నీ చుట్టూ వున్న క్రైస్తవులు నీవలన ప్రయోజనం పొందడం లేదని అర్ధం.

ప్రతి విశ్వాసి విశేషమైన వరాలు సమ్మేళనం ఎరుపు, పసుపు, నీలము అనే మూడు రంగులెలాగో, కలిసి వేలాది రంగులు ఏర్పడతాయో ఈ మౌళిక వరాలు కలిపి ఒక విశేషమైన సమ్మేళనంగా ఏర్పడుతాయి. ఏ ఇద్దరు ఒకే రకమైన వరాలు మిశ్రమాన్ని కలిగి ఉండరు. లేఖన భాగాలలో అనేక కృపావరాలను కనుగొనగలము - రోమా 12:6-8, 1 కొరింథి 12:4-11, 28, ఎఫెసీ 4:11)

**కాపరి:** ఒక విశ్వాసుల గుంపుకు దీర్ఘకాలంగా, వ్యక్తి గతంగా బాధ్యత వహించే ప్రత్యేకమైన సామర్థ్యం.

**బోధించుట:** ఇతరులు నేర్చుకొనేలా క్రీస్తు శరీరానికి ఆరోగ్యము, పరిచర్యకు సంబంధించిన సమాచారాన్ని చేరవేసే విశేషమైన సామర్థ్యం.

**ప్రకటించుట:** ఆధ్యాత్మిక ఎదుగుదలకు, క్షేమాభివృద్ధికి, సంస్కరణకు లిఖితమైన వాక్యాన్ని స్పష్టంగా వివరించి అన్వయించే ప్రత్యేకమైన సామర్థ్యం.

**నాయకత్వం:** భవిష్యత్ గురించి దేవుని ఉద్దేశం ప్రకారము లక్ష్యాలను నిర్ధారించుటకు, దేవుని మహిమార్ధం ఈ లక్ష్యాలను చేరుకొనుటకు కలిసి పని చేయుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చునట్లు ఇతరులను నడిపించే సామర్థ్యము.

**సువార్తీకరణ:** వ్యక్తులు లేదా గ్రూపులు క్రీస్తుతానేమని చెప్పుకుంటున్నాడో దానికి వారు స్పందించి మారు మనస్సు పొందేలా, శిష్యులుగా మారేలా రక్షణ సువార్తను ప్రకటించే ప్రత్యేకమైన సామర్థ్యము.

**మిషనరీ:** మరో సంస్కృతిలో జీవించేవారికి పరిచర్య చేసే ప్రత్యేకమైన సామర్థ్యము.

**పరిపాలన:** ఒక క్రీస్తు శరీరము యొక్క భాగం యొక్క దీర్ఘకాల, తక్షణ లక్ష్యాలను

స్పష్టంగా గ్రహించే ప్రత్యేకమైన సామర్థ్యము. ఆ లక్ష్యాలను సాధించుటకు ప్రణాళికలను వేసుకొని ఆ ప్రకారం నడుచుకునే సామర్థ్యం.

**జ్ఞానము:** బైబిలు వాస్తవాలను పరిశీలించి, వాటి నుండి సత్యాలను సేకరించి లోతైన విధానంలో అధ్యయనం చేసే ప్రత్యేకమైన సామర్థ్యము.

**వివేకము:** క్రీస్తు శరీరంలో తల ఎత్తే నిర్దిష్టమైన అవసరాలకు అనుగుణంగా ఇవ్వబడిన జ్ఞానాన్ని అన్వయించుకునే విధంగా పరిశుద్ధాత్మ మనస్సును ఎరిగే ప్రత్యేకమైన సామర్థ్యము.

**సేవ:** దేవుని పనిలో తలెత్తే తీరని అవసరాలను గురించి, అందుబాటులో వున్న వనరులను వాడుకుని కోరిన ఫలితాలను పొందే ప్రత్యేకమైన సామర్థ్యము.

**దయ:** శారీరక, మానసిక, ఉద్వేగపరమైన సమస్యల పట్ల, యధార్థమైన జాలిని, దయను చూపి, దానిని చేతలలో క్రీస్తు ప్రేమను బట్టి చూపించి ఆ వేదననుండి, శ్రమనుండి ఉపశమనం కలిగించే ప్రత్యేకమైన సామర్థ్యము.

**సహాయము:** శరీరాలని ఇతర అవయవాల సేవార్థం వారికున్న తలాంతులను పెట్టుబడి పెట్టే ప్రత్యేకమైన సామర్థ్యము. అలా చేయుట ద్వారా వారి కృపావరాల ప్రభావాన్ని హెచ్చించుకోగలరు.

**ఇచ్చుట:** త్యాగపూరితంగా, సంతోషంగా ప్రభువు సేవార్థం వారికున్న భౌతిక వనరులను ఇచ్చే ప్రత్యేకమైన సామర్థ్యం.

**ఆతిథ్యము:** ఆహారము, వసతి అవసరం ఉన్నవారికి సమకూర్చుటకు ఆహ్వానించే ప్రత్యేకమైన సామర్థ్యము.

**ప్రోత్సాహము:** ఆదరణ, ప్రోత్సాహము, సలహాలిచ్చి వారికి సహాయం చేయుట, బాగుపరచే ప్రత్యేకమైన సామర్థ్యము ప్రోత్సహించే వరము.

**విశ్వాసము:** దేవుని యందు విశ్వాసముంచుటకు సహజాతీత సామర్థ్యాన్ని వాడుకునే ప్రత్యేక సామర్థ్యము.

**విజ్ఞాపన:** క్రమంగా, చాలాకాలం ఇతరులకు ప్రార్థించి, జాబులను పొందే సామర్థ్యము (సగటు క్రైస్తవునికన్నా ఎక్కువ జవాబులను పొందగల)

**వివేచనము:** దేవుని వలన కలిగినదని చెప్పి సత్యము లేదా ప్రవర్తన నిజంగా దేవుని వలన కలిగినవా, మానవుల సహజగుణమా లేదా సాతాను నుండి

కలిగినదా అని వివేచించి తెలుసుకొనుట ప్రత్యేకమైన సామర్థ్యము.

**దయ్యమును వెళ్ళగొట్టుట:** సాతాను పనిచేసే తీరును కనుగొని ఏవిధంగా ఆ దయ్యపు పనులు అరికట్టవలెనో తెలిసిన ప్రత్యేకమైన సామర్థ్యము. ప్రవచనములు, భాషలలో మాట్లాడడం, బాషలను వివరించడం, స్వస్థ పరచడం మున్నగు వరాలు ఆరంభ సంఘములో భాగమైనప్పటికి, ఈనాడు ఆ వరాలు లేవు. అవి తాత్కాలిక వరాలు, వాటి అవసరం ఇప్పుడు లేదు, నూతన నిబంధన వ్రాయబడింది, సంఘము పరిపక్వత చెందింది. మరింత సమాచారం కొసం నేను వ్రాసిన **"ఆధ్యాత్మిక పోరాటం", "ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు శిష్యత్వం** అనే గ్రంథములను చదవండి.

**నీక్యిబడిన వరాన్ని ఏ విధంగా కనుకోగలవు?**

మొదటిగా, నీకు సాధ్యమైనంత మట్టుకు ఇతరులకు సహాయపడుతూ సేవిస్తూ ముందుకు సాగుము. అన్నింటిని చేయలేవు, అలాగే చేసే ప్రతిదానిని సంపూర్ణముగా చేయలేవు. కొన్ని విషయాలను నీవు చక్కగా చేస్తావని నీవు పని చేస్తుండగా గుర్తించి, దేవుడు ఆ పనినే చేయుమని నీకు పురమాయిస్తాడు. అప్పుడు ఆ పనిని చేయుటకు దేవుడు నీకు ఆ వరాన్ని ఇచ్చాడని నిర్ధారణ అవుతుంది. పైన పెర్కొనిన వరాల సమ్మేళనము ప్రతి ఒక్కరికి వేరువేరుగా ఉంటుంది. చక్కటి ఫలితాలతో నీవు ఒక పనిని చేయగలిగినపుడు ఆ పనిని గూర్చి మరింత నేర్చుకొని మరింత మెరుగుగా ఆ పనిని చేయుము. ఇతరుల నుండి నైపుణ్యాన్ని పెంచుకొనుము. ఈ సామార్థ్యమును దేవునికి అంకితమిచ్చి ఆయన వాడుకొనేలా అందుబాటులో ఉండుము. నీవు యేసును సేవిస్తుండగా, దేవుని కుటుంబములో ఇతరులకు పరిచర్య చేస్తూ ఉండగా ఈ పనిని మెరుగు పరచుకొంటు ఉంటావు.

**నా జీవితం మరియు పరిచర్య:**

నేను ఒక సంవత్సరములో సేవచేస్తున్న సంఘంలో సుమారు 50 మంది ఉ ంటారు.నేను సేవ ప్రారంభించినప్పుడు 50 మందే ఉన్నారు ఇప్పుడుకూడా 50 మందే ఉన్నారు. అయితే అప్పుడున్న 50 మంది మాత్రమే కాదు, అనేకులు వచ్చారు, వెళ్ళిపోయారు, ఇతర సంఘాలలో చేరిపోయారు. అమెరికాలో వున్న ప్రజలు ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతానికి తరుచుగా మారుతూ ఉ ంటారు, సగటు అమెరికా వ్యక్తి తన జీవిత కాలంలో 11 సార్లు స్థలం మారుతాడు.

మరికొన్ని ఇతర కారణాల వలన కూడా ప్రజలు సంఘాన్ని మార్చుకొంటారు, కొన్ని సార్లు నేర్చుకొనుటకు, ఎదుగుటకు సంఘానికి వస్తారు, కొంత కాలానికి వారు మరో సంఘంలో తమ వరాలను వాడుకుని సేవ చేయుటకు దేవుడు వారిని ఆ చోటికి పంపిస్తాడు. సంఖ్యను బట్టి కాపరి పనితనాన్ని నిర్ధారించే ఈ సమయంలో ఒక చిన్న సంఘానికి కాపరిగా ఉండి పని చేయడం అంత తేలిక కాదు. అయితే దేవుడే మనుకుంటున్నాడు అనేది ముఖ్యం, ఇతరులు ఏమనుకుంటున్నారు అని కాదు. విజయం అంటే దేవుని చిత్తంలో ఉండి పని చేయడం. ఆయనను విధేయతతో సేవించి నట్లయితే సంఘంలో ఎంత మంది ఉండాలన్నది ఆయన ఇష్టం. ఈ విషయాన్ని గ్రహిస్తే ఎంతో గొప్ప సమాధానాన్ని పొందగలరు.

గుర్తుంచుకొనుము, సంఘము యేసుది, ఆయనే నిర్మిస్తాడు. సంఘము నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు దానిని నమ్మకంగా చేయడమే మన పని, మిగతాది ఆయన పని. "నా సంఘమును నేను కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు" అని యేసే చెప్పెను (మత్తయి 16:18). ఈ వచనంలోని వాగ్దానం ఎంత సత్యమైనది, ప్రాముఖ్యమైనది. సంఘాన్ని నాశనం చేయుటకు సాతాను గత రెండువేల సంవత్సరాలుగా పలువిధాలుగా ప్రయత్నిస్తునప్పటికీ సంఘం తన ఉనికిని కాపాడుకుంటూ ఉంది. ఇక ముందు కూడా నిలిచి ఉంటుంది.

నేను మొదటి అధ్యాయములో చెప్పినట్టు సువార్త పనిలో నాకు వరం లేదు. నా సంఘంలో  కొంత మంది మాత్రము ఆ పని చేయగలరు. అంతమాత్రాన ఇతరులలో సువార్తను పంచుకునే బాధ్యతనుండి మాకు మినహాయింపు ఉందని కాదు దీని అర్థం, మా బాధ్యతతో దేవుడు మా విషయంలో సేవ చేయించుకునే ఉద్దేశాన్ని కల్గివున్నాడు. నా సంఘంలో వున్నవారు ఇతరులకు సహాయ పడుటకు, ఆతిథ్యాన్ని ఇచ్చుటకు వరాన్ని కల్గివున్నారు. అవసరం ఉన్నవారికి సహాయపడుట, సంఘర్షణలో వున్న వారిని ప్రేమించుటలో మా వారు ముందుంటారు. దేవుడు నాకిచ్చిన వరం బైబిలును బోధించుట, ప్రకటించుట, శిష్యత్వంలో శిక్షణ ఇచ్చుట, ఎదుగుదలలో సహయ పడుట, ఇతరులకు సలహా ఇచ్చుట. నేను కాపరిగా ఉన్న సంఘం, చిన్నది, ఒక కుటుంబంలా పనిచేస్తాము. జీవితంలో సమస్యలను

ఎదుర్కొనే వారు మా యొద్దకు వస్తారు. వారిని ఆదరిస్తాము, ప్రేమిస్తాము, దేవుకి వాక్యాన్ని వారితో పంచుకుటాము, ప్రతి వ్యక్తి తన కున్న వరాలను వాడి, అందరు కలిసి పసి చేయుట వలన అనేక మంది జీవితాలు మార్చబడినవి.

**నేడు అన్వయం:**

ఆరొగ్యకరమైన సంఘాలు ఆరాధన, ప్రార్థన అను లక్షణాలను కలిగి వుండాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఆరాధన కార్యక్రమాలలో కృత్రిమం కాకుండా వాస్తవంతో కూడినదై ఉండాలి. దేవునికి సంపూర్ణముగా సమర్పించుకున్న విశ్వాసుల గుంపులు త్యాగపూరితంగా సేవించేవారు సహజంగానే ఆయనను స్తుతిస్తారు ప్రార్థిస్తారు.అంతరంగంలో నుండి అది వస్తుంది. ఆయనకు సమర్పితమైన హృదయంలో నుండి దేవునితో సంబాషించటం ఆయనను స్తుతించటం సహజంగానే చేస్తాము. మీ సంఘములో ప్రార్థనా ఆరాధన లక్షణాలు లేకపోతే ఏదోఒకటి కొల్పోయిందని అర్థం.

దేవుని సేవించే సంఘము క్రీస్తు శరీరములో ఒకరినొకరు సేవచేసుకొనుటకు వారికున్న వరాలను వాడతారు. వారికి దేవుడిచ్చిన వరాలను అబివృద్ధిచేసుకునే అవకాశలను కలిగి వుంటారు.ఇందులో సువార్తను ఇతరులకు చేరవేసేందుకు పంపించడం ఇమిడివుంటుంది. దైవభక్తిగల సంఘం సేవకులను పంపించే సంఘము. ప్రతి క్రైస్తవుడు భిన్నంగా వున్నట్లే, ప్రతి సంఘము కూడా భిన్నంగా ఉంటుంది. నా పని బోధించుట సంఘాన్ని శిష్యత్వంలో నడిపించుట. అన్ని సంఘాలు ఇదే వరాన్ని కల్గి ఉండవు లేదా దేవుని ప్రణాళికలో ఒకే పాత్రను పోషించవు. కొందరు సువార్తీకరణలో రాణించగలరు, కొందరు సంఘస్థాపనలో నెగ్గుకు రాగలరు. మరికొంత మంది ప్రజలకు బోధించడంలో, ఆరాధించడంలో, పేదలకు సహాయపడడంలో, మిషనరీలను పంపించడంలో రాణించగలరు. ప్రతి సంఘం భిన్నతలో ఉంటుంది. కొందరు డాక్టర్లు బిడ్డలను లోకంలోనికి తీసుకొనిరావడం మీద దృష్టిని నిలుపుతారు మరికొందరు ఆరోగ్యకరముగా ఎదగడానికి కృషి చేస్తారు. మరికొందరు మంచి డాక్టర్లు మరికొంత మంది డాక్టర్లను తయారు చేయుటకు పూనుకుంటారు. నేను కాపరిగా ఉన్న సంఘము భోధనాసుపత్రి లాంటిది. ప్రత్యేకమైన సువార్త శిక్షణ అవసరమైనవారు మా సంఘానికి వస్తారు. వారికి సహాయపడుటలో ఎక్కువ సమయాన్ని, ప్రేమను

వాడుతాము. ఈ విధంగా వారు ఇతరులకు ఎలాగా పరిచర్య చేయాలో నేర్పుకొంటారు. వారు వెళ్లి ఇతర సంఘాలలో తమ వరాలను వాడి సేవచేయుటకు వెళ్తారు. దేవుడు ఉండమన్న రీతిలో ఉండే సంఘంలో ఆరు లక్షణాలను చూశాము (ఆరోగ్యకరమైన దైవభక్తిగల)

1. నమ్మకంగా సువార్తను ప్రకటించాలి
2. దేవుని కృపను ప్రతిబింబించాలి
3. విశ్వాసులకు భోధించాలి, శిష్యులను తయారుచేయాలి
4. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలి
5. దైవభక్తి గల నాయకులను కలిగియండాలి
6. ఆరాధించాలి, ప్రార్థించాలి

సంఘం యక్క ఆరోగ్యం సంఖ్యను బట్టి కాదు, ఎదుగుదల సంఘ ఆరోగ్యానికి సూచిక . నేడు సంఘం నుండి దేవుడు ఆశించేది ఎదుగుదల ఒక్కటే కాదు. సంఖ్య పరంగా విస్తరిస్తూ ఉంటుంది సంఘం గాని అది ఎప్పుడు సత్యం కాదు. కొన్ని సంఘాలు దేవుడు ఆశించినట్టుగా పనిచేస్తు ఆరోగ్యవంతంగా ఉన్నా రాశి పరంగా ఎదుగుట లేదు. బహుశా అందు వలనే సంఘం యొక్క సంఖ్యను బైబిల్‌లో వ్రాయలేదు. సంఘాన్ని వెలకట్టడానికి మనం వాడవచ్చును. అయితే అది దేవుని పద్ధతి కాదు, మనం కూడా ఆ పద్ధతిని వాడకూడదు.

## అంతియొకయ సంఘం యొక్క మిగతా విషయాలు

క్రీస్తు కోసం అంతియొకయ సంఘం ఎంతో ప్రభావాన్ని చూపింది. మూడు శతాబ్దాల కాలంలోనే పట్టణంలో సగం మంది క్రైస్తవులుగా మారిపోయారు. అందులో చాలా మంది దైవభక్తిగల క్రైస్తవ నాయకులయ్యారు. అందులో ఒకరు ఇగ్నిషియస్ (క్రీ. శ 35–108) వీరు అంతియొకయ సంఘానికి 40 సంవత్సరాలు పాటు కాపరిగా ఉన్నారు. “మేము కేవలం క్రైస్తవులమని పిలువబడడమే కాదు, మేము వాస్తవముగా క్రైస్తవులము” అని చెప్పెను. అసలు సిసలు క్రైస్తవుడనని చెప్పుకున్నందుకు రోమ్ లోని కొలోస్సమ్‌లో సింహాలకు ఆహారంగా వేయబడెను. మరో ముఖ్యనాయకుడు జాన్ క్రిసోస్టమ్ (క్రీ.శ 349–407) ఈయన మొత్తం బైబిలును కంఠస్థం చేశాడు, గొప్ప బైబిల్ బోధకునిగా పేరుగాంచాడు. క్రీస్తులోకి

అనేకులను రక్షణార్ధం నడిపించాడు. అనేక శతాబ్దాలకు అంతియొకయ సంఘము క్రైస్తవ్యమునకు బలమైన ఆధారంగా నిలిచెను. ఈ సంఘంలో కనీసం 10 మహా సమావేశాలు జరిగాయి. 250 నుండి 380 క్రీ.శ వరకు రోమా సామ్రాజ్యమంతటిలో అనేక ప్రాంతాలనుండి వచ్చి ఇక్కడ సమావేశమై అనేక తీర్మానాలను చేశారు. అన్యదేశాలకు మిషనరీలను పంపిన మొట్టమొదటి సంఘము చిన్నసియాలో (మాసిదోనియాలో, గ్రీసులో)అనేక క్రొత్త సంఘాలను స్థాపించిన ఘనత అంతియొకయ సంఘానిది. అనేక శతాబ్దాలుగా తూర్పుదేశాలలో, భారతదేశంతో పాటు నూతన సంఘాలు ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు మద్దతు తెలిపి సహాయాన్ని అందించిన సంఘం ఇది.

**నేడు అంతియొకయ సంఘం**

ఆధునిక టర్కీని సందర్శిస్తే, పౌలు దినాలలో క్రైస్తవ సమాజం విరాజిల్లిందనుటకు ఆధారాలే కరవైపోయాయి.పరిశుద్ధ పేతురు సంఘము పేతురు అంతియొకయకు వచ్చినప్పుడు బోధించిన గృహంలోనే సంఘం మందిరం నిర్మించబడింది (గలతీ 2:11 చూడుము). క్రీ.శ1098 లో అంతియొకయ రాజధానిగా మారినప్పుడు క్రూసేడర్స్ ఈ మందిరాన్ని పునర్నించారు. అందువలన అది ఆఖరికి శిథిలావస్థకు చేరుకుంది. దానిని 19వ శతాబ్దిలో కపూచిన్ సన్యాసులు దీనికి మరమ్మతులు చేపట్టారు. స్థానిక ఆర్కియోలాజీ పురావస్తు వివిధ మ్యూజియాలలో కొన్ని జ్ఞాపకాలు భద్రపరచబడి ఉన్నాయి.

**ముగింపు :** నేడు సంఘాల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు నీకు బాగా అర్థమైందని నేను అనుకుంటున్నాను. దేవుడు కోరిన విధంగా నీ పరిచర్యను జీవితాన్ని నిర్ధేశించుకోవాలి. ఆరోగ్యకరమైన సంఘము అంటే అంతియొకయ సంఘం వలే ఉండాలి.

నీ సంఘము అలాగున్నదా? నీ జీవితాన్ని అలాగు జీవిస్తున్నావా?
అలాగుండాలనే నా నిరీక్షణ, ప్రార్థన.

# అనుబంధం

## అనుబంధం -1
## భారతదేశ సంఘు క్లుప్త చరిత్ర

1500 సంవత్సరంలో పోర్చుగీసు వ్యాపారస్తులతో పాటు రోమన్ క్యాథలిక్ యాజకులు భారత దేశంలో వెస్ట్‌కోస్ట్ ప్రాంతంలో అడుగుపెట్టారు. శత్రువుల నుండి తమనుతాము కాపాడుకునే ఉద్దేశంలో తక్కువ కులం వారు చర్చ్‌కి వచ్చేవారు. ఆ ప్రాంతంలో ఉన్న క్రైస్తవులు కూడా రోమన్ కాథలిక్ సంఘంలో చేరిపోయారు, ఎందుకనగా సంఘంలో చేరాక కూడా హిందూ సాంప్రదాయాలను పాటించవచ్చునని వారు బోధించారు. అయితే తమ ద్వారా అంతియొకయ సంఘం ద్వారా స్థాపించబడిన ఎవాంజిలికల్ సంఘాలలో క్రైస్తవులుగా మారాలంటే హిందూమతాచారాలను సమూలంగా పరిత్యజించాలని ప్రకటించాయి. అందుకు అనేకులు నొచ్చుకొని సంఘానికి దూరంగా ఉన్నారు. క్యాథలిక్ వారు అనేక వందల సంవత్సరాలుగా సంఘాన్ని నియంత్రించారు. అయితే కొద్ది మంది మాత్రమే క్రైస్తవులైయ్యారు, సంఘాలు బైబిలు సత్యం ప్రకారం నడచుకున్నాయి.

తరువాత 1700 సంవత్సరాలకాలంలో ఇతర ఐరోపా దేశాలు మిషనరీలను భారతదేశానికి పంపించడం మొదలుపెట్టాయి. ఐరోపాలో ప్రాటెస్టెంట్ సంస్కరణోద్యమం మొదలైంది, అప్పుడు దేవుని వాక్యానికి నమ్మకంగా ఉన్నవారు భారతదేశానికి వచ్చారు. వ్యాపార కేంద్రాలలో ప్రొటెస్టెంట్ సంఘాలు నెమ్మదిగా పుంజుకున్నవి. ఈ సంఘాలలో ఐరోపాదేశాల నుండి వచ్చినవారే ఎక్కువ మంది ఉండేవారు. వారితో పాటు అక్కడ పనిచేసే భారతీయులు ఉండేవారు.

1793లో విలియం కేరీ కలకత్తాలో పరిచర్యను ప్రారంభించాడు. 40 భాషలలోకి బైబిలును అనువదించి, అనేక గ్రంథాలను, బైబిలును ప్రచురించాడు. అనేక చిన్న చిన్న సంఘాలు ఆయా ప్రాంతాలలో స్థాపించబడినవి. ఈలోగా దక్షిణ భారతంలో ఉన్న తోమా స్థాపించిన సంఘాలను ఇంగ్లాండ్ నుండి వచ్చిన ఆంగ్లికనేవారు తీసుకున్నారు. ఎందుకనగా ఆయా సంఘాలలో వారే ఎక్కువ మంది ఉండేవారు. సంఘాలకు హాజరయ్యేవారు భారతీయులు కొద్దిమందే ఉండేవారు. అయితే వారు డబ్బుకోసమె లేదా తమ్ము తాము కాపాడుకొనేందుకో వచ్చే వారో లేదా నిజంగా సువార్తను నమ్మివచ్చారో చెప్పడం కష్టం. బహు

తక్కువ మంది సంఘ నాయకులు భారతీయులు ఉండేవారు. నాయకులలో చాలామంది విదేశీయులే ఉన్న అందరూ భారతదేశంలో స్థానిక సంఘం ఒకటి లేదు అన్ని కూడా ఐరోపా వారివే, వారి పద్ధతులలో ఆరాధన నడిచేది. అయితే క్రమంగా సువార్త సత్యం పుంజుకొని సంఘం విస్తరించడం ఆరంభమైంది.

1876–1978 కరవు కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో సంఘంలో చేరిపోయారు. కరవుతో అల్లాడుచున్న జనాలను అమెరికా, ఇంగ్లాండు దేశాలలో ఉన్న సంఘాల వారు ఆహారాన్ని ఈ ప్రాంతానికి పంపించారు. పేద వర్గాలకు చెందిన వారు సంఘానికి వచ్చేవారు. ఆహారం కోసమో లేదా యేసు ప్రేమను తెలిపే విదేశీయులు త్యాగపూరిత దారాళపు సహాయాన్ని చూసో తెలియదు. ఉన్నత వర్గాల వారు, నిమ్న జాతి వారిలో కలిసికొని పోవుటకు ఇష్టపడక క్రైస్తవ మతాన్ని తృణీకరించారు. భారతదేశంలో క్రొత్తసంఘాలు స్థాపించబడుతుండగా నాయకులు కొరత ఏర్పడింది. కొంత మంది స్థానిక సంఘాల నుండి నియమించబడ్డారు. చాలా మట్టుకు విదేశీ మిషనరీలే నడిపించారు. మిషనరీలు పాఠశాలలను, వైద్యశాలలను, అనాధ ఆశ్రమాలను, కుష్టు కేంద్రాలను ఏర్పాటు చేశాయి. బైబిలును స్థానిక భాషలోకి అనువదించి ముద్రించారు. విదేశీ ద్రవ్యంతో కాక స్థానిక వనరులతో స్వయం పోషక సంఘాలతో ఎదగాలని ప్రయత్నం చేశారు గాని విజయవంతం కాలేదు. నేటికి విదేశీ సహాయంతోనే భారతదేశంలో పరిచర్య కొనసాగించబడుతుంది.

ప్రజల భౌతిక మరియు ఆధ్యాత్మిక అవసరాలను తీర్చుటకు భారతదేశానికి పటిష్ఠమైన, ఆరోగ్యవంతమైన, ఎదిగే సంఘాలు అవసరం ఉంది. భారత దేశంలో ఉన్న అన్ని వర్ణాల వారికి సువార్తను అందించాల్సిన అవసరం ఉంది. స్వీయ నాయకత్వం, స్వయం పోషకం చేసుకునే ప్రతిష్టమైన సంఘాలు భారతదేశానికి అవసరం. భారతదేశాలలో ఉన్న సంస్కృతులకు తగినట్లుగా సువార్తను అందించాలి. విదేశీ వ్యూహాలు ఇక్కడ పనిచేయవు. భారతీయ సంఘాన్ని, దేవుడు కోరుకున్నట్లు మార్చుతాడు. దేవుడు సహాయం చేస్తాడు. అంతియొకయలాంటి సంఘం భారతదేశానికి అవసరం ఉంది. ఆ దిశలో భారతదేశంలో ఉన్న సంఘం నడవాలని, అందుకు ఈ గ్రంథం సహాయపడాలని నా ప్రార్థన.

## అనుబంధం - 2

## రక్షణ

అందరికి రక్షణ కావాలి, అది కేవలము కృపచేత యేసు ద్వారానే లభిస్తుంది (యోహా 14:6), (ఎఫెసీ 2:8-9).

**రక్షణ అవసరత:** అందరూ పాపం చేసి దేవుని మహిమను పొందలేకపోవుచున్నాము కనుక అందరికి రక్షణ కావాలి (రోమా 3:23) దేవుడు పరిశుద్ధుడు, పరిపూర్ణుడు కనుక పాపాన్ని తన సన్నిధిలో నిలువనీయడు. అయితే పాపి తనతో సహవాసం చేయాలని ఇష్టపడుచున్నాడు. అందునిమిత్తమే దేవుడు మానవుని చేశాడు. మానవాళి పాపాన్ని శుద్ధి చేయుటకు, పాపం విషయంలో దేవుని ఉగ్రతను మన పక్షాన అనుభవించుటకు ఆయనే భూమ్మీదికి వచ్చెను, సిలువలో చనిపోవుటకు, లోకపాపముల దోషాన్ని తన మీద మోసికొనుటకు వచ్చెను. నరకంలో నిత్యత్వం గడుపుట పాపం వలన మానవునికి సంక్రమించిన పర్యవసానం.  దానిని యేసు మన స్థానంలో అనుభవించాడు. ఆయన మానవుడు కనుక ఆయన మన ప్రతినిధిగా ఉండగలడు. ఆయన పాపరహితుడు గనుక, తన పాపముల నిమిత్తం చనిపోవలసిన అవసరం ఆయనకు లేదు గనుక మన పక్షాన చనిపోయాడు. ఆయన దేవుడు గనుక నరకాన్ని ఒకసారి అనుభవించి, శ్రమను భరించే సామాన్యులు ఆయన నుండి రక్షణ కేవలం ఆయన సమకూర్చినదే దానికి మనవంతుగా మనము ఇంకేమి కలపాల్సిన అవసరం లేదు.

**రక్షణ సమకూర్పు:** దేవుడే రక్షణను సమకూర్చాడు. మనం చేయవలసింది ఉ చితంగా పొందడమే ఎఫెసీ 2:8-9, "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు కనుక ఎవడను అతిశయపడవీలులేదు.

యోహా 19:30 "యేసు ఆ చిరకను పుచ్చుకొని - సమప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను" సమాప్తమాయెను అనేమాటకు గ్రీకు భాషలో అర్థం - మొత్తం చెల్లించబడింది. యేసు మన పాపం నిమిత్తం చంపబడలేదు; గాని ఆయన శ్రమపొంది మొత్తం వెల చెల్లించాడు. ఎప్పుడైతే మొత్తం చెల్లించబడిందో ఆయన జీవిత లక్ష్యం నెరవేరింది, ఆయన స్వచ్ఛందంగా

చనిపోయాడు. ఎందుకంటే శ్రమ పడుటకు అవసరం లేదు, మొత్తం చెల్లించాడు కనుక.

**రక్షణ స్వీకరణ:** రక్షణను విశ్వాసము ద్వారా స్వీకరించబడు తుంది. రోమా 3:28, కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్యాసము వలననే మనుష్యులు నీతి మంతులుగా తీర్చబడుచున్నారని ఎంచుచున్నాము.

యోహా 3:16 –"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అని చెప్పబడింది. "ద్వారం ఎదుట యేసు" అనే పేయింట్‌లో పేంటర్ తలుపుకు గడి పెట్టడం మరిచిపోయాడు. కారణం తలుపు మానవ హృదయానికి గుర్తు, తలుపుకు గడి లోపల ఉంది. యేసు తలుపు ఎదుట ఉండి తడుతూ ఉన్నాడు, అయితే లోపల నుండి నీవు తెరవకపోతే ఆయన నీలోకి రాడు.

**రక్షణ తిరస్కారం :** యేసు మాత్రమే దేవుని చేరే ఏకైక మార్గం (యోహా 14:6) దేవుని ఉచిత వరమైన రక్షణను తిరస్కరించడం అంటే, నరకంలో నిత్య శిక్షకు గురి కావలిసిందే. కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్య జీవము గలవాడు కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును" (యోహా 3:36) .

**రక్షణ :** భూత, భవిష్యత్, వర్తమాన కాలము రక్షణ పొందిన వెంటనే పాప అపరాథములు రుణవిముక్తి చేయబడినవి (2తి 1:9; అ.కా 16:31) ఇక వాటికి సబంధించి నీవు భాద్యుడవుకావు దాని రుసుము పూర్తిగా చెల్లించబడింది (రోమా 8:1). రక్షింపబడిన తరువాత చేసిన పాపం విషయంలో కూడా సిలువలో చెల్లించబడింది. అయితే దానిని ఒప్పుకోవాలి (1 యోహా 1:9) అప్పుడు ఆ పాపం నీలోనుండి తొలగించబడును. ఒప్పుకొకపోతే నీవు రక్షణను పొగొట్టుకొలేవు గాని దేవునితో అన్యోన్యతను, సహవాసాన్ని పోగొట్టుకుంటావు. భార్య భర్తల మధ్య పాపం వారి వివాహాన్ని రద్దుచేయదు గాని వారిద్దరి మధ్య అన్యోన్యత, సంబంధ బాంధవ్యపు అనురాగం ఉండదు.

రక్షణ పాపానికి సంబంధించిన అపరాధ రుసుమును పూర్తిగా తొలగించును గాని పాప శక్తిని తొలగించదు (ఫిలి 2:12–13; రోమా 8:13). క్రైస్తవులలో ఇంకా పాప స్వభావం ఉంటుంది, అవిశ్వాసంవల్లే పాపం చేసే సామార్థ్యం కూడా ఉంటుంది. లోతు ఇందుకు మంచి ఉదాహరణ (ఆది 13:12, 19:29–38, 2:7) మనం పాపం చేయగలం గాని పాపం చేయాల్సిన అవసరం లేదు. పాపపు శక్తి బలంగా ఉన్నప్పటికీ మనం దానిని నిరోధించగలం. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మనం పాపం చేయాల్సిన పని ఇక లేదు పాపపు శక్తి నుండి విడుదల పొందాము గాని పాపపు ఉనికి నుండి పొందలేదు.

భవిష్యత్‌లో మనం పరలోకంలో ఉన్నప్పుడు పాపపు ఉనికి నుండి కూడ మనం దూరమౌతము మనలో ఉండే పాప స్వభావం మారును (రోమా 13:11, తీతు 2:12–13) ఎవరైతే దేవుని ఉచిత రక్షణను అంగీకరించారో వారందరికి ఇది నిశ్చయంగా జరుగును.

**రక్షణ భద్రత:** రక్షణ పోగొట్టుకోలేము లేదా తిరిగి వాపసు ఇవ్వలేము. ఒక్కసారి ఒక వ్యక్తి దేవుని కుటుంబంలో జన్మించాక, అతడు పుట్టకుండ ఉండలేడు. ఏది ఏమైనా అతడు ఆ కుటుంబ సభ్యుడే. మన రక్షణ మన మీద ఆధారపడి ఉండదు. దేవుని విశ్వసనీయత మీద ఆధారపడి ఉంటుంది (2 తిమోతి), ఆయన సంరక్షణ మీద (మత్త 12:20, కీర్త 37: 24) మార్పుచెందని ఆయన గుణం మీద (యోహాను 10:28–29, లూకా 8:37–38), క్షమాపణమీద (రోమా 4:6–8) ఆధారపడి ఉంటుంది.

## అనుబంధము -3
## సంఘము

చక్రవర్తి డైయోక్లేషియన్ ఒక స్తంభాన్ని పాతించి దానిమీద ఈ విధంగా వ్రాయించాడు –" భూమి మీద నుండి క్రైస్తవుడు అనే మాట పూర్తిగా లేకుండా చేయాలి" అని వ్రాయించాడు. ఈనాడు ఆ శిలాఫలకాని చూస్తే నివ్వెరపోవుట ఖాయం. మరో రోమా నాయకుడు ఒక శవపేటికను ఏర్పాటూ చేసి తన అనుచరులను చంపుట ద్వారా గలిలయుని సమాధి చేయాలనుకున్నాడు. ప్రభువును శవపేటికలో పెట్టలేనని త్వరలోనే ఆ వ్యక్తి తెలుసుకున్నాడు. చివరికి తన హృదయాన్ని ప్రభువుకు సమర్పించుకున్నాడు క్రీస్తు శరీరమైన సంఘము, దాని సజీవమైన శిరస్సైన ప్రభువైన యేసును మర్త్యమైన మానవుడు దాడిచేసి నాశనం చేయలేదు.


సంఘచరిత్రను ఒక చిత్రము ద్వారా తెలియజేయవచ్చును. వాల్డెన్షియన్స్ ఒక చిత్రంలో ఒక దాగలి చుట్టూ విరిగిపోయి పడివున్న సుత్తెలు, ఈ చిత్రం వెనుక ఈ మాటలు వ్రాయబడినవి –"ఒకటే మేకు, అనేకమైన సుత్తెలు వ్యవస్తీకృతమైన మతం విఫలం కావొచ్చును గాని తిరిగి జన్మించిన విశ్వాసులలో కూడిన సజీవమైన జాతి నిరంతరం నిలుచును" నిత్యత్వంలో తనతో నిత్యం నివాసం చేయుటకు దేవుడు తన నామార్థం ప్రజలను పిలుస్తున్నాడు. అలాగున పిలువబడిన వారి గుంపే "సంఘము" ఈ సంఘాన్ని పాతాళము ధ్వంసం చేయలేదు (మత్త 16:18).

**సార్వత్రిక సంఘము:** గ్రీకు భాషలో 'ఎక్లేషియా" అనే పదం సంఘానికి వాడబడింది ఆపదానికి అర్థం – "పిలువబడిన వారి గుంపు" స్థానికంగా సమావేశమైన వారి గుంపు. ఇది క్రీస్తు వధువు, ప్రాథమికంగా అన్ని దేశాలకు చెందినవారు, అన్ని వయస్సుల వారు, అన్ని వర్గాల వారినుండి తిరిగి జన్మించిన అనుభవం గలవారితో మార్చబడిన గుంపు – పునరుత్థానం నుండి ఎత్తబడె వరకు

ఆ సమయానికి ముందు మరియు తరువాత యేసును అంగీకరించినవారు విమోచించబడిన ఇశ్రాయేలు గుంపుకు చెందిన వారే గాని క్రీస్తు శరీరంలో

భాగం కాదు. దేవుని సంకల్పము, కార్యక్రమంలో సంఘానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆయన శిరస్సు మనము శరీరము. ఆయన వరుడు, మనము వధువు మన దేవుని విశిష్ఠ జనాంగము, ఇశ్రాయేలీయులలో మనం భాగస్థులం కాదు, అలాగే వారి స్థానాన్ని అక్రమించిన వారము కాదు. సంఘము అంటే భవనము కాదు, సంఘశాఖ కాదు లేదా స్థానిక ప్రజల గుంపు కాదు గాని సంఘ కాలము రక్షింపబడినవారి గుంపు.

**స్థానిక సంఘము:** అయినా, బైబిలు స్థానిక సంఘాన్ని గురించి చెబుతుంది. (సభ, కూడిక) సార్వత్రిక సంఘములో పాటు సార్వత్రిక సంఘంలో స్థానిక సంఘాలు భాగమే అవసరమైన దానికంటే ఎక్కువగా అనేక లాభాలు, వర్గాలు సంఘంలో ఉన్నప్పటికి వ్యక్తిగత అవసరము నేపధ్యాలను దృష్టిలో ఉంచారు. ప్రజల ఆశలు, ఆశయాలను తీర్చుటకు వైవిద్య భరిత స్థానిక సంఘాల అవసరత ఉంది.




"సంఘం పరిశుద్ధులను ప్రదర్శించే షోకేసు కాదు; పాపుల కొర్లకైన అసుపత్రి" అని ఒకాయన చెప్పాడు. సంఘము కేవలం ఎంపిక చేసుకున్న కొందరిని రక్షించే ఓడకాదు లేదా పరలోకానికి చేరవేసే వాయునౌక కాదు. లేదా కొందరికే ఆహ్వానం పలికే సామాజిక క్లబ్ కాదు. పాపంచే నశించే వారిని దేవుని యొద్దకు చేరవేసే జీవన ఓడ. ఒక్కొక్కరికి ప్రేమను, సేవలను అదించే కుటుంబము,

భూమి మీద యేసు క్రీస్తు ప్రతినిధి, ఆయన శరీరము. ఆయన ఆత్మను ప్రతి బింబింపచేస్తూ, ఆయన చిత్తంచే నియంత్రించబడేది. స్థానిక సంఘం యొక్క ఉద్ధేశాలు రెండంతలు; సర్వలోకానికి వెళ్ళి అందరితో రక్షణ ప్రణాళికను పంచుకోవడం; నశించి పోతున్న లోకానికి సువార్తను అందించుట. ఇంకో రకంగా చెప్పాలంటే, ఒక బిక్షగాడు ఇంకొక బిక్షగాడికి రొట్టె ఎక్కడ దొరకుతుందో చెప్పుట.

సంఘము సభ్యుల అవసరాలను తీర్చుటకే ఉంది. ఒకరి అవసరాలను ఇంకొకరు తీర్చుకోవాలి ఇది ఆరోగ్యకరమైన సంఘ స్థితి. సంఘంలో భోధించుట (దేవుడు మనవునిలో మాట్లడుట), ఆరాధన ( మానవుడు దేవునితో సంభాషించుట) మరియు సహవాసము (మానవుడు తోటి మానవునితో సంభాషించుట జరగాలి (అకా. 2:42) ఈ మూడు ఉండాలి.

ప్రతివ్యక్తి రక్షింపబడిన వెంటనే తోటి వ్యక్తికి తనకున్న వ్యపారంలలలో సేవ చేయాలి. ప్రోత్సహించాలి. సహాయపడాలి. క్రీస్తు శరీరము కట్టాలి (1 కోరింథి 12:14) యేసు క్రీస్తు పరలోకానికి ఆరోహణము అయ్యాక, సంఘము దేవుని కొరకు పనిచేయుటకు జ్ఞానమును, శక్తిని, బలమును, వరాలను, నడిపింపును, కృపను ఇచ్చుటకు పరిశుద్ధాత్మను పంపించాడు. సంఘం పనిచేయాల్సింది ఈ విధంగా, లోకంలో సంఘంలో మన మందరం దేవుడిచ్చిన పనిని చేయుటకు సన్నద్ధులగుటకు ఒకరి అవసరాలను ఒకరు తీర్చుకునేలా పరిశుద్ధాత్మడు మనకు సహాయం చేస్తాడు.

సంఘ పరిపాలన విధానాన్ని గురించి బైబిలు కచ్చితంగా అజ్ఞాపించలేదు. ఆధ్యాత్మిక నాయకులు (పెద్దలు / కాపరులు బిషప్‌లు) భౌతిక నాయకులు (పరిచారకులు) ఉన్నారు. వీరు సంఘ పరిపాలన బాధ్యతలను పంచుకుంటారు. వారు వివిధ బాధ్యతలను నెరవేర్చుటలో బిషప్ అనేక సంఘాలకు పెద్దగా వ్యవహారించడం లేదా స్థానిక సంఘంలో ఒక వ్యక్తికి అధికారం కలిగి ఉండడం లేదా ఈ రెండు విధానాల ద్వారా పరిపాలన జరిగించాలా అనేది మనకు తెలియదు. అన్ని రకాల సంఘపరిపాలన విధనాలను గురించి చరిత్ర నమోదు చేసింది. కచ్చితంగా ఇదే విధానాన్ని పాటించాలని లేదు. ఆధ్యాత్మిక, భౌతిక

అవసరాలను మాత్రం తీర్చాలి అంతే.

**నేడు క్రైస్తవ సంఘము:** నేడు క్రైస్తవ సంఘము ముఖ్యంగా మూడు గ్రూపులుగా విభజించబడింది. సనాతన, రోమన్ కెథోలిక్, ప్రొటెస్టెంట్. ప్రొటెస్టెంట్ సంఘం అనేక శాఖలుగా విడిపోయింది. ఈ శాఖలు దైవజ్ఞాన నమ్మకాల మీద ఆధారపడి ఏర్పడినవి (కాల్విన్, ఆర్మీనియన్, లిబరల్, కన్సర్వేటీవ్ మున్నగున్నవి. కొన్ని సంఘాల చారిత్రక సాంస్కృతిక నేపథ్యాన్ని బట్టి ఏర్పడినవి (లూథరన్, ప్రెస్‌బెటేరియన్, ఆనాబాప్టిస్టులు); స్థలమును బట్టి – దేశము, భాష, మున్నగు విషయాల మీద ఆధారపడి ఏర్పడినవి. అయితే అన్ని శాఖలవారు యేసును రక్షకునిగా అంగీకరించిన వారే దేవుని అసలైన సంఘము, ఆయన శరీరము, వధువు గుంపులో చేరిన వారైతే నిత్యత్వంలో ఆయనతోపాటు ఏలుతారు, పరిపాలన చేస్తారు.

# అనుబంధం - 4
## బర్నబా, క్లుప్త సారాంశము

యోసేపు అని పిలువబడే బర్నబా ఒక లేవీయుడు, మార్క్ మేనమామ (కొలో 4:10) బంధువు (అ.కా. 4:36) కుప్ర అతని నివాసము, సంపన్నమైన కుటుంబం నుండి వచ్చాడు (అ.కా. 4:36). కుప్రలో పౌలుతో పాటు చదువుకొని ఉండవచ్చును. ఇద్దరూ బాగా చదువుకున్నవారే. యూదా బాలురంతా, సంపన్నులైనా సరే ఏదో ఒక వృత్తిలో నైపుణ్యము పొంది ఉండాలి. అందును బట్టి బర్నబా కూడా ఒక వృత్తిని నేర్చుకొని ఉంటాడు.

ఎప్పుడు బర్నబా యేసు శిష్యుడయ్యేనో తెలియదు. అయితే యేసు పరిచర్య చేయుకాలంలోనే ఆయనను వెంబడిచిన వారిలో బర్నబా ఒకడు. బహుశ 70 మందిలో ఒకడైయుంటాడు (లూకా. 10:1). ఆఖరు రాత్రి భోజనానికి మార్కు ఇంటిని వాడుకోవచ్చునని సూచించిన వ్యక్తి బహుశ బర్నబాయే అయిఉంటాడు. బార్నబా ఇతరులను ప్రోత్సహించుటలో ముందుండువాడు. అతనికి తల్లిదండ్రులు పెట్టిన పేరు 'యోసేపు' గాని ముద్దుపేరు "బర్నబా" ; అనగా " ప్రోత్సహాక పుత్రుడు". ప్రోత్సహించడం ఆయన గుణలక్షణం (అ.కా. 4:36). ప్రజలు అతన్ని నమ్మారు. తన చుట్టూ ఉన్న వారికి శాంతిని సమాధానాన్ని ఆదరణను కల్గించేవాడు. యెరూషలేములో ఉన్న పేద క్రైస్తవులకు సహాయార్థం త్యాగపూరితంగా ఇచ్చి ప్రేమగల దారాళపుదాతగా పేరుగాంచాడు (అ.కా. 4:37, 1 కొరి 9:6). బర్నబా పౌలును ఎరిగి, అతని మీద నమ్మకం ఉంచెను. సంఘాన్ని హింసించి విశ్వాసులకు ఇబ్బంది కలగజేసినవాడు సౌలు. పౌలుగా మారాక బర్నబా సౌలును యెరూషలేములో ఉన్న క్రైస్తవులకు పరిచయం చేయుటకు ఇష్టపడెను (అ.కా 9:26-31).అంతియొకయ సంఘంలో ఏమి జరుగుచున్నదో తెలుసుకొని వచ్చుటకు యెరూషలేములో సంఘుస్తులు బర్నబాను పంపించారు (అ.కా. 11:23 - 24). తరువాత తార్సీస్‌కు వెళ్ళి పౌలును కనుగొని, అంతియొకయకు తోడుకొని వచ్చెను (అ.కా. 11:23). రాబోయే కరవును గురించి అంతియొకయ సంఘం వారు విన్నప్పుడు, యెరూషలేములో ఉన్నపేద క్రైస్తవులకు డబ్బును పోగుచేసిరి. ఆ సొమ్మును వారికి బర్నబా, పౌలు వెళ్ళి అందించారు.

మొదటి మిషనరీ ప్రయాణంలో బర్నాబా, పౌలు కలిసి పరిచర్యచేశారు (అ.కా. 13:1-3). విశ్వాసంలో పౌలుకు ప్రాధాన్యత నిచ్చెను. నాయకత్వం వహించడం లేదా వెంబడించడం చాలా అరుదైన లక్షణం. అయితే బర్నాబా నడిపంచాడు. మరియు వెంబడించాడు. సంఘాలను స్థాపించుచు మొదటి మిషనరీ ప్రయాణం అనంతరం వారు తిరిగి అంతియొకయకు వచ్చారు. తరువాత వారు అన్యుల రక్షణ పొందుట విషయమై చర్చించుటకు యెరూషలేముకు వెళ్ళారు (అ.కా. 15:1-21, గలతీ 2:1-10). అన్యులు యూదులుగా మారకుండానే క్రైస్తవులు కావోచ్చును అని దేవుడు స్పష్టంచేశాడు. తాను స్థాపించి వచ్చిన సంఘాలు ఎలాగున్నవో తెలుసుకొనుటకు, వారికి సహాయపడుటకు మరోసారి దర్శించాలని పౌలు కోరుకున్నాడు. మొదటి మిషనరీ ప్రయాణంలో మార్క్ వారిని విడిచి తిరిగి వచ్చాడు గనుక, రెండవ ప్రయాణంలో అతని తీసికొనిపోవుటకు ఇష్టపడలేదు. అయితే బర్నబా మార్కుకు మరోక అవకాశం ఇచ్చిచూద్దం అని పట్టుపట్టాడు. పౌలు మరియు బర్నబాల మధ్య మార్కు విషయమై విభేదం కలిగి ఇద్దరు చేరో దారిన విడిపోయారు (అ.కా. 15:36-41). పౌలు తన ప్రయాణాన్ని కొనసాగించాడు. లూకా ప్రయాణ వివరాలను నమోదు చేశాడు. బర్నబా మార్కును వెంటబెట్టుకొని కుప్రకు వెళ్ళి అక్కడ సువార్తను ప్రకటిస్తూ సంఘాలను స్థాపించారు. తరువాత పౌలు మార్కును గురించి వ్రాస్తూ తిమోతితో అతని వెంటబెట్టుకొని రమ్మని అంటాడు. మార్కు తనకు ఎంతో ప్రయోజకుడని చెప్పెను (2 తిమో 4:11).

బర్నబా పరిచర్య మొత్తం కుప్రులోనే జరిగిందనిపిస్తుంది. పౌలు రోమాలో పరిచర్యచేశాక బర్నబా దానిని కొనసాగించాడని చరిత్ర చెబుతుంది. హెబ్రీ పత్రికను బర్నబా యే వ్రాశాడని కొంతమంది భావిస్తున్నారు. అయితే కచ్చితంగా ఎవరికి తెలియదు. సాంప్రదాయం ప్రకారం, కుప్రులో బర్నబా యూదులచే చంపబడెను.

# అనుబంధం - 5
# ధర్మశాస్త్రము - కృప

ఒకరోజున ఒక వ్యక్తి సామానులను భద్రపరిచే భవంతిని అమ్మకానికి పెట్టాడు చాలాకాలంగా ఆ భవనం ఖాళీగా ఉంది, మరమ్మత్తులు చేయాల్సి ఉంది. కీటికీలు దుండగులచే ద్వంసం చేయబడ్డాయి కొనుగోలు దారులు వీటన్నింటిని చూసి వెనక్కితగ్గినప్పుడు, యజమాని వారికి బరోసా నిస్తూ ద్వంసమైపోయిన కిటికీలను, తలుపులును, గోడలను చక్కగా మరమ్మత్తు చేసి ఇస్తానని చెప్పాడు. అయితే కోనేవాడు మరమ్మత్తులను గురించి మరచిపోండి, నేను ఈ భవనం స్థానంలో మరో క్రొత్త భవనాన్ని నిర్మించబోతున్నాను, నాకు నీ పాత భవనంకాదు కావసింది, స్థలము కావాలి.

అది దేవుని సందేశం, మన కోసం ? మరమ్మత్తుచేయుట దేవుని ఉద్దేశము కాదు మన స్వంత కృషి, పట్టుదల, క్రమశిక్షణ వలన మనలో మెరుగుదలరాదు, దేవుడు మనలను సమూలంగా నూతన స్పష్టంగా మార్చుతాడు. ఆయనకు కావాలసింది. స్థలము, క్రొత్తగా నిర్మించుటకు అనుమతి ఇంకా కొంత మంది. "సంస్కరణ" చేయుటకు ప్రయత్నిస్తున్నారు గాని దేవుడు మనకు "విమోచనము" ఇస్తానని వాగ్దానం చేస్తున్నాడు, మనం ఆయనకు మన "స్థలాన్ని" (మనలను మనమే సమర్పించుకోవాలి) ఇవ్వాలి. ఆయన "నిర్మాణం" చేపడతాడు.

**రక్షణ కృపచేతనే, ధర్మశాస్త్ర మూలంగా కాదు :** మనం కృప క్రింద ఉన్నామని బైబిలు స్పష్టంచేస్తుంది. మనం రక్షణను సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రం క్రిందలేము. యోహా 1:17 ధర్మశాస్త్రము మోషేద్వారా అనుగ్రహింపబడెను, కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను. "మీరు కృపకేగాని ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు". "అట్లయిన యెడల కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనగువారము కామని పాపముచేయుదుమా? అదెన్నటికి కూడదు" రోమా 6:15.

రక్షణ మొత్తం దేవుని వలననే కలిగింది. ఎఫెసీ 2:8-9 -" మీరు విశ్వాసము ద్వారా కృపచతనే రక్షింపబడియున్నారు. ఇదిమీ వలన కలిగినది కాదు, దేవుని వరమే అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు."

ఒక సువార్త కూడికలో ఒక యౌవనస్థుడు ముందుకొచ్చి – “రక్షణ పొందుటకు నేనేమి చేయవలెనని” అసక్తిలో అడిగాడు. విమోచించబడుటకు తగిన అర్హతను తాను అనుసరిస్తున్న జీవన విధానం వలన పొందాననే ధీమాతో ఈ ప్రశ్నను అడిగాడు. అందుకు క్రైస్తవ పనివాడు – “నీవు చాలా ఆలస్యంగా వచ్చావు” అన్నాడు. “ఓ... అలాగు అనకండి”! నాకు నిజంగా రక్షణ అవసరం ఉంది; రక్షింపబడుటకు ఏదైనా చేస్తాను, దానిని పొందుటకు ఎక్కడికైనా వెళ్తాను” అని బ్రతిమిలాడాడు. మరలా ఆ క్రైస్తవ సేవకుడు– ‘చాలా ఆలస్యంగా నీవు వచ్చావు’ నేనేమి చేయలేను అన్నాడు. ఎందుకంటె నీ రక్షణ కొన్ని వందల సంవత్సరాల క్రితమే పూర్తిచేయబడింది కల్వరిలో, అది సంపూర్ణంగా నేరవేర్చబడిన కార్యం, నీవు చేయవలసిందల్లా విశ్వాసంతో అంగీకరించడమే. ఆయన చేసిన దానిని బట్టి రక్షణ ఉచితంగా నీకందించబడుతుంది. గొప్ప రుణము చెల్లించబడింది, రక్షకుని చూసి దేవుని కృపమీద ఆధారపడిన ఆ యౌవనస్థుని హృదయానికి సమాధానం కల్గింది.

యేసు సిలువ మీద రక్షణకాలం పూర్తి చేశాడు. దానికి మనము కలపాల్సిందేమి లేదు. యోహా 19:30 – “యేసు ఆ చిరికపుచ్చుకొని – సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను.” హెబ్రి 1:3, ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్త్వం యొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయమై శుద్ధీకరణ తానే చేసి, దేవదూతల కంటె ఎంత శ్రేష్టమైన నామమును పొందెనో వారికంటె అంత శ్రేష్టుడై ఉన్నత లోకముందు మహామహుడగు దేవుని కుడి పార్శ్యమున కూర్చుండెను.”

రక్షణ విశ్వాసము ద్వారా పొందుకుంటాం. రోమా 3:28 – “కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని చెప్పుచున్నాము.”

యోహా 3:16 – “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుడిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.”

సువార్తను వివరించాక, విన్నవారు "రక్షణకు అర్హుడనగుటకు నేనేమి చేయవలెను? అని అడుగుతారు. అది ఎంతో తేలిక. ఏ యోగ్యతలేని పాపులకు దేవుడు అనర్హులకు ఇచ్చే కృపను తిరస్కరించడం మానవ సహజం. రక్షణను ఉ చిత వరంగా అనుగ్రహించబడును. దేవుని యందు నమ్మకం ఉంచడం అనేకులకు కష్టమనిపిస్తుంది.

క్రైస్తవ జీవితం విశ్వాసం చేతనే, ధర్మశాస్త్రమును బట్టి కాదు – దురదృష్టవశాత్తు కృపచేత రక్షణ పొందుటకు యేసు చెంతకు వచ్చిన వ్యక్తులు క్రైస్తవ జీవితాన్ని ధర్మశాస్త్రమును బట్టి జీవించుటకు ప్రయత్నిస్తుంటారు. ధర్మశాస్త్రము క్రిందికి తమ్ముతామే తెచ్చుకుంటారు. భయం, దోషం, గర్వం లాంటివి ప్రేరకాలు, దేవుని నుండి పోందుటకు ఏదైనా చేయాలి అని తాపత్రయం పడుతూ ఉంటారు. ఈ విధంగా దేవుని సేవించడం, దేవుని కొరకు జీవించడం సరైన విధానం కాదు. మనం క్రైస్తవ జీవితంలోకి ప్రవేశించిన విధంగానే – కృపచేత ఆ విధానంలో జీవిస్తాము. గలతీ 3:1–3–" ఓ... అవివేకులైన గలతీయులారా, మిమ్ములను ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడినవాడైనట్టుగా యేసుక్రీస్తు మా కన్నుల ఎదుట ప్రదర్శింపబడెను గదా! ఇది మాత్రమే మీ వలన తెలసికొనగోరుచున్నాను. ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల వలన ఆత్మను పొందితిరా లేక విశ్వాసముతో వినుట వలన పొందినారా? మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మాను సారముగా ఆరంభించి, ఇప్పుడు శరీరాను సారముగా పరిపూర్ణులగుదురా?"

ఒక వ్యక్తి భార్య చనిపోయి ఒక పని మనిషిని సహాయార్థం పెట్టుకున్నాడు. ప్రతిరోజు ఉదయం ఆ పనిమనిషి ఏఏ పనులు చేయాలో ఒక చిట్టిమీద వ్రాసి పెట్టేవాడు – బట్టలు ఉతకడం, ఆహారం సిద్ధపరచడం, ఇస్త్రీ చేయడం లాంటివి. ఆ చిట్టిలో వ్రాసిన ప్రకారం ఆమె చేసి పెట్టేది. వారాంతంలో ఆమెకు జీతం ఇచ్చేవాడు. కొంతకాలానికి వారిద్దరు స్నేహితులయ్యారు, ప్రేమలో పడ్డారు. పెండ్లిచేసుకున్నారు. తరువాత ఆమె గ్రహించినదేమిటంటే ఇంతకు ముందులాగే పనులు చేసుకుంటూ పోతుంది. తేడా ఏమిటంటే చిట్టిమీద వ్రాసిపెట్టాల్సిన అవసరం లేదు. వారం వారం జీతం పుచ్చుకోవడం లేదు. అప్పుడు చేసినట్లే ఇప్పుడు చేస్తుంది. అయితే ఉన్నతమైన ప్రేరణ – ప్రేమ పూర్వకంగా చేస్తుంది.

స్వంత మనుష్యులకు సేవ చేస్తున్నాను అనే భావనతో చేస్తుంది.

దేవుడు కూడా మనం ఆ విధంగా ఆయనను సేవించాలని, విధేయత చూపాలని కోరుతున్నాడు. తిరస్కరించబడతామేమో అనే భయంతో కాక ప్రేమతో ఆయనకు విధేయులై ఉండాలి. దోషభావంతో ఆయనకోసం జీవించకూడదని కోరుతున్నాడు. ఆయన దీవెనలను పొందుటకు ప్రయాసపడకూడదు. ఆయన ఉచితంగా ప్రేమిస్తున్నాడు. మనం కూడ స్వచ్ఛందంగా ఆయన కృపకు తగినట్టుగా స్పందించాలి.

యోహా 4:19 –"ఆయనే మనలను మొదట ప్రేమించాడు గనుక మనం ఆయనను ప్రేమిస్తున్నాము." అది చెప్పుకోదగినది కాదు. మన కోరికలను అనుసరించి నడుచుకోవాలని మనం మన బిడ్డలనుండి కోరుతాము, భయంతో దోషభయంతోగాక ప్రేమతో చేయాలని కోరుతాము. మన పరలోక తండ్రికూడా మన నుండి ఆశించేది ఇదే.

రక్షణ కృపచేతనే, క్రైస్తవ జీవితం కూడా కృపచేతనే. ఏదో ఒకటి చేయాలని హడావుడి చేయడం గర్వంతో వ్యవహరించడం. ఉచితంగా ఇవ్వబడే రక్షణను స్వీకరించకుండ చేసేది గర్వమే (రక్షణ మనకు ఉచితమే అయితే ఎంతో ఖరీదైనది. సిలువ ఎంత ఖరీదైనదో మనకు చూపిస్తుంది. అది కృపచేతనే రక్షణ. కృప నిజంగా అద్భుతమే. అద్భుతమైన కృప !

"ప్రయత్నించి చూడు, నీవు ఇష్టపడతావు" నానుడి.

## అనుబంధం - 6
## పౌలు జీవితం (అంతియొకయ కంటె ముందు)

పౌలు సంఘాన్ని వ్యతిరేకించినా, మద్దతు తెలిపిన నూటికి నూరుపాళ్ళు చేశాడు. సగం సగం చేయడం పౌలు వలన కాలేదు.

**పూర్వీకులు:** 'పౌలు' లాటిన్ (రోమన్) పేరు. 'సౌలు' (యూదా మతానికి చెందిన) పేరు ఇంటి దగ్గర పిలిచేవారు. వీరి ముత్తాత బెన్యామీను గోత్రానికి చెందినవాడు, గలీలయను విడిచి తార్సీసుకు వలసవెళ్ళెను.

**స్వంత పట్టణము:** లక్షల జనాభాగల స్వయం పాలిత రాష్ట్రం, తార్సీసు. సుసంపన్నమైన పట్టణం. విద్యా, ఆర్థిక రంగాలలో పేరుగాంచినది. యూదుల ఎదుగుదలకు ప్రతికూలమైన లోకసంబంధమైన పట్టణము.

**తల్లిదండ్రులు:** పౌలు తండ్రిగారు పరిసయుడు, ధనవంతుడు, డేరాలను తయారుచేసేవాడు. టార్సీస్‌కు చెందిన రోమా పౌరుడు. ఆ కాలంలో రోమా పౌరునిగా ఉండడం గొప్ప ఆధిక్యత. పౌలు తల్లిగారిని గురించి అంతగా తెలియదు. బహుశా ఆమె పౌలు చెల్లెలు పుట్టగానే చనిపోయి ఉంటుంది. యెరూషలేములో బంధువుల ఇంట్లో ఆ అమ్మాయి పెరిగి ఉంటుంది.

**విద్యా :** ఇంటి యొద్దనే చదువుకున్నాడు సమాజ మందిరాలలో హెబ్రీ భాషను నేర్చుకున్నాడు. 13వ యేట యూదుల చరిత్రను ప్రవక్తల పద్యకావ్యాలను, రచనలను చదివేసి ఉంటాడు. గొప్ప మేథస్సు, జ్ఞాపకశక్తి కలిగినవాడు పౌలు.

**భాష :** బహుభాష కోవిదుడు, చిన్నప్పటి నుండే గ్రీకు భాషవచ్చు, ఆ కాలంలో గ్రీకే ముఖ్యభాష. యూదులు ఇండ్లలో అరామిక్ భాషను వాడే వారు. బైబిలును చదువుటకు యూదులు హెబ్రీ భాషను నేర్చుకొనేవారు. లాటిన్ భాష మీద కూడా పట్టు సాధించాడు.

**వృత్తి:** డేరాలను కుట్టడం దీనమైన వృత్తి అయితే ప్రతి బాలుడు ఏదో ఒక వృత్తిని నేర్చుకొని, పనిచేయడం అంటే ఏమిటో తెలిసి ఉండాలి అని యూదుల నమ్మకం. ఆ కాలంలో డేరాలను వ్యాపారస్తులు, సంచార జాతుల వారు సైన్యంలో ఎక్కువగా వాడేవారు. పౌలు డేరాలు కుడుతూ ఎంతో ఎక్కువగా కష్టపడి

ఉంటాడు. ఒక వైపున డేరాలను కుడుతూనే మెదడుకు పదునుపెట్టే ఆలోచనలను చేసేవాడు. బహుశా అతడు మనస్సు దేవుని మీద, యూదుల వ్యాసాల మీద పెట్టి ఉంటాడు.

**విశ్వాసము:** తార్సీస్‌లో ఉండడం అంటే అంత సౌకర్యంగా ఉండేది కాదు పౌలుకు. బయలు దేవతరాధన, అనైతికత, నిజదేవుని అనుచరులను హింసించడం చూసి తన పితరుల భూభాగం వైపు దృష్టి మళ్ళింది.

**కుటుంబ జీవనం:** దేవుని పట్ల భయభక్తులుగల కుటుంబం, నిష్ఠగల సాంప్రదాయ విలువల పాటింపును నొక్కి చెప్పే కుటుంబ నేపథ్యం

**ఎదుగుదల:** బార్ మిర్జవ్ 13వ ఏట (నిబంధన పుత్రుడు)గా ఎదిగాడు. అప్పుడే బహుశా మొదటిసారి యెరూషలేమును దర్శించి ఉంటాడు. ఆధ్యాత్మిక లేదా వ్యాపార సంబంధాలనిమిత్తం యెరూషలేమును దర్శించే వారితో కలిసి, తన వారు వెళ్ళుచుండగా పౌలు కూడ వారితో కూడా వెళ్ళి ఉంటాడు. మతపరమైన కార్యక్రమంలో పాల్గోనుటకు మాత్రమే కాదు తన సోదరిని చూడడానికి వెళ్ళాడు. అనేక సంవత్సరాల క్రితం యేసు బార్ మిర్జవ్ తర్వాత ఎవరి యొద్దకు వెళ్ళి సమయాన్ని గడిపాడో ఆ రబ్బీ గమాలీయేలు యొద్ద శిక్షణ పొందుటకు పౌలు మరోసారి యెరుషలేమును దర్శించాడు. పౌలు శిక్షణ ఎంతో కఠినంగాను, సుదీర్ఘకాలం నడిచింది. హెబ్రీ లేఖనాలతోపాటు, వివరణ, వ్యాఖ్యానాలను కూడా బాగా చదవాల్సివచ్చింది. మిశ్నా, గెమెర్రా మరియు టర్గం విషయాల్లో దేవుడిచ్చిన మేథాశక్తిని బట్టి కొద్దికాలంలోనే పౌలు అందరిని మించిన ప్రతిభాపాఠవాలను ప్రదర్శించగలిగాడు. అమోఘమైన జ్ఞాపకశక్తి, హేతుబద్ధమైన ఆలోచనాధోరణి ఫలభరితమైన ఊహ, విశ్లేషణాత్మక వివరణ కల్గిఉండెను. ఎందుకనగా తన నుండి ఇతరుల నుండి అతడు ఎంతో ఆశించేవాడు. సన్నిహితులైన స్నేహితులు ఎక్కువగా ఉండేవారు కారు. శిక్షణలో ఉన్న ఇతరులు కేవలం బాహ్యాప్రమాణాల పట్ల శ్రద్ధను కనబరిచేవారు (వేషధారణ) ఇతరులను మెప్పించే ఉద్దేశం కలిగి ఉండేవారు. పౌలు సరైన దానిని సరైన కారణం నిమిత్తం చేయాలనే ఆలోచన కలిగి ఉండెను. బాహ్యంగా పరిపూర్ణత కలిగిఉన్నాడనిపించిన అంతరంగంలో గర్వం, కామం, భౌతికవాదంతో సంఘర్షణ పడేవాడు.

**తార్సీసుకు తిరిగి వచ్చుట :** ముప్పైవయేట పౌలు తార్సీసుకు తిరిగి వచ్చాడు, అక్కడ సమాజమందిరములో నాయకుడైయ్యాడు, డేరాలను కుడుతూ జీవనం కొనసాగిస్తూనే లేఖనాలను భోదించేవాడు. బహుశా డేరాలను కుట్టుపనిలోనే బర్నబాను కలుసుకొని ఉంటాడు.

**భౌతిక రూపం:** మంచి శరీర ధారుడ్యం వల్ల 5 అడుగుల ఎత్తు, విశాలమైన వక్ష స్థలంతో క్రీడాకారుని శరీర సౌష్టం కలిగి ఉండెను. కనుబొమ్మలు కలుసుకొని, ఏపుగా పెరిగిన గడ్డంతో, వంకరతిరిగిన పొడుగాటి ముక్కును కలిగిఉండెను. పౌలు యవ్వన ప్రాయంలోనే జుట్టు తెల్లబడి, బట్టతల ఏర్పడినది. దమస్కు మార్గంలో మారు మనస్సు అనుభవంతో కంటికి సంబంధించి సమస్య ఏర్పడింది. అతని స్నేహితుల ప్రకారం పౌలు వ్యక్తిగత శుభ్రత పట్ల అశ్రద్ధచూపేవాడు శత్రువులు అతని గూర్చి అతన్ని ఎవ్వరూ సమీపించేవారు కాదని చెబుతుండేవారు. అయితే లోకంపై ఆయన చూపిన ప్రభావం ఆయన భౌతిక రూపాన్ని బట్టి కలుగలేదు.

**వివాహము:** పౌలు వ్యక్తిగత జీవితం గురించి అంతగా తెలియకపోయినా ఆయన రచనలనుండి లభించిన సమాచారం, యూదుల చరిత్ర నుండి సేకరించిన వివరాలు మరియు సాంప్రదాయం ప్రకారం,అతడు వివాహం చేసుకున్నాడని, అలాగే ఒక కుమారుడు కూడా పుట్టాడని తెలియవస్తుంది. అయితే అప్పట్లో సాధారణంగా సంభవించే అంటువ్యాధుల వలన భార్య, కుమారుడు చనిపోయారని తెలుస్తుంది. దానితో అతడెంతో కృంగిపోయాడు. క్రి.శ. 33, ఏప్రేల్ 14న సంభవించిన సంఘటనలో అతడు యెరూషలేముకు తిరగిరావలసి వచ్చింది. ఆ రోజున లోకమంతట చీకటి కమ్మింది, మధ్యాహ్నం మూడు గంటలకు భూమికంపించింది, ఇవన్నియు సహజాతీతంగా సంభవించాయి. నజరేతు వాడైన యేసు సిలువ వేయబడడం వలన ఈ సంఘటనలు జరిగాయనే వార్తను విన్నప్పుడు పౌలు కంగుతిన్నాడు. మత ప్రవిష్ఠుడైన యూదునిగా పౌలు ఈ దుర్బోధను అణచివేయుటకు శాయశక్తుల ప్రయత్నించాడు. యేసును మెస్సీయాగా భావించిన వారిమీద ఆగ్రహము ఉక్రోషం పౌలు కృంగిన శూన్యత హృదయంలో నుండి తన్నుకు వచ్చింది. పౌలు నూతన ఉద్యమంను అణచివేయాలని కంకణం కట్టుకున్నాడు.

**హింసించే పౌలు:** కుటుంబ విషయాలు ఎంతో కృంగదీసేవిగా ఉన్నప్పుడు, దానిలో నుండి బయటపడే ఉద్దేశంతో యేసు అనుచరుల మీద విరుచుకుపడ్డాడు పౌలు. యెరూషలేములో దేరాలను కుదుతూ, ఎక్కువ కాలం మతనాయకులతో చర్చిస్తూ కాలం గడిపాడు. యెరూషలేములో ప్రఖ్యాతిగాంచిన పరిసయ్యునిగా మారాడు. నికోదేము, అరిమతయి యోసేపు, స్తెఫను లాంటివారు ఇంతకు ముందు ఎంతో గౌరవనీయులు, ప్రశంసలను అందుకున్నవారే. ఇప్పుడు వారు యేసును అంగీకరించుట వలన శత్రువులుగా వారిని చూడడం మొదలుపెట్టెను. సన్హేద్రిన్ సభలో పౌలు అతి చిన్నవయస్సు గలవాడు అయినా ఇశ్రాయేలులో ప్రభావం చూపగల్గేవాడాయ్యేను. అతని భవిష్యత్త్ మొత్తం అతని ముందే ఉండెను.

**ఆధ్యాత్మిక ఆసక్తి:** వాస్తవానికి పౌలు జీవితం శూన్యంగా ఉంది. ఆయన జీవితం యొక్క అర్థం, ఉద్దేశం నిమిత్తం తహతహలాడుతూ ఉండెను. తన మతాచారాలను బట్టి చూడగా ఏ లోపంలేని వాడు గాని ఏదో ఒక శూన్యత అతనిని వెంటాడుచుండెను. ధర్మశాస్త్రం, సాంప్రదాయలచే పిండి పిప్పిచేయబడుచున్నాననే భావన అతనిలో కలిగెను. అయితే దేవుని వెదకుటకు మరే మార్గం అతనికి కనబడలేదు. నిరాశ నిష్పృహలకు, భయందోనళకు యూదా మతానికి శతృవులుగా భావించే వారి మీదికి మళ్ళించాడు. దేని కోసం తను తాపత్రాయ పడుతున్నాడో అది తమ యొద్ద ఉన్నదని వారి చెప్పుచుండగా మరింత బలంగా వారి మీదికి విరుచుకుపడ్డాడు, వ్యక్తిగతంగా వారికి విరుద్ధంగా పోరాటం మొదలుపెట్టాడు.

కేవలం యేసు మాత్రమే సంతృప్తి పరుస్తాడులోకం అందివ్వగలవన్నిటిని పౌలు పొందుకున్నాడు గాని, మంచి వృత్తి, జీవనోపాదికి లోటు లేని సంతృప్తి కరమైన ఆదాయం మంచి విద్య హెబ్రి, గ్రీకు భాషలో ప్రావీణ్యత దేరాలను కుట్టే వానిగా మంచి పేరును సంపాదించాడు. సన్హెద్రిన్ సభలో సభ్యుడు (70 మందిలో కూడిన సభ, యూదుల మత జీవినాన్ని శాసించే సభ), యవ్వనస్థునిగా మంచి పేరును సంపాదించుకున్నాడు. మతం విషయంలో నిష్టాగరిష్టుడు భాహ్యంగా చూస్తే నిర్దోషి. జీవితంలో ఇక ఏ లోటు లేదనిపిస్తుంది. అయితే అంతరంగంలో శూన్యత ఉంది. ఏదో ఒక దానిని నిమిత్తం వెదకడం కనిపిస్తుంది. సంతృప్తి పరచగల యేసు అతనిలో లేడు.

యేసే తన అవసరాలన్నింటికి సరిపడగలవ్యక్తి అని అనేకసార్లు విన్నాడు. తన ప్రియ స్నేహితుడు స్తెఫను యేసును గురించి అనేకసార్లు చెప్పగా విన్నాడు. స్తెఫను సౌమ్యుడు, పౌలు దూకుడుగా వ్యవహరించేవాడు. ఇద్దరు సమకాలీకులు పౌలు దేని కోసము వెదకుచున్నాడో ఆ సమాధానం స్తెఫను అనుభవిస్తున్నాడు. యేసే మెస్సీయా అని నిరూపించే స్తెఫను వాదనను పౌలు వ్యతిరేకించ లేకపోయాడు. స్తెఫను వాదన తనపై, యూదామతంపై ఎలాంటి ప్రభావాన్ని చూపగలదో గ్రహించగల్గాడు పౌలు. ఒకవేళ యేసు నిజంగా వాగ్దానం చేయబడిన మెస్సీయా అయితే, యూదుల మతాచారాలు,ధర్మశాస్త్రం ఇక అవసరం ఉండదు. ఆఖరుగా స్తెఫను వాదనను అరికట్టలేక అతని నోరు మూయించుటకు సన్హెద్రిన్ సభసభ్యునిగా స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపుటకు సమ్మతించాడు.

**చెలరేగిన హింస:** పౌలు నూతన ఉద్యమం విషయంలో ఇంకా కుదుటపడలేదు. వాస్తవానికి పరిస్థితి విషమించింది. పిచ్చివాని వలె క్రైస్తవ్యం మీద దాడికి దిగాడు. దేవుని పట్ల అమితాసక్తి గల పౌరుషంగల వ్యక్తిగా, భార్యను, బిడ్డను పోగొట్టుకున్నవానిగా, తన జీవితంలో ఏర్పడిన శూన్యతను అధికమించలేక దిక్కుతోచని స్థితిలో క్రైస్తవ మతమును స్వీకరించువారు చెప్పుకుంటున్నట్లు శాంతి సమాధానాలను అనుభవిస్తున్నారని గ్రహించిన వాడై పిచ్చివానిలా మారాడు ఇండ్లలోకి, సమాజమందిరాల్లోకి చొరబడి క్రైస్తవులను ఆడవారని, పిల్లలు అని చూడకుండ హింసించడం మొదలుపెట్టెను. ఇవన్నీ చేస్తున్నప్పుడు పౌలు హృదయం మాత్రం సువార్తకు దగ్గరగా వస్తూ ఉండెను. క్రైస్తవులను విచారించేటప్పుడు వారి సాక్ష్యాన్ని విని పౌలు ఈ యేసును గురించి మరింత ఎక్కువగా తెలుసుకున్నాడు. యేసును ప్రత్యక్షంగా చూసినవారి సాక్ష్యాన్ని విన్నాడు. అద్భుతాలను చూసిన వారు చెప్పగా విన్నాడు. యేసు బోధనను కంఠస్థం చేసి చెప్పగా విన్నాడు. వారిని ఎంతగా శిక్షించినా బాధపెట్టిన వారిలో ఉన్న ఆనందం చెక్కు చెదరక పోవడం గ్రహించాడు. తనలో లేనిది వారిలో ఉంది. దానిని బట్టే క్రైస్తవులను పౌలు ద్వేషించేవాడు.

క్రైస్తవ్యం వ్యాప్తి చెందింది చివరికి యెరూషలేములో ఉన్న క్రైస్తవులు పట్టణం నుండి వెళ్ళగొట్టబడ్డారు. చాలామంది అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. ఈ నూతన

మతం నుండి యెరూషలేము విడుదల పొందింది అనుకున్న సమయంలో ఇతర ప్రాంతాలకు విస్తరించడం మొదలైంది అని పౌలు గ్రహించాడు. మంటను ఆర్పుటకు కాళ్ళతో చిదిమి వేయునట్లు తమ కాళ్ళే కాలిపోయిన రీతిగా పౌలు తన ప్రయత్నం బెడిసి కొట్టడం చూసి బిత్తరపోయాడు. పౌలు క్రైస్తవ విశ్వాసాన్ని పూర్తిగా నాశనం చేయాలనుకున్నాడు. ఇప్పుడు గనుక ఆపకపోతే ఇంకెన్నడూ ఆపలేనంతగా విస్తరిస్తుందని అనాడు గ్రహించాడు దమస్కు వరకు ప్రాకిపోయింది. ఇప్పటికే ఈ నూతన విశ్వాసం మార్గంగా పిలువబడుతున్న దానిని వేళ్ళూనకుండా చేయాలనుకున్నాడు. ఈ మతం ఎక్కడెక్కడ విస్తరిస్తుందో, దీనివలన ఎంత నష్టం జరుగుతుందోనన్న భయం వెంటాడుచుండెను.

**దమస్కు మార్గంలో–** దమస్కు పట్టణంలో ఎక్కువ మంది యూదులు జీవించేవారు ఈ సందేశం అక్కడ త్వరతగతిన వ్యాప్తి చెందింది. అవసరమైన అనుమతి పత్రాలను అధికారులనుండి అందుకున్నాడు పౌలు, యూదులైన సైనికులను (లేవీయులను) మరికొంత మంది అధికారులను వెంటబెట్టుకొని దమస్కుకు తన మకాంను మార్చాడు. అక్కడ ఈ దేవదూషణ మార్గానికి అంతం పలకవచ్చుననుకున్నాడు. ఉత్తరం వైపున నాలుగు రోజుల గాడిద ప్రయాణ దూరంలో దమస్కు ఉంది. (150 మైళ్ళు) గలిలయా గోలాన్ పర్వతాలు, హెర్మోను పర్వతము దాటి వెళ్ళాలి. దేవుడు తన ప్రజలమధ్య చేసిన సాహస కృత్యాలను మనస్సుల్లోకి తెస్తాయి ఈ స్థలాలు. తన పితరులు కనుగొన్న విజయాన్ని, సంతృప్తిని దేవునిలో పౌలు ఎందుకు కనుగోనలేక పోవుచున్నాడు. దోషభారంతో, శూన్యతతో, అశాంతితో నింపబడ్డాడు పౌలు. తన పని విజయవంతమౌతుందో లేదో నన్న ఆతృతతో బాధపడ్డాడు. తాను పెట్టె హింసల వలన అనేకులు ఇబ్బంది పడుతున్నారు. హింసల వలన అనేకులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని కూడా, యూదా మాతాన్ని కాపాడుకోవాలంటే ఇదోక్కటే మార్గం అని తన్ను తాను సమర్థించుకున్నాడు. అయినా క్రైస్తవులలో ఏదో ఒక విశేషం ఉందని గ్రహించాడు పౌలు.

**మార్పుచెందుట:** సూర్యునికంటె ప్రకాశమానమైన వెలుగు కలిగెను, దేవుని షకీనా మహిమ పౌలు వారి బృందాన్ని ఆవరించింది. దాని ఎదుట వారందరు

పడిపోయారు. అందరూ శబ్ధాన్ని విన్నారు. అయితే పౌలు మాత్రము మాటలను విన్నాడు. "నన్నెందుకు హించుచున్నావు"? పౌలు వయస్సు కు సమాన వయస్సు గల వ్యక్తి మాటలవి. ఈ వ్యక్తిని ఇంతకు ముందెన్నడు చూడకపోయినా, ఈయన ఎవరో తెలుసుకున్నాడు. తన సందేహాన్ని నివృత్తి చేసుకోనుటకు 'నీవెవరివి?" అని బదులు ప్రశ్నించాడు తమ ఆలోచన జవాబే – "నేను యేసును." ఆ నిముషం పాటు అదే నిత్యత్వం అనిపించింది. తనను హింసించిన వారిని యేసు ప్రేమిస్తాడు అని పౌలుకు తెలుసు, పౌలును కూడా యేసు ప్రేమించాడు. వెంటనే పౌలు తన్ను తాను యేసుకు సమర్పించుకున్నాడు. పౌలు దైవజ్ఞాన సంబంధిత వాదాలు కరిగిపోయాయి. తన తోటి యూదులు ఏమనుకుంటారు అనేది సమస్య కాదు, యూదామతం భవిష్యత్ ఏమగును అన్నది సమస్యకాదు, స్తెఫను సరైన రీతిలో వ్యవహరించాడు, పౌలు తప్పు అంత తేలికైన విషయం తను జీవిత కాలమంతయు వెతుకుచున్నది దొరికింది. శాంతి, సమాధానం; అవి హృదయంలోకి ప్రవేశించడం మొదలుపెట్టాయి. తన జీవితాన్ని సంపూర్ణంగా యూదుల మెస్సీయా, నజరేతు వాడైన యేసుకు సమర్పించుకున్నాడు. దేవుడు తానే మానవునిగా ఈ లోకం లోకివచ్చెను. పౌలు తన జీవితకాలమంతయు తన యజమానికి సమర్పణతో సేవచేసెను.

నూతన జీవనంలో మొదటి రోజులు మూడురోజుల వరకు పౌలు గ్రుడ్డివాడిగా ఉండెను. వాస్తవానికి జీవితాంతం దృష్టిలోపం అతని బాధించెను. దేవుడు అతనిని ఎప్పుడు విరిచాడు దానికి గుర్తుగా ఉండెను, యాకోబు తుంటి కాలు దేవునితో అతని పోరాటాన్ని గుర్తుచేసినట్లు, ఈ మూడు రోజులు ఆహార, నీళ్ళు లేకుండా గడిపెను. ఎందుకనగా తినాలనిపించలేదు తాను అనుభవిస్తున్న నూతన జీవాన్ని గురించిన ఆలోచనలో మునిగితేలాడు. గర్వంతో వ్యవహరించే పౌలు దమస్కులోకి చేయు పట్టుకొని కొనపోబడెను. జయించే హీరోలాకాదు, గెలువబడిన తప్పిపోయిన కుమారుడిలా. ఆలోచించుటకు ఎంత సమయం ఉంది. పౌలు మనస్సును పేల్చివేసిన టైమ్‌బాంబ్ స్తెఫను. స్తెఫను తన వాదనలో పేర్కోనిన ఒక్కొక్క విషయాన్ని పౌలు జ్ఞాపకం చేసుకున్నాడు. పదునైన కత్తివలె అవి అతని గుండెలోకి గుచ్చుకున్నాయి. అసలు ఇంతకాలము గ్రుడ్డివాడిగా ఎంచుకున్నాడు? పౌలు ఈ సత్యాన్ని ఏ విధంగా మరచిపోయాడు ఇప్పుడు ఎంతో స్పష్టంగా ఉంది .

దోష భావం, విచారం దూరమైయ్యాయి. కృప, సమాధానం అయన్ని అవరించాయి సైఫను మాటలు నిరంతరం అతనిలో నిలిచి ఉండిపోయాయి. పౌలు మాట్లాడే మాటలకు ఆధారాలుగా స్తెఫను మాటలు మారిపోయాయి ఇప్పుడు పౌలు సైఫను మాటలనే వల్లిస్తున్నాడు. స్తెఫను బ్రతికిఉన్నట్లుగా, ఆయన మాటలే వింటున్నామనే అనుభూతిని పౌలు మాటలే కల్గిస్తున్నాయి.

దేవుడు అననీయ అనే వ్యక్తిని పౌలు యొద్దకు పంపించాడు. పౌలు రాకుండ ఆపమని అతడు దేవుని ప్రార్థించుచుండెను, ఒకవేళ వచ్చిన తను అతన్ని కలుసుకోకూడదని భావించాడు. అయితే అననీయ ద్వారా పౌలు దృష్టిపొందెను తరువాత పౌలు తన ఒప్పుకొని బహిరంగంగా బాప్తిస్మము పొందెను. తరువాత కొంత కాలం పౌలు దమస్కులో గడిపెను సమాజ మందిరంలో యేసే మెస్సీయాయాని ప్రకటించెను. పౌలు ఎలా మారిపోయాడో చూడండీ! ఈ సాకుతో పౌలు చర్చిలో దూరి ఎవరెవ్వరు క్రీస్తువులో గుర్తించి వారిని హింసించాలని ఈ విధంగా చేస్తున్నాడు అని కొందరు అనుకున్నారు. అందుకే ఎక్కువకాలం దమస్కులో పౌలు ఉండలేకపోయెను.

**ప్రాథమిక శిక్షణ:** తరువాత రెండు సంవత్సరాలు అరేబియా ఏడారిలో గడిపి వేసవి క్రీస్తు శకం 35 నుండి వేసవి క్రీ.శ. 37 వరకు తన ప్రాణాన్ని కాపాడుకోనుటకు పారిపోయాడు. అంతేగాక ఈ కాలంలో తాను కనుగొన్న నూతన విశ్వాసం గురించి మరింత ఎక్కువగా నేర్చుకున్నాడు. ఈ కాలంలో దేవుని మీద ఆధారపడడం నేర్చుకున్నాడు దేవుడు ఆధ్యాత్మిక సత్యాలను నేర్పించి వాటిని జీవితానికి ఏ విధంగా అన్వయించుకోవాలో చూపించాడు. పౌలు నిబంధనలోని సత్యాలను క్రీస్తువునికి ఏ విధంగా అన్యయించుకోవాలో నేర్పించాడు. యేసుతో ముఖముఖి కలుసుకొని గొప్ప సంతోషాలను నేర్చుకున్నాడు. ఆలోచించుటకు ధ్యానించుటకు, పున:సమీక్షించుటకు సమన్వయపరచు కొనుటకు కావలసినంత సమయం అతనికి దొరికెను. తాను గ్రహించి సంగతులను ఇతరులతో పంచుకుంటూ ఉండెను. ఆధ్యాత్మికంగా ఎదుగుటకు తగిన సమయం దొరికింది. మోషేకు కూడ ఎడారిలోనే సమయం దొరికెను. ఆధ్యాత్మికంగా పౌలు ఎదుగుదలకు ఈ సమయాన్ని దేవుడు వాడెను.

**అభ్యాసం :** క్రీ.శ. 37 వేసవి నుండి శీతాకాలం వరకు కొంతకాలం పౌలు దమస్కులో కాలం గడిపెను తరువాత యెరూషలేముకు వచ్చెను. ఆఖరికి తార్సీసులో స్థిరపడెను. తాను పొందిన నూతన జ్ఞానాన్ని అనుదిన జీవితానికి అన్వయించడం మొదలుపెట్టెను. యేసును గురించి బోధిస్తూ ప్రకటిస్తూ అనుభవం సంపాదించెను. యెరూషలేములో పౌలు కఠిన సమస్యలు ఎదుర్కొనెను. ఎందుకంటె తాను ఏ విధంగా మారుమనస్సు పొందింది అక్కడి వారు నమ్మలేకపోయిరి. బర్నబా పౌలును వారికి పరిచయం చేసి నమ్మకం కుదిరించెను. హింసలు తొలగిపోయాయి గనుక పౌలు ఇప్పుడు వాక్యం ప్రకటిస్తూ సంఘం విస్తరించుటకు తోడ్పడి సంఘంలో సమాధానం, ఎదుగుదలకు కారకుడాయెను.

పౌలు తార్సీసుకు వెళ్ళినప్పుడు తన కుటుంబ సభ్యులు అతనిలో కలిగిన మార్పును చూసి ఏమనుకున్నారో ? వారు కూడా యేసును నమ్మారో లేదో మనకు తెలియదు. సమాజమందిరపు అధికారులచే ఐదుసార్లు కొరడాలతో కొట్టబడ్డాడు, అనగా వారనుకున్నంత త్వరగా పౌలు వారిని విడిచిపెట్టలేదు ఇన్నిసార్లు దెబ్బలు తినడం వలన అతని ఆరోగ్యం క్షిణించిదని కూడ ప్రజలు భావించారు. ఇక్కడే తన ఇంటివారితోను, యూదా మతముతోను పూర్తిగా తెగతెంపులు చేసుకున్నాడు.

**పరిచర్య ఆరంభం:** తరువాత పౌలు సిరియా, సిలిసియాకు క్రీ.శ. 37 ఆకు రాల్చుకాలం నుండి క్రీ.శ. 43 వసంత కాలం వరకు అనగా ఐదున్నర ఏండ్లు పంపబడెను. అక్కడ పరిచర్య చేశాడు, నేర్చుకున్నాడు కూడాను. తాను స్వంతగానే ప్రయాణం చేశాడు. ఎందుకంటే దేవుడు మిషనరీ ప్రయణాల కొరకు పౌలును సిద్ధపరచుచుండెను. ప్రకటించాడు. సంఘాలను స్థాపించాడు. సంఘాలను బలపరిచాడు శ్రమలు ద్వారా సహనాన్ని ఓర్పును నేర్చుకున్నాడు. శ్రమల ద్వారా ఓర్పును నేర్చుకున్నాడు. ఈ శ్రమల వలన మరణాన్ని అనుభవించి తిరిగి లేచిన అనుభవానికి వచ్చి ఉంటాడు (2 కొరింథి 12:1-10).

పౌలు జీవితంలో, హృదయంలో సంపూర్ణమైన మార్పు కలిగెను, ఎంతో కాలంగా వెదకుచున్న సంతృప్తి సమాధానం అతని స్వంతమైయ్యాయి. తన జీవితం సమూలంగా మారిపోయింది భాహ్యంగా, యూదా మతంలో ఒక

నాయకునిగా ఉండి ఇప్పుడు క్రీస్తుకు దాసుడైయ్యాడు ఉన్నత స్థితి నుండి క్రిందికి దిగివచ్చాడు. అంతరంగంలో లోతు నుండి (దోషం, గందరగోళం) పైకి వచ్చాడు (సంతృప్తి, సమాధానానికి) తరువాత కాలంలో పౌలు అంతియొకయకు వచ్చి అక్కడ పరిచర్య చేసి సంఘాన్ని బలపరిచాడు. అక్కడ విశ్వాసులు మొదటిసారిగా క్రైస్తవులుగా పిలువబడ్డాడు. అక్కడ సంఘంలో నాయకుడైయ్యాడు. పై అధికారిగా కాకుండా, శిక్షణలో ఉన్న నాయకునిగా మారాడు. రాబోయే మిషనరీ ప్రయాణాలకు పౌలును దేవుడు సిద్ధపరుస్తున్నాడు. అన్యులకు సువార్తను ప్రకటించే గొప్ప భాధ్యతను పౌలు స్వీకరించాడు.

## అనుబంధం - 7
## ఉపవాసము

పశ్చాత్తాపము, ఒప్పుకోలు కంటె ఎక్కువగా బైబిలులో ఉపవాసం గురించి చెప్పబడిందని నీకు తెలుసా? యేసు కూడా బాప్తిస్మము లేదా ప్రభువు రాత్రి భోజన సహవాసమును ఆచరించుట కంటె ఎక్కువగా ఉపవాసమును గురించే బోధించాడు. మోషే, దావీదు, ఏలియా, ఎస్తేరు, దానియేలు, పౌలు మరియు అనేక మంది వలె యేసు కూడా ఉపవాసం చేశాడు.

ఉపవాసం చేయాలని క్రీస్తు ఆశిస్తున్నాడు. మత్తయి 6:16, "మీరు ఉపవాసముండునప్పుడు.." అని ఆయన చెప్పినప్పుడు ఒకవేళ మీరు ఉపవాసం చేసినప్పుడు అనకుండా, ఉపవాసం చేయునప్పుడు అనగా తప్పక ఉపవాసం చేస్తారు అని ఆయన ఆశిస్తున్నాడు. అదే మాదిరి మత్తయి 9:15లో యోహాను శిష్యులకు పెండ్లి కుమారుడు వారితో ఉన్నప్పుడు ఉపవాసం చేయనవసరం లేదని యేసు చెప్పెను. ఆయన వారియొద్ద లేనప్పుడు ఉపవాసం చేయాలి. తనకు తానే పెండ్లి కుమారునిగా స్పష్టంగా పేర్కొంటున్నాడు. ఆయన తన తండ్రి యొద్దకు ఆరోహణమైనప్పుడు, సంఘం ఉపవాసం ఉండే క్రమశిక్షణను ఆచరించడం మొదలు పెట్టిందని చరిత్ర చెబుతుంది (అ.కా 13:2, 14:23).

మనం ఆరంభిస్తూ ఉండగా మనం మాట్లాడే విషయాన్ని నిర్వచించడం ఎంతో ప్రాముఖ్యమైన అంశం. ఉపవాసం చేయడం అనగా ఆహారం తినకుండా మానివేయడం అనుకుంటాము. అయితే ఆధ్యాత్మిక కారణాలను బట్టి అనుమతించబడిన వాటినన్నింటిని స్వచ్ఛందంగా మానుకోవడం. గమనించండి, స్వచ్ఛందంగా మానుకోవాలి, ఆరోగ్య కారణాలను బట్టికాదు.

అనుమతించబడిన వాటిని మానుకోవడం, పాపభూయిష్టమైన వాటిని కాదు. ఆధ్యాత్మిక కారణాలను బట్టి, వైద్య లేదా ఆహార నియంత్రణ కారణాలను బట్టికాదు. వస్తువులను కొనుగోలు చేయకుండా మానుకోవడం (రోజువారి కిరాణా మినహాయించి) వలన ఆధ్యాత్మిక జీవనం మీద దృష్టిని నిలుపవచ్చును, ఆశా నిగ్రహాన్ని నేర్చుకోవచ్చును మాధ్యము నుండి ఉపవాసం (టివి, కేబుల్, రేడియో, మ్యాగజైన్స్, న్యూస్ పేపర్స్ మున్నగునవి) వలన బైబిలు అధ్యయనం, ప్రార్థనకు

ఎక్కువ సమయాన్ని కేటాయించగలము.

కాబట్టి ఉపవాసము యొక్క ఉద్దేశం ఏమి? ఉపవాసం అంటే ఏమి కాదో ముందు చూద్దాం. మనమీదే దృష్టిని కేంద్రీకరించుకోవడం కాదు (మత్తయి 6:16-18). లేదా దేవునిచే మెప్పుపొందడానికి కాదు మనం చేసే దానిని బట్టి దేవుడు ప్రభావితుడు కాదు గాని మనం ఎందుకు చేస్తున్నామో దానిని చూస్తాడు (యెషయా 58:3-4).

ఉపవాసం చేసేటప్పుడు మనం దూరంగా ఉంచాల్సిన పెద్ద అపాయాలు ఏవనగా, ఉపవాసం చేస్తేనే రక్షణ అనుకొని చేయడం, రెండవది గర్వం - అనగా చూడండి నేనెంతో భక్తిపరుడనో నేను క్రమంగా ఉపవాసం చేస్తున్నాను అని తెలియజేసే ఉద్దేశం దానికి భిన్నంగా ఉపవాసం చేయడం అంటే - "దేవుని ఆత్మ కృపాగాలిని అనుభవించే ఆశలతో ఆత్మ నేలను సిద్ధం చేయడం". ఆధ్యాత్మిక ఆశీర్వాదాన్ని తప్పక పొందుకుంటాము అని చెప్పలేము గాని దేవుడు కదిలించుచుండగా ఉపవాసం చేయడం వలన ఆశీర్వాదాలను అనుభవించే స్థితిలోకి మనం వెళ్తాము.

ఉపవాసం చేయడంలో ఒక కారణం దేవునికి దగ్గరవ్వడం, ఉపవాసం చేయుట వలన దేవునితో విందు భోజనాన్ని చేయగల్గిన అనుభూతిని పొందుతాం. "ప్రభువునే భుజిస్తావు" - ఆశిస్తూ, కోరుకుంటూ ఆయన కోసం పరితపిస్తూ, ఆయనను పొందుతూ ఆస్వాదిస్తావు. విశ్వమంతటిలో దేవుడు కోరుకోదగిన వాడు. ఆకలితోనే ప్రేగులు నులిమిన ప్రతిసారి నీవు దేవుని కోసం ఎంత ఆకలిగొని ఉన్నావో నీకు జ్ఞాపకం వస్తుంది. ఆహారం కోసమైన ఆలోచన నీ మనస్సులో కలిగిన ప్రతిసారి దేవుని ఆలోచనలు జ్ఞాపకం వస్తాయి. నేను ఆకలిగొని వున్నాను గాని దేవా, నా ఆకలి నీకోసమే!". ఆహారపు రుచి అంటె నాకిష్టమేగాని నీ ప్రేమ దానికంటె మధురం". "ప్రభువా అన్నింటికి మించి నేను నిన్నే కోరుకుంటాను".

దేవుని ప్రజలు అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు వారు ఉపవాసాలు చేసి తండ్రియొద్దకు తమ స్థితిగతులను తెచ్చేవారు. యెరూషలేముకు తిరిగి రాకడ సమయంలో చెరల నుండి ఎజ్రా, ఉపవాసం ఉండాలని ప్రేరేపించాడు. తదనుగుణంగా దేవుడు అతని మనవులను విని తన పనిని విజయవంతం

చేశాడు (ఎజ్రా 8:21-23). ఉపవాసం ఉంటే మనం కోరిన విధంగా దేవుడు చేస్తాడనుకోవద్దు సుమా! దేవుని పై వత్తిడి తెచ్చి మన పనిని చేయమని బలవంతం చేయుటకు ఉపవాసాన్ని వాడకూడదు.

“నీ చిత్తం సిద్ధించును గాక!” అని ధైర్యంతో చెప్పగలుగునట్లు దేవునికి సంపూర్ణంగా మనకు మనం సమర్పించుకోవడం.

మరి కొందరికి ఉపవాసం ద్వారా దేవుని పట్ల తమకున్న భావాలను వ్యక్తంచేస్తారు. ఎస్తేరు గ్రంథంలో మనం చూసినప్పుడు రాజైన అహష్వేరోషు యూదులను సమూలంగా నాశనం చేయునట్లు హామాను కుట్ర పన్నినప్పుడు యూదులందరు ఉపవాసం చేశారు (ఎస్తేరు 3:8-4, 4:3). గోనె సంచులు కట్టుకొని బూడిదను పూసుకొని ఉపవాస దీక్ష చేపట్టారు. తమ దైన్యాన్ని వ్యక్తం చేశారు.

పాపాన్ని బట్టి మనమెంతగా పశ్చాత్తాప పడుచున్నామో తెలియజేయుటకు ఉపవాసం చేస్తాము. యూదులు తమ పాపాన్ని బట్టి పశ్చాత్తాప బడి దేవుని వైపు తిరిగినప్పుడు ఈ ఉద్దేశంతో ఉపవాసం చేశారు (1సమూ 7:3-6). నీనెవె కూడా పాపం నుండి పశ్చాత్తాపం చెందుటకు ఉపవాస దీక్షను వాడుకున్నారు (యోనా 3:5-10). దమస్కు మార్గంలో యేసును చూశాక పౌలు కూడా ఉపవాసం ఈ ఉద్దేశంతోనే చేసెను (అ.కా 9 అధ్యా).

మరో కారణం, ఆరాధనకు ఊపునిచ్చుటకు. ప్రవక్తిని అన్నా దేవాలయాన్ని ఎన్నడూ విడిచి వెళ్లలేదు (లూకా 2:37). దివారాత్రులు ఆరాధనలోను ఉపవాస ప్రార్థనలో గడిపెను. అలాగే అంతియొకయలోని సంఘంకూడా ప్రార్థన ఉపవాసాలను బహుగా వాడుకొని వర్ధిల్లెను (అ.కా 13:2). ఉపవాసంలో మహిమాద్భుతం ఏమి లేదు గాని ఈ సమయంలో నీతో ఉండడమే నా ప్రథమ ప్రాధాన్యత అని దేవునితో చెప్పుకోవడం.

దేవుని నుండి దిశానిర్దేశకత్వాన్ని పొందుటకు బైబిలులోని వ్యక్తులు ఉపవాసం చేశారు. పౌలు కూడా తన రక్షణానుభవం తరువాత ఉపవాసం చేసెను (అ.కా 9), తరువాత తన పరిచర్యలో పౌలు (మరియు బర్నబా) ఆ విషయమై ఉపవాసం ఉండి ప్రార్థన చేశాకనే పెద్దలను నియమించారు. (అ.కా 14:23). యెరూషలేములో

వున్న సంస్కృతిని గురించి తెలుసుకొనుటకు నెహెమ్యా ఉపవాసముండి దేవుని నుండి జ్ఞానాన్ని, నిర్దేశాన్ని పొందెను (నెహెమ్యా 1). ఆరంభ సంఘము మిషనరీలను పంపించకముందు ఉపవాసం ఉండి నిర్ణయం చేసెను (అ.కా 13:1-3, 14:23). అదే విధంగా, సంక్షోభ స్థితిలోనుండి బయట పడేందుకు ఉపవాసం చేయవచ్చును. మోయాబీయులు, అమ్మోనీయులు దాడి చేసినప్పుడు యెహోషాపాతు ఉపవాసం చేయండని ప్రజలకు ప్రకటన చేసెను (2 దిన 20). ఇంగ్లాండు దేశం నుండి స్వతంత్ర్యాన్ని ప్రకటించక ముందు అమెరికాలో అందరం ఉపవాసం ఉండి ప్రార్థించమని ప్రకటించెను. పౌర యుద్ధం సమయంలో, అబ్రహాములింకన్ ప్రార్థన, ఉపవాస దీక్షలు చేపట్టాలని ప్రకటించెను.

కాబట్టి ఉపవాసం చేయడం వలన ఎలాంటి ప్రయోజనాలను పొందగలము? ఒకటి, ఉపవాసం చేయడం వలన దేవుని మీద మనం ఆధారపడి వున్నామని, దీనులమనే భావన మనలో కలుగుతుంది. మనకు ఎంత బలం ఉందో, ఎంత బలహీనులమో, ప్రభువు అవసరం మనకు ఎంత ఉందో మనం గ్రహించామనే భావనను ఉపవాసం ద్వారా వ్యక్తంచేస్తాం. (ఫిలి 4:13). ఆయన తన మహిమ కోసం వాడుకొనులాగును, ఆయన మనలను నింపునట్లుగా ఆయన సన్నిధిలో విరిగి నలిగిన వారముగా ఉండేలా ఉపవాసం చేస్తుంది.

ఆచరణీయంగా, ప్రార్థనలో మనం గడిపే సమయాన్ని ఎక్కువ చేస్తుంది ఉపవాసం. మనం భోజనం చేస్తూ, ఇతర కార్యకలాపాలలో నిమగ్నం కాకుండా బైబిలు అధ్యయనం, ప్రార్థన కోసం అధిక సమయాన్ని వాడుకోగలుగుతాం. ప్రార్థన, బైబిలు అధ్యయనం బైబిలు వాక్యములతో ప్రార్థించడం ఎంతో మేలు చేస్తాయి. అలాగే విజ్ఞాపన ప్రార్థన కోసం పట్టికను తయారుచేసుకొనుము. దేవుని ఆత్మ ప్రార్థించేవారి పేర్లను నీ మనసులోకి తీసుకొని వస్తాడు. వారిని గురించి ఏ విధంగా ప్రార్థించాలో కూడా పరిశుద్ధాత్ముడు నేర్పిస్తాడు. క్రీస్తును మొదట ఉంచాలి తరువాత మనం అనే విషయాన్ని ఉపవాసం మనకు గుర్తుచేస్తుంది. క్రమశిక్షణ కోసం మంచి అభ్యాసం కూడాను. ఇతర విషయాలలో తలదూర్చకుండా మనలను నిరోధిస్తుంది. ఆకలిని, కోపాన్ని జయించేలా శక్తినిస్తుంది. ఊపిరి తరువాత ఆహారం మన మనుగడకు అత్యవసరమైనది, కాబట్టి ఆకలిని అదుపులో ఉంచుకోగల్గితే మిగతా ఇతర పాపభూయిష్టమైన

వాటిని కూడా మనం అదుపులో ఉంచుకోగలం. ఆహారం కోసం అయిన ఆ కోరికను మనం జయించగల్గుతాము. అనైతిక విషయాలను నియంత్రించగల్గుతాము. క్రీడాపోటీలలో పాల్గనే క్రీడాకారుడు ఆహారపు అలవాట్లను, వ్యాయామములను నియంత్రణలో పెట్టుకొని సిద్ధపడినట్లే ఆధ్యాత్మిక పోరాటంలో ఉపవాసం మనలను సంసిద్ధులను చేస్తుంది.

మనలను నిరంతరం పట్టి పీడించి ఉక్కిరి బిక్కిరి చేసే పాపాన్ని జయించుటకు ఉపవాసం ఉపకరిస్తుంది. ఉపవాసం, ప్రార్థన అనే వెలను నీవు చెల్లించగల్గితే ఆ పాపం నుండి విడుదల పొందగలవు, జీవితాన్ని ఆస్వాదించగలవు. పశ్చాత్తాపం విషయంలో మేము నిజంగా తీవ్రంగా పరిగణిస్తున్నాము అని దేవునికి తెలియజేయుటకు ఉపవాసం ఉపయోగపడుతుంది. ఆ విషయంలో నూతన జీవాన్ని కోరుతున్నామని ఋజువు పరుస్తున్నాము. ఆ పాపాన్ని జయించుటకు తగిన మూల్యం చెల్లించుటకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేయుచున్నాము.

సరే, ఎంతకాలం ఉపవాసం చేయాలి? రోజులో కొంత భాగం లేదా వారాలకొద్దిగా ఉండవచ్చును, ఇది నీ యిష్టం. ప్రభువు నిన్ను ఏ విధంగా నడిపిస్తే ఆ విధంగా ఉపవాస దీక్షను చేపట్టవచ్చును. నా సలహా ఏమిటంటే, ఒకేసారి దీర్ఘకాలం ఉపవాసం ఉండకుండా క్రమంగా పెంచుతూపోతే మంచిది. నీ శరీరం అలవాటు పడేలా చేయాలి. సగం పూట ఉపవాసం ఉంటూ మొదలుపెట్ట వచ్చును. ఉదా: 3 వారాలకు దానియేలు మాంసము, ద్రాక్షరసము మానివేసి ఉపవాసం చేశాడు (దాని 10:3). అలాగే శరీరానికి నూనె రాసుకోకుండా ఉన్నాడు.

లేదా రోజులో ఒక భాగం ఉపవాసం చేయవచ్చును. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు, అయితే ఉపవాసం వీడినప్పుడు రోజు తినేదానికంటే అధికంగా తినకూడదు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి) మూడు పూటల భోజనాన్ని ఒకేసారి భుజించకూడదు.

ఉపవాసం వలన ఆధ్యాత్మిక ప్రయోజనాలను నేర్చుకొనుటకు, అదే విధంగా ఉపవాసం ఎలాగుండాలో తెలుసుకొనుటకు, ఉపవాసం ఉండడమే శ్రేష్ఠమైన విధానం.

నీ జీవితంలో దేవుడు చేయాలనుకుంటున్నది, ఇంకా జరుగనిది ఏమైనా ఉన్నదా? బహుశా ఉపవాసం ఉండలేకపోవడమే అందుకు కారణమేమో తెలుసుకొనుము. ఉపవాసంతో ప్రార్థించుము.

# అనుబంధం -8
## దేవుడు మాట్లాడగ వినుట

"నీతో చెప్పమని దేవుడు నాతో చెప్పాడు" అని ఎవరైనా నీతో అనగా నీవెప్పుడైనా విన్నావా? ఎప్పుడైనా ఎవరైనా అలాగు నాతో అంటే నేను నమ్మను బహుశా నేను అసూయపడుచున్నానేమో, ఆ వ్యక్తిని బట్టి. దేవుడు ఎన్నడూ ఏమి చెప్పలేదే అనుకుంటాను. కాబట్టి దేవుడు మనతో ఎలాగు మాట్లాడుతాడు అనే విషయమై లోతుగా అధ్యయనం చేశాను. ఎందుకనగా నాతో ఆయన మాట్లాడాలని నేను కోరుతున్నాను. దేవునితో నేను అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉండాలని ఎల్లప్పుడూ కోరుకుంటాను. ఎందుకనగా ఆయన మాట్లాడుతూ ఉండగా నేను వినాలి అని. తరువాత నేను గ్రహించేదేమిటంటే, నేను గ్రహించిన దాని కంటే ఆయన నాతో ఎక్కువగా మాట్లాడుచుండెను. సమస్య ఏమిటంటే ఆయన స్వరాన్ని నేను గుర్తించలేక పోవుచున్నాను. నీ విషయంలో కూడా ఇది వాస్తవం కావొచ్చును. కాబట్టి ఈ వ్యాసం యొక్క ఉద్దేశం దేవుని స్వరాన్ని గుర్తించి, అర్థంచేసుకునేలా సహాయపడుటే. ఎందుకనగా నేడు నిజంగా ఆయన మనతో మాట్లాడుచున్నాడు.

దేవుడు నీతో చెప్పడమో? లేదా నీవు దేవునితో చెప్పడమో ఏది ముఖ్యము? దేని మీద నీవు దృష్టిని నిలుపుతావు? దేవునితో మాట్లాడటమా? లేదా దేవుడు చెప్పగా వినడమా? కీర్త 81:13. "అయ్యో, నా ప్రజలు నా మాట వినిన యెడల"..

**దేవుడు మనతో మాట్లాడాలని కోరుతున్నాడు.** దేవుడు మనతో మాట్లాడాలని కోరుతున్నాడని నేను ఎంతో నిశ్చయముగా ఎరిగియున్నాను. ఆయన మాట్లాడుచుండగా మనం వినాలని కోరుచున్నాడు. యిర్మీయా 33:3 "నాకు మొఱ పెట్టుము, నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను నీకు తెలియజేతును" కీర్తన 50:3. మన దేవుడు వేం చేయుచున్నాడు. ఆయన మౌనంగా ఉండడు". 1 సమూ 3:1-10. సమూయేలు బాలునిగా ఉండగా దేవుడు అతనితో మాట్లాడెను.

దేవుడు మనతో సహవాసం చేయాలని మనతో మాట్లాడాలని కోరుతున్నాడు. ఆయనతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండాలనే దేవుడు మనలను సృష్టించాడు.

దేవుడు మానవునితో సంభాషించాలనుకోవడము మాత్రమే కాదు. మానవుడు కూడా దేవునితో మాట్లాడాలనుకుంటాడు. కీర్త 83:1 –"దేవా, ఊరకుండకుము. దేవా, మౌనముగా ఉండకుము ఊరకుండకుము"

దేవుడు మాట్లాడగలడు ఎందుకంటే ఆయన దేవుడు గనుక. మనం మాట్లాడగా ఆయన వినగల్గుచున్నప్పుడు, ఖచ్చితంగా ఆయన మనతో మాట్లాడుతాడు. అది సాధ్యం కావడం మాత్రమే కాదు, అందు నిమిత్తమే ఆయన మనలను సృష్టించాడు. దేవుని తెలుసుకొనే ఏకైక మార్గం ఇదే. దేవుడు మానవునితో మాట్లాడాలని కోరుకున్నట్లే, మానవుడు కూడా దేవునితో మాట్లాడాలనుకుంటాడు. గతంలో దైవమానవుని మధ్య జరిగిన సంభాషణల చరిత్ర బైబిలులో ఎన్నో వున్నవి. బైబిలు కాలంలో దేవుడు మాట్లాడుట, మానవులు దేవునితో మాట్లాడుట ఎంత సాధారణమో, నేడు కూడా అంత సాధారణమైన విషయమే.

**బైబిలులో దేవుడు ప్రజలతో మాట్లాడెను** – పాత నిబంధనలో, ఏదేను తోటలో దేవుడు ఆదాముతో కలిసి నడిచాడు, మాట్లాడాడు. కయీనుతోను, నోవహు తోను, అబ్రాహాముతోను, ఇస్సాకు తోను, యాకోబుతోను, యోసేపుతోను, యోబుతోను మాట్లాడెను. మండుచున్న పొదలో నుండి మోషేతో మాట్లాడెను. సీనాయి పర్వతం యొద్ద, ఐగుప్తు ఎడారిలో మందసం లోనుంచి, మేఘాల్లోంచి దేవుడు మాట్లాడెను అని మనం చదువుతాము. దేవుడు బిలాముతో గాడిద ద్వారా మాట్లాడినట్లుగా కూడా చదువుతాం. సమూయేలు, దావీదు, నాతాను, సొలొమోను, యిర్మీయా, ఏలీయా, యోనా, యెహెజ్కేలు, హగ్గయి, జెకర్యా మున్నగు ప్రవక్తల ద్వారా మాట్లాడారు. ఆహోజు, మనష్షే యోహోల్లాంటి రాజుల ద్వారా కూడా మాట్లాడెను. దేవుడు తానుగా యేసు ద్వారా మాట్లాడెను. ఆరంభ సంఘం నాయకులతో మాట్లాడెను. నపుంసకుని యొద్దకు వెళ్లి సువార్త చెప్పమని ఫిలిప్పుకు దేవుడు చెప్పెను. దమస్కుమార్గంలో పౌలు యేసు మాటలను వినెను. పేతురును కొర్నేలీ యొద్దకు వెళ్లమని చెప్పెను, అననీయాను స్థలంలో మాట్లాడమన్నాడు. పౌలును మాసిదోనియా వెళ్లమని చెప్పాడు. ఇలాంటి ఉదాహరణలెన్నింటినో మనం చూడగలం.

ఆ విధంగా పాత నిబంధన కాలంలో దేవుడు అనేక మందిలో , అనేక విధాలుగా మాట్లాడుతాడు కాబట్టి నేడు కూడా మాట్లాడుతాడు అనేది సహజమే. యిర్మీయా 33:3–" నాకు మొఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును".

**దేవుడు మనతో ఏ విధంగా మాట్లాడుతాడు?** మనం ఒకరితో ఒకరు మాట్లాడుకునేటప్పుడు మాటలను వాడుతాము, దేహభాషను లేదా లిఖిత మాటలను వాడుతాము. దేవుడు మనతో మాట్లాడుటకు వివిధ విధానాలను వాడుతాడు. కొన్ని సార్లు మానవులు శ్రద్ధగా వినుటకు ప్రకృతి అందాన్ని, గొప్పతనాన్ని వాడుతాడు, విశ్వంలో గొప్ప శక్తి పనిచేస్తుందని చూపిస్తాడు.

కొన్ని సార్లు దేవుడు **ఇతరుల ద్వారా మాట్లాడుతాడు,** విశేషంగా, మనలను ఎరిగిన విశ్వాసంలో పరిపక్వత చెందిన వారిలో మాట్లాడి మనకు మార్గం తెలియచేస్తాడు. సలహాలిస్తాడు. వారి మనస్సులో జ్ఞానాన్ని ఇచ్చి, దానిని మనకు చేర్చాలనే కోరికను పెడతాడు. ఈ విధంగా నేడు దేవుడు మానవులతో మాట్లాడే విధానం ఇదొకటి అని జ్ఞాపకం పెట్టుకోవాలి.

ఆయన తన చిత్తాన్ని, ప్రణాళికను బయలుపరచుటకు దేవుడు కొన్ని సార్లు **పరిస్థితులను,** అనుభవాలను వాడుతాడు. ఈ విధంగా ఆయన మాట్లాడినప్పుడు మనం సున్నితంగా ఉండి గ్రహించము. పరిచర్యలో ముందుకు కొనసాగిపోవునప్పుడు దేవుడు కొన్నిసార్లు మార్గం తెరుస్తాడు. కొన్నిసార్లు మూస్తాడు అని పౌలు చూశాడు (అ.కా 16:71, 1కొరింథీ 16:9, 2 కొరింథీ12:7–10). సాధారణంగా దేవునితో మాట్లాడడం అనగా **ప్రార్థన** అనుకొంటాము, అది నిజమే అయితే ప్రార్థనలో వినడం, మాట్లాడడం రెండూ వుంటాయి. సమాచారాన్ని చేరవేయడంలో వినుట, చెప్పుట రెండూ ఉంటాయి. నీవు ప్రార్థించినప్పుడు, వినుటకు ప్రార్థించు, నీవు వినగల్గేలా చేయమని ప్రార్థించు తరువాత ప్రార్థించుటకు వినుము కొన్ని విషయముల నిమిత్తం ఏ విధంగా ప్రార్థించాలో దేవుని అడుగుము. ఆయన నడిపింపు కోసం వినుము మనం వినునప్పుడు ప్రత్యక్షత వెలుగును మనం గ్రహించగల్గుతాము ఒక చిత్రం రూపంలో అంతర్ జనము కలుగుతుంది. మెల్లని స్వరం అంతరంగంలో ప్రతిధ్వనిస్తుంది. ఒక ఆలోచన మదిలో

మొదలుతుంది. లేఖన భాగంలో ఒక వచనం గుర్తుకొస్తుంది మనం చేయాల్సిందేదో దానిని గురించిన నిశ్చితాభిప్రాయం, అవగాహన కలుగుతుంది. దానిని గురించిన అధికమైన చైతన్యం నీకు కలుగుతుంది.

ఈ విషయంలో యేసు మంచి మాదిరి. జీవితాన్ని సులభతరం చేసే దైవలక్షణాలను ప్రక్కన పెట్టాడు. సర్వచనం, సర్వాంతర్యామి, సర్వశక్తి మంతుడైన ఆయన ఒక మాములు వ్యక్తిగా ఈ భూమ్మిదికి వచ్చెను (ఫిలి 2:7) పరిశుద్ధాత్మ ద్వారా దేవుని జ్ఞానము ప్రత్యక్షత, నడిపించు, నిర్ధేషకత్వం అతనికి అవసరమై ఉండెను వాటిని ఆయన పొందుకున్నాడు. సుదీర్ఘ ప్రార్థనలు చేశాడు, ఆ విధంగా దేవునితో ఆయన సంధికలిగిఉండెను. ఆయన మాట్లాడుటకు ఎక్కువ సమయాన్ని వాడలేదు. కచ్చితంగా ఆయన వినేవాడు కూడాను. ఇందుకుమంచి ఉదాహారణ, తన్ను వెంబడిచుటకు ఆయన ఎన్నుకొనిన పండ్రెండుమంది శిష్యులు. ఆయన రాత్రాంత ప్రార్థనలో గడిపాక, దేవుని నడిపింపును పొంది. శిష్యులను ఎంపిక చేసుకున్నాడు.(లూకా 6:12-19).

దేవుడు మనతో మాట్లాడుటకు **తన వాక్యమును వాడుతాడు** (2 తిమో 3:16, హెబ్రీ 4:2). కొన్నిసార్లు ఒక లేఖన భాగంతో, ప్రస్థుత పరిస్థితికి సరిపోయిన ఒక వాగ్ధానా లేఖనాలలోనుండి చూపుట ద్వారా కొన్ని భాగాలను గ్రహించుట ద్వారా ఒక విధి లేదా ఒక వచనం నూతనంగా మనకు అర్థంకావడం మొదలౌతుంది. వాక్యం వినుట ద్వారా మనం అంతరంగంలో చొచ్చి మన అవసరాన్ని తీర్చుతుంది.

సరే, కాబట్టి దేవుడు మనలో ప్రకృతి ద్వారా, ఇతరుల ద్వారా పరిస్థితుల ద్వారా ప్రార్థన ద్వారా, వాక్యం ద్వార మాట్లాడుతాడు బాగా మనలో నివాసం చేసే పరిశుద్ధాత్మ ద్వారా కూడా ఆయన మాట్లాడుతాడు ఆయన చెప్పాల్సింది చెప్పేస్తుంటాడు కాబట్టి నేడు దేవుడు మనతో ఏవిధంగా మాట్లాడాలో వాటి పట్టికలో **పరిశుద్ధాత్మను** కూడా చేర్చాలి.

మనం పరలోకంలో జీవిస్తున్నప్పుడు తప్ప ముఖాముఖిగా నేరుగా దేవునిలో మాట్లాడుట సంభవం కాదు గనుక ప్రస్థుతానికి దేవుడు మనలో నివాసం చేసే పరిశుద్ధాత్మ ద్వారా మనలను నడిపిస్తాడు ఆయన ఆత్మే మన హృదయాలకు

ఆయన సందేశాన్ని అందిస్తాడు. (యోహా 16:6–13) వారిలో ఉన్నప్పుడు యేసు దేవుని సందేశాన్ని శిష్యులతో అందించిన విధంగా యేసు వెళ్ళిపోయిన తరువాత పరిశుద్ధాత్మ సందేశాన్ని అందిస్తున్నాడు. యేసు మన ప్రక్కనే కూర్చోని మాట్లాడుతూ ఉంటే ఏ విధంగా వింటామో ఆ విధంగా పరిశుద్ధాత్ముడు మాట్లాడుతూ ఉండగా మనం కూడా అలాగే వినాలి. పరిశుద్ధాత్ముడు యేసు స్థానంలో ఉండి నేడు మాట్లాడుచున్నాడు.

మనం పరిశుద్ధాత్మ మాటలను వింటూండగా, ఆయన ఏ విధంగా ప్రార్ధించాలో చూపిస్తాడు (రోమా 8:26–27). మన సందేశాన్ని అందించేవాడు పరిశుద్ధాత్ముడు మన ఆలోచనలను, అనుభూతులను తండ్రియైన దేవునికి అందజేసేవాడు పరిశుద్ధాత్ముడు. దేవుని సందేశాన్ని మనకు అందించేవాడు కూడా ఆలానే మనం దేవుని స్వరాన్ని వింటాము అని చెప్పినప్పుడు మనలో ఉన్న పరిశుద్ధాత్ముడే వాస్తవంగా మనతో మాట్లాడుచున్నాడు.

ఆఖరుగా, దేవుడు మనతో **మనస్సాక్షి ద్వారా మాట్లాడుతాడు** (రోమా 9:1). మన మనస్సాక్షి పరిపూర్ణమైన పరికరము కాదు ఎందుకంటె కంప్యూటర్‌వలె ప్రోగ్రామ్ చేయబడుతూ ఉండాలి. గాని క్రైస్తవులుగా నీవు ఎదిగే కొలది దేవుడు నీ మనస్సాక్షిని సున్నిత పరుస్తాడు బైబిలు ప్రకారం నడుచుకునే విధంగా నాకు రావలసిన దానికంటె ఎక్కువ నేను పొందుకున్నప్పుడు, యేసును గూర్చి మాట్లాడే అవకాశం ఉన్నా తప్పించుకున్నప్పుడు నేను చేయకూడని దానిని చేయుటకు శోధింపబడినప్పుడు–దేవుని ఆత్మ నా మనస్సాక్షి ద్వారా నన్ను హెచ్చరిస్తుంటాడు

కాబట్టి దేవుడు నేడు మనతో ప్రకృతి ద్వారా, ఇతరుల ద్వారా పరిస్థితుల ద్వారా ప్రార్థన ద్వారా, లిఖిత వాక్యం ద్వారా పరిశుద్ధాత్మ ద్వారా, మనస్సాక్షి ద్వారా మాట్లాడుచూనే ఉన్నాడు. దేవుడు నిజంగా మనతో మాట్లాడుచున్నాడు అని మనం గ్రహించాల్సిన అవసరం ఉంది. మంచి స్నేహితునితో ముచ్చటించినట్లు మనం దేవునితో ముచ్చటించాలి. దేవుని మాటలు వినుటకు మనం ఎక్కువ సమయాన్ని కెటాయించాలి.

**దేవుని స్వరం ఎలాగుంటుంది ?** దేవుడు మనతో మాట్లాడుచుండగా ఆయన స్వరాన్ని గుర్తించడం చాలా ముఖ్యం. దేవుని స్వరము ఎలాగుంటుంది. తరువాత

ఆయన ఏఏ విషయాల మీద మాట్లాడుతాడో చూద్దాం 1రాజు 19 : 11-13వచనాలలో మిక్కిలి నిమ్మళముగా మాట్లాడుతాడు ఒక స్వరము వినబడెను. పెనుగాలిలో గాని భూకంపంలోను గాని ఆయన మాట్లాడలేదు. దేవుడు సహజత్వంగా, ఉద్వేగభరితంగా లోతుగా మాట్లాడుతాడు అనుకుంటాము అయితే కొన్నిసార్లు ఆ విధంగా మాట్లాడుతాడు గాని ఆయన మిక్కిలి నిమ్మళమైన స్వరంతో మాట్లాడుతాడు అలాంటి స్వరాన్ని విని, మనం గుర్తుపట్టగలగాలి. చాలా ఏండ్ల క్రితం, నాకు గుర్తుంది. బైబిలు అధ్యయనానికి వచ్చే యువత యువకుని నేనెరుగుదును. వారిద్దరు వివాహానికి సిద్ధమయ్యారు. పెండ్లికి ఒక రోజు ముందు పెండ్లికొడుకు తన పాత స్వభావం ప్రకారం ఒక విషయాన్ని చేశాడు. వారికి పెండ్లి చేయకూడదని స్పష్టంగా దేవుని స్వరాన్ని నేను విన్నాను. కాబట్టి నేను పెండ్లి చేయలేదు. ఇరుపక్షాల వారు పెండ్లి చేయమని ఎంతో వత్తిడి పెట్టారు, గాని దేవుడు నాకు స్పష్టంచేశాడని నాకు తెలుసు పెండ్లిచెయ్యోద్దని గుర్తుంచుకొనుము, అది మాటద్వారా పలికింది కాదు, ఉద్వేగభరిత అనుభవం కాదు తేలికగా దానిని కొట్టిపారేయవచ్చును. అది మన తలంపే కావోచ్చుననుకోవచ్చు అది మన మదిలో నిలిచిపోయేదే కావోచ్చును మనసులో నాటుకుపోయేది కావొచ్చును వెంటనే భార్యకు పూనుకునే భారం కావొచ్చును. దేవుడు ముద్రవేసే నూతన ఆలోచన కావోచ్చును.

దేవుడు మనతో మాట్లాడుచుండగా దేవుని నిమ్మళమైన మెల్లని స్వరాన్ని వినుట నేర్చుకోవాలి. ఆయనను గురించి ఒక వ్యక్తితో మాట్లాడమని చెప్పగా నేను వినలేదు, ఆ విషయం ఇంకా నన్ను వెంటాడుతూనే ఉంది. ఆయనను గురించి ఒక వ్యక్తితో మాట్లాడమని దేవుడు చెప్పగా నేను విధేయుడనై ఆ విధంగా నడుచుకొనిన మధుర జ్ఞాపకాలు కొన్ని ఉన్నవి.

దేవుని నిమ్మళమైన, మెల్లని స్వరాన్ని గుర్తుపట్టడం నేర్చుకోవాలి వినుటకు మనం నేర్చుకున్నప్పుడు ఆయన మన ఆత్మలకు వెలిగించే, లోతైన ఆలోచనలను మనలో మాట్లాడుతాడు. దేవుడు నూతన ఆలోచనను నేరుగా, వెంటనే మన మనస్సులో పెట్టగలడు. ఒక విషయాన్ని ఏ దృష్టితో చూడాలో నేర్పించగలడు. మనహృదయాల్లో నూతన కోరికలను ఉంచగలడు. మన అవసరంలో జ్ఞాపకం వచ్చే కొన్ని జ్ఞాపకాలను స్మరించగలడు కొన్ని సార్లు దేవుని మెల్లని స్వరం మన

ఆలోచనలవలె ఉండవచ్చును అవి మనవి కాకపోయినా...

దేవుడు నీ హృదయంతో మాట్లాడినప్పుడు నీ మనస్సు ఎక్కడికెళ్తుందో అది ముఖ్యంకాదు,ఆయన అదిగమించి మాట్లాడుతాడు ఆయన మాట్లాడుతుండగా ఆయన స్వరంచే కట్టివేయబడతావు. ఆయన ఏమి చెబుతున్నాడో స్పష్టత దానిలో ఉంది. ఆయన చెప్పేది సరైనదే ఆయన పనులు పరిపక్వత సమతుల్యత కలిసి ఉంటాయి.. ఆయన మనకు చూపించే ప్రతీది సమకూడి ఉంటాయి. ఆయనకిచ్చే వాక్యము పరిపూర్ణం ఆయన మనకు చూపించే దానినే ఆయన తన చేతుల్లో పరిపూర్ణం చేస్తాడు.

నేను అధ్యయం చేసినప్పుడు, నేను సందేశాలను, పాఠాలను సిద్ధపరచుకొనేటప్పుడు ఆయన ఆత్మద్వారా నాకు పంపించే లోతైన, వెలిగించే ఆలోచనలను నేను గ్రహిస్తాను నేను ఇతరులకు సలహా ఇచ్చేటప్పుడు దేవుని నడిపింపుకు సున్నితంగా ఉంటాను మనం ఆధ్యాత్మిక పోరాటాన్ని చేస్తున్నప్పుడు దేవుడు మనకు ఎలాంటి ఆలోచనలను ఇస్తున్నడో జాగ్రత్తగా గమనించాలి దేవుడు ఆ విధంగా నీతో కూడా మాట్లాడుతాడు ఆయన స్వరాన్ని గుర్తించుటకు సమయాన్ని తీసుకోవాలి (యెషయా 2:22, 14:26)

దేవుని స్వరాన్ని వినుటకు ఏకాంత సమయాన్ని తీసుకోవాలి. నీ మనస్సుల్లోకి వచ్చే తలంపులను వ్రాసి పెట్టుకొనుటకు పేపరు పెన్ను దగ్గరపెట్టుకొవాలి. చేయాల్సిన దానిని గురించి జ్ఞాపకం కావోచ్చును లేదా ఒక సమస్యను పరిష్కరించే ఒక సమాధానం కావోచ్చును శాంతి, సమాధానం మనస్సులో కలగ వచ్చును అయితే మొదట నీవు వినాలి.

నేడు దేవుడు పరిశుద్ధాత్మని ద్వారా మాట్లాడుతాడు. మనం ఆయన స్వరాన్ని వినగలము. అది శబ్ధము కాదు, స్వరము నీవు చెవులతో వినేదికాదు, నీ మనస్సుతో వినేది నీవు ఆ స్వరాన్ని గుర్తించి, ప్రతిస్పందిస్తే బాగా నీవు దానిని గుర్తించగలవు, ఆ మెల్లని, న్మిళమైన స్వరాన్ని దేవుని తన పరిశుద్ధాత్మద్వారా లోతైన వెలిగించే ఆలోచనలను మనతో మాట్లాడుతాడు అప్పుడు మన హృదయంలో మంట పుట్టును.

మొదటి పునరుత్థాన ఆదివారం ఎమ్మాయి మార్గంలో యేసుతో మాట్లాడిన శిష్యులు ఈ విషయాన్ని అనుభవించారు. లూకా 24:32 ఇలాగు చెప్పుచున్నది అప్పుడువారు – ఆయన త్రోవలో మనతో మాట్లాడవచ్చి లేఖనములను మనకు భోధపరచుచున్నప్పుడు మన హృదయము మనలో మండుచుండ లేదా అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి" కీర్తన 39:4-3, కూడా ఈ విషయాన్నే తెలుపుచున్నది. నా గుండె నాలో మండుచుండెను నేను ధ్యానించుచుండగా **మంటపుట్టెను.**

నీ ఆత్మలో నీవు గ్రహించిన సంగతిని బట్టి నీవు కదిలించబడిన సందర్భాలు నీవు ఎదుర్కొన్నావా? బహుశా పాటపాడుచున్నప్పుడో, సందేశాన్ని వినుచున్నపుప్పడో ఆ విధంగా జరుగును. లేదా సాక్ష్యాన్ని వినుచున్నప్పుడు చూచినప్పుడు? దేవుడు పరిశుద్ధాత్మద్వారా మన హృదయాలను నింపుతాడు ఒక విషయం చాలా ప్రాముఖ్యమైనదని మనలో అగ్నిని మండిస్తాడు.

కాబట్టి, నిమ్మళమైన మెల్లని స్వరము లోతైన, ప్రకాశింపజేసే ఆలోచనలను కల్గించి మన హృదయాలను మండిస్తాయి. ఆయన మన మేధాశక్తిని, మన ఉద్వేగాలను ప్రేరేపిస్తాడు. హృదయాలను మండింపజేస్తాడు.

**దేవుని స్వరము ఏమి చెబుతుంది?** దేవుని నుండి ఏ విషయాన్ని ఆశించవచ్చును ? శ్రోతలకు ఆయన ఎలాంటి విషయాలను వినిపిస్తాడు ? యెహెజ్కేలులో దేవుడు ఈ విధంగా పిర్యాదు చేస్తున్నాడు. వారు చూచుకన్నులు కలిగి చూడక యున్నారు. విను చెవులు కలిగియు వినకయున్నారు (12:2). యేసు కూడా అనేకసార్లు ఈ మాటనే పలికెను (మార్కు 6:8, మత్తయి 13:3). అనేకులకు దేవుడు మనతో మాట్లాడినప్పుడు విన్నది మనం మన పాపాన్ని ఒప్పుకొనమని చెప్పినప్పుడు , మనం పాపం చేశామని గ్రహింపజేసినప్పుడు, రక్షణ అవసరాన్ని మనకు చూపించినప్పుడు అప్పుడు దేవుడు మనతో మాట్లాడును. లేకపోతే మనం మన పాపం విషయంలో గ్రహించగలిగే వారమే కాదు.

ఆయన వచ్చి, పాపమును గూర్చియూ నీతిని గూర్చియు తీర్పును గూర్చియూ లోకమును ఒప్పుకొనజేయును. లోకులు ఆయనయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు.

**ఒప్పుకొనజేయును** (యోహాను 16:7-11) 2 థెస్స 1:4-5లో - లోతైన ఒప్పుకోలు భావంతో పరిశుద్ధాత్మ ద్వారా సువార్త మన యొద్దకు వచ్చును.

దేవుడు మనతో మాట్లాడినప్పుడు మొదటగా మన పాపాన్ని ఒప్పింపజేసి, రక్షణ అవసరతను తెలియజేస్తాడు. పాపం గురించి నిరంతరం హెచ్చరిస్తూనే ఉంటాడు. మనం చేసిన పాపాలను చూపిస్తూనే ఉంటాడు. మనకు అవసరమైన సమాచారాన్నిచ్చి మనలను నడిపిస్తాడు. మరికొన్ని సార్లు మనలను ప్రోత్సహిస్తూ, సమాధాన మాటలను పలుకుతాడు. ప్రత్యేక పరిచర్యను మనం కొనసాగించాల్సిన అవసరం ఏర్పడినప్పుడు దానికి కావాల్సిన నడిపింపును, సామార్థ్యాన్నిస్తాడు అప్పుడు కూడా, మనకు తనను తాను ప్రత్యక్షపరచుకుంటాడు, మనం ఆరాధనలతో స్పందిస్తాము.

దేవుడు మనతో మాట్లాడినప్పుడు మనలోని పాపాన్ని చూపిస్తాడు. మనం రక్షణ అవసరాన్ని గుర్తించే విధంగా ముందు ఈ పనిని చేస్తాడు. అలాగే ఎవరైతే రక్షణ ఉచిత పరంగా పొందిన వారిలో కూడా వారిలో ఉన్న పాపాన్ని తేలియజేస్తాడు. వారు పశ్చాత్తాపడి పాపాన్ని ఒప్పుకొనేందుకు సమస్య ఎక్కడోస్తుందంటే వింటూ విగతాది వినం. డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి, ఎంత వ్యాయామం చేయాలో చెబుతాడు, దానిని అనుసరించడం మన ఇష్టం బలవంతంగా ఆచరింపచేయలేడు.

పరిశుద్ధాత్ముడు నాలోని పాపాన్ని ఒప్పింపచేసినప్పుడు, నేను దేవుని ఆత్మను గుర్తించడం నేర్చుకున్నాను నా మనస్సాక్షి ద్వారా ముందుగానే నన్ను హెచ్చరిస్తాడు. నేను పాపం చేసినప్పుడు ఆయన నన్ను దహిస్తాడు మనం ఆయన నుండి ఇలాంటి మాటలను వినుటకు ఇష్టపడకపోవచ్చును గాని పాపాన్ని మన దృష్టికి తీసుకొని వచ్చినందుకు మనం ఆయనకు వందనాలు చెల్లించాలి. ఆయన మనలను హెచ్చరించకపోతే ఏమి జరిగేదో ఒక్కసారి ఆలోచించుము.

దేవుడు మనతో మాట్లాడునప్పుడు మనకు తెలియజేసే రెండవ విషయం **సమాచారం మరియు నడిపింపు.** అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మవచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును ఆయన తనంతట తానే ఏమియు భోదింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు

సంగతులను మాకు తెలియజేయును" (యోహాను 16:13) అని యేసు సెలవిచ్చెను.

ఈ విషయంలో బైబిలో అనేక ఉదాహారణలు గలవు. యెరూషలేములో ఏమి జరుగును తనకు ముందే పరివుద్ధాత్ముడు హెచ్చరించాడని పౌలు చెప్పెను (అ.కా. 20:22-23) వారు క్రీస్తు మనస్సును కలిగి ఉన్నారని 1కొరింథి సంఘానికి జ్ఞాపకం చేశాడు (2:16) యేసేపు ఫరో కలలను విని దాని భావాన్ని దేవుడు సెలవివ్వగా వివరించెను. దానియేలు నెబుకద్నేజర్‌కలను విని దాని భావాన్ని దేవుడు బయలుపరచగా వివరించాడు. యాకోబు (ఆది. 46:2), సమూయేలు (2 సమూ 23:2) ఇద్దరు కూడా దేవుడు నడిపించాడు అని సాక్ష్యమిచ్చాడు. దేవాలయంలో తల్లిదండ్రులతో ఉన్న యేసును సుమియోను కనుగొని ఆత్మచే ప్రవచించెను (లూకా 2:25:28). ఆయన ఆత్మ నడిపంపును బట్టి దేవుడు తన ప్రజలకు మార్గం సరాళం చేస్తాడు (మార్కు 2:8, యోహా 13:21) దేవుడు అననీయతో మాట్లాడి అంధుడైన పౌలు ముందుకు నడిపించాడు (అ.కా. 9:11-15).

23 ఏండ్ల క్రితం, నెనెక్కడ పరిచర్యచేయాలో ఆ సంఘాన్ని నాకు చూపించమని దేవుని వెదకుచూ ఉంటిని పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక సంఘం వారు వాక్యం అందిచమని మమ్మల్ని ఆహ్వానించారు. అక్కడికి వెళ్ళుము ఇది దేవుని చిత్తమా కాదా అని మేమేరగము అయినా ముందుకుసాగాము వారు మమ్ముల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ నిర్ణయాన్ని బట్టి నేను ఎంతో అలజడి చెందాను, వెళ్ళాలో లేదో నిశ్చయించుకోలేక సతమతమైయ్యాము. ఫోన్ చేశారు ఈ విషయాన్ని తేల్చుకోవడానికి, నేనైతే రావడం లేదని చెప్పేశాను. కాపరిగా తిరిగి వెళ్ళడానికే నాకిష్టముండెను డోయేల్స్ టౌన్‌లో మేయిన్ స్ట్రీటు బాప్టిస్టు సంఘం గురించి నేనెప్పుడు వినలేదు. ఆరు మాసాల అనంతరం, దేవుడు మమ్ములను ఆచోటికి పంపించాడు. ఆ సంఘంలో 51శాతం మాత్రమే మేము కావాలని కోరుకున్నారు.సంఘ శాఖకు సంబంధించిన నాయకులు ఆ సంఘంలో చేరవద్దన్నారు. అనేక సమస్యలతో సతమతమౌతున్న సంఘమది చెప్పారు. అయితే అక్కడే పని చేయాలని దేవుడు నడిపిస్తున్నాడని నాకు తెలిసింది. కాబట్టి దేవుని మాట వినడం, ఆయన నడిపింపును గ్రహించడం చాలా ముఖ్యం.

పెద్ద పెద్ద నిర్ణయాలకే ఈ సూత్రం వర్తించాదా, చిన్న చిన్న నిర్ణయాలకు కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. ఎన్నో సార్లు తాళపు చెవులను ఎక్కడ పెట్టిన మరచిపోతుంటాను, అక్కడ ఇక్కడ వెదికాక నిశ్చలంగా ఉండి ప్రార్థిస్తాను, కాసేపటికే అవెక్కడున్నాయో తేలికగా నా మనసులో మొదలుతుంది. కాబట్టి దేవుడు ఏ విషయాలను మాట్లాడుతాడు అని నీవు తలంచినప్పుడు, ఆయన ఒప్పింపజేస్తాడు, మరియు సమాచారాన్ని నడిపింపునిస్తాడు, అంతేగాక ప్రోత్సహిస్తాడు.

దేవుడు కేవలం సమాచారాన్ని మాత్రమే అందించాడు, ఆయన ఆదరణ మాటలను పలుకుతాడు. ప్రోత్సహించే, సమాధనామిచ్చే బలాన్నిచ్చే మాటలను పలుకుతాడు (యోహా 14:27, ఫిలి 4:6-7) మా సంఘం గురించి శాంతి సమాధానాన్ని, ప్రోత్సహాన్ని దేవుడు నాకిచ్చాడు. చిన్న మందగా కూడినప్పుటికీ, ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ నన్ను అక్కడే కొనసాగమని దేవుడు చెప్పాడు.

కాబట్టి, దేవుడు ఒప్పింపజేస్తాడు సమాచారాన్నిస్తాడు, ప్రోత్సహిస్తాడు, అంతేగాక ఆయన అప్పగించిన పరిచర్యను ఏ **విధంగా ముందుకు తీసుకపోవాలో మనకు తెలియజేస్తాడు.** ఆయన స్వరము ప్రజలను పరిచర్యకు పిలుస్తుంది. (1తిమో 1:12; 2-7) అలాపిలువబడిన వారికి ఏమి చెప్పాలో కూడా బోధిస్తాడు. దానికి మోషే ఒక మాదిరి (నిర్గమ 4:10-12) కచ్చితంగా, అధ్యాత్మిక విషయాలను ఒకరిలో నీవు ఇంతకు ముందు ఎన్నడు ఆలోచించని ఒక విషయాన్ని వివరించడం చూస్తావు.

నేను బోధించునప్పుడు, ప్రకటించునప్పుడు, సరైన పదాలను ఇవ్వమని దేవుని అడుగుతాను, అందుకే నేను మొదలుపెట్టకముందు ప్రార్థిస్తాను. ప్రతి ఒక్కరు / నీ మాటలను వినునట్టి చక్కని మాటలను దయచేయమని ప్రార్థిస్తాను. ఆయన మాటలను నేను వినాల్సిన అవసరం ఉంది. ఆయన చెప్పగా నీవు వినునప్పుడు ఆయన మాటలనే నీవు వినాలి.

ఆఖరుగా, ఆయన మాటలు ఆయనను ప్రత్యక్షపరుస్తాయి. దేవుడు ఎంత శక్తిమంతుడో, మహిమనీయుడు ఆశ్చర్యకరుడో మనకు ప్రత్యక్షపరుస్తాయి ఆయన మాటలు పరిశుద్ధాత్మని ద్వారా ఆయన తన్ను తాను ప్రత్యక్షపరుచుకుంటాయి

దానికి స్పందనగా ఆనందిస్తూ, స్తుతిస్తూ ఆరంభిస్తాము.

కొన్ని సార్లు మన ఆత్మ దేవుని ప్రేమతో ముగ్దులమైపోయి, దేవుని లోతైన ప్రేమకై ఆశర్యచకితులమౌతాము, దేవుడు మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడో వ్యక్తం చేసినప్పుడు ఉబ్బితబ్బిబైపోతాం. అలాంటి సమయంలో మన సహాజస్పందన ఆయనను ఆరాధించుట తిరిగి ఆయనను ప్రేమించుట.

**దేవుని స్వరాన్ని వినుటకు నేనేమి చేయాలి?** దేవుడు మనతో మాట్లాడుతాడు అని ఇంతవరకు చూశాము, ఇప్పుడు మన భాద్యత ఏమిటంటే ఆయన మాట వినుట దేవుడు నాలో మాట్లాడుతాడు గనుక ఆయన స్వరాన్ని వినుటకు నేనేమి చేయాలి ? ప్రతిరోజు ఉదయం బైబిల్లోంచి కొన్ని వచనాలను చదవడం కాదు దేవుని స్వరాన్ని వినడం అంటే దేవుని స్వరాన్ని వినుటకు ముందుగా కావాలనిపించి **రక్షణ,** పాపం మనలను దేవుని నుండి వేరు పరుస్తుంది గనుక మనం ఆధ్యత్మికంగా అంధులమే కాదు ఆధ్యత్మికంగా చెవిటివారము కూడాను మనకు దేవుని సందేశాన్ని అందించేది మనలో ఉండే దేవుని ఆత్మ గనుక, దేవుని ఆత్మ మనలో ఉంటే తప్ప మనం సమాచారాన్ని స్వీకరించలేము.

అయితే యేసును మనము రక్షకుడిగా అంగీకరించినంత మాత్రనా, మనలో పరిశుద్ధాత్ముడు ఉన్నంత మాత్రానా మనం ఆయన స్వరాన్ని ఎల్లప్పుడు వినగలం అనుకోరాదు. పాపము, తిరుగుబాటు, అవిధేయత, స్వార్థం, సోమరితనము, మొదలగున్నవి ఆత్మను ఆర్పివేయగలవు. పాపం చేసినప్పుడు మనం పరిశుద్ధాత్మను పోగొట్టుకొము గాని దేవునితో సంభాషణ తెగిపోతుంది కాబట్టి ఆయనను వెంబడించే **శిష్యులుగా** ఉండాలి ఆయననుండి క్రమంగా వినేలా.

మనం యేసుని రక్షకునిగా అంగీకరించినప్పుడు, మన జీవితంలో ఆయనకే మొదటి స్థానం ఇవ్వాలి, ఒప్పుకొని పాపం మనలో ఉండకూడదు. అప్పుడు ఆయన స్వరాన్ని వినగలము. ఆయన సత్యాన్ని చూడగల్గునట్లు దేవుడు సహ జాతీతంగా మన ఆధ్యాత్మిక నేత్రాలను తెరుస్తాడు. అలాగే ఆయన మన ఆధ్యత్మిక చెవులను కూడా తెరుస్తాడు అప్పుడు ఆయన స్వరాన్ని మనం వినగలము. యెహెజ్కేలు 12:2 ఈవిధంగా హెచ్చరిస్తుంది - చూచుకన్నులు గలిగియు చూడకయున్నారు. వినుచెవులు కలిగియు వినకయున్నారు. ఈ వాక్యము ఎంత

ముఖ్యమంటే సువార్తలో ఏడుసార్లు వక్కానించబడింది. అలాగే ప్రకటన గ్రంథంలో ఏడుసార్లు వక్కాణింపబడింది. కాబట్టి మనం దేవుని స్వరాన్ని వినకముందు, ఆయన ఆత్మ మనలో ఉండాలి అలాగే ఆయన మట్లాడగా వినుటకు మధ్యలో అడ్డుగోడలు ఏమియు ఉండకూడదు. ఆయన స్వరాన్ని వినుటకు స్వచ్ఛందంగా మనం కోరుకోవాలి.

**దేవుని స్వరాన్ని వినకుండ మనలను ఏమి చేస్తుంది?** మనకు దేవునిలో ఉన్న సంబంధానికి విఘాతం కల్గించే విషయాలు అనేకం అందులో ఒకటి **దృష్టిని మరలించడం.** లూకా 10:34 ఇలా చెబుతుంది మార్త యేసు మాటలను వినకుండా భోజనం సిద్ధపరచాలనే దృష్టి మరలింపు సమస్యతో భాధపడింది. దేవునిలో సమయాన్ని గడుపుటకు మనం సమయాన్ని కేటాయించకపోతే, ఆయన స్వరాన్ని వినలేము. ఆయన గోలపెట్టి ఆయన మాటా వినాలని తొందరచేయదు ఆయన స్వరాన్ని వినుటకు మనం సిద్ధంగా ఉన్నంతవరకు ఆయన మనకోసము కనిపెట్టుతాడు, అది ఎంత సమయం అయినా కాని

కొన్నిసార్లు, రోజుల్లో నేను ఎంత తీరిక లేకున్న ఉన్నప్పటికీ, ఆయనతో నాకున్న సంబంధాన్ని నిర్లక్ష్యం చేసినప్పటికీ, రాత్రి నేను మేల్కోని ఉండి, అలా పడుకుని ఉంటాను ఏ కారణం లేకున్నా ఆ సమయాన్ని ప్రార్థించుటకు, దేవునిలో సంబంధాన్ని పునరుద్ధరించుకొనుటకు వాడు కోవడం నేర్చుకున్నాను. ఆయనతో ఉండుటకు నన్ను రమ్మని పిలుచుకునే తీరు అది నాభార్య నాన్సీతో నేను సమయాన్ని గడపకుండా నిర్ణక్ష్యం చేసినప్పుడు, రాత్రి పూట నన్ను లేపకుండా, నేను నిర్లక్ష్యం చేస్తున్నాననే విషయాన్ని చెప్పకనే చెబుతుంది. ఇప్పడీ దేవుడు నీతో నీ నిర్లక్ష్యాన్ని జ్ఞాపకం చేస్తున్నాడా? ఆయన ఏమి చెబుతున్నాడో వినుము ? మార్టిన్ లూథర్ గారు ఇలా అన్నారు. రోజుకు మూడు గంటలకంటె తక్కువగా ప్రార్థన చేయకుండా, ఎంత పని వత్తిడి ఉన్నా, ఉండలేను”

చార్లెస్ స్పర్జన్ ఇలా అన్నాడు – “ఒక రోజులో ప్రార్థన లేకుండా అరగంట గడిపినా నాలో ఏదో పొరపాటు జరిగిందని భావిస్తాను. మనకు తీరిక లేకుండా ఉన్నప్పుడు కూడా దేవుని స్వరాన్ని వినుటకు మనం నేర్చుకోవాలి.

దేవుని స్వరము వినకుండా మనకు విఘాతం కలిగించె రెండవ విషయం

**నిరుత్సాహం.** కీర్తనాకారుడు ఈ విధంగా ఆర్తధ్వనిచేశాడు నా దేవా, పగలు నేను మొఱ్ఱపెట్టుచున్నాను, రాత్రి వేళను నేను మౌనంగా ఉండుట లేదు అయినను నీవు నా మొఱ వినివున్నావు. మనం ప్రార్థించినట్లుగా జరుగునప్పుడు, ప్రార్థించుట మాని, దేవుని నుండి వైదొలగుతాము. ఎవరి నుండైనా మనకు బాధకలిగితే ఆ వ్యక్తి నుండి దూరంగాఉంటాము.

దానియేలు దేవుని నుండి జవాబు పొందకముందు మూడు వారాలు ప్రార్థించడం జరిగింది (దాని 10:12-14). మనం కొన్ని సార్లు మూడు సంవత్సరాలు లేదా ముప్పది సంవత్సరాలు ప్రార్థించాల్సిరావొచ్చును. అష్షూరువారు యోనా కుటుంబాన్ని నాశనం చేశారు. అందుకే యోనా నీనివె పట్టణానికి సువార్తను అందించుటకు వెళ్ళలేదు. యోనా దేవుని మాటను వినలేదు.

ఒకసారి ఏమి జరిగిందంటే నూతన క్రైస్తవునిగా నేను నాకు అతి ప్రాముఖ్యమైన దానిని గురించి ప్రార్థించాను, దేవుడు దానిని నిమిత్తం నన్ను అడగమన్నాడనిపించింది, నేను ప్రార్థించి నమ్మితే నాకు దాని దేవుడు చేస్తాడు. అయితే ఎంతగా ప్రార్థించిన నా ప్రార్థనకు జవాబురాలేదు నేను నిరాశచెందాను, ఎటుతోచలేదు. ఆయన చిత్తం నేను నిరుత్సాహానికి గురైనాను. ఆయన నుండి వైదొలగడమా లేదు ఆయన మీద నమ్మకం ఉంచి ముందుకు సాగడమా?

దేవుని స్వరాన్ని వినకుండా అడ్డుకునే మాలో విషయము **అవిశ్వాసము** బైబిలు నాలుగుసార్లు ఈ విధంగా చెబుతుంది. "నేడు మిరాయన శబ్దమును వినిన యెడల " (హెబ్రీ 3:75, 15, 4:7, కీర్తనలు 95:7) ఆయన స్వరాన్ని వినాలని మనం నిర్ణయించుకోవడం మన ఇష్టం ఆయనతో నేరుగా, ఇతరులతో కాదు, నీ అపనమ్మకాన్ని ఒప్పుకొనుము, దేవుని క్షమాపణ అడుగుము.

**మనం వినకపోయినప్పుడు మనలో శ్రద్ధను పుట్టించుటకు ఆయన ఏమి చేస్తాడు.** దేవుడు నమ్మదగిన వాడు మనం ఆయన స్వరాన్ని వినాలని కోరుతాడు. మనం ఆయన చెప్పగా విననప్పుడు వినేలా చేయుటకు పూనుకుంటాడు. నా కంప్యూటర్ సిగ్నల్ అందుబాటులో లేనప్పుడు అలర్ట్ నోటీసు ఇస్తుంది. అలాగే దేవుడు కూడా దేవుని మాట వినవొల్లని ఆత్మకు కూడ సిగ్నల్ పోయాయని అలర్ట్ నోటీసు ఇస్తాడు.

ఈ సందేశం మనసులో అలజడితో రావోచ్చును. ఆహోష్వేరోషుకు దేవుడు ఒక సందేశాన్ని అందించుటకు ఆ రాత్రి అతనికి నిద్రపట్టకుండా చేశాడు (ఎస్తేరు 6:1) నీలో **కలవరం కలిగి, మనసులో వేదన కలుగుతుంటే** ఒకటి సరిగ్గా లేదనిపిస్తుంది. అదే దేవుని హెచ్చరిక అని గ్రహించుము. ఆయన ఏమి చెబుతున్నాడో వినుము.

మాలో సందేశం ఏదనగా **మనం సలహా అడగకముందే ఒక వ్యక్తి నాకు సలహా ఇచ్చినప్పుడు** అది హెచ్చరిక కావోచ్చును సరిదిద్దేందుకు కావోచ్చును. బత్సెబతో దావీదు పాపం చేశాక దేవుడు నాతానును దావీదు నొద్దకు పంపించాడు. ఎందుకంటే దావీదు ఆ పాపాన్ని ఒప్పుకోలేదు (2 సమూ 12:1) అలా అడుగకముందే ఇచ్చే సలహాలు అని అభినందించేసేవి కావొచ్చును లేదా ప్రశంసించేవి కావోచ్చును లేదా ఆమోదించేవి కావోచ్చను. అలాంటి మాటలు మన దృష్టిని మనమీద దేవుని మీద మళ్లించుటకు ఉపయోగపడతాయి.

దేవుని యొద్దనుండి వచ్చే మూడవరకమైన సందేశమేదనగా **మంచిది లేదా చెడ్డవైన అసాధారణ పరిస్థితులు** కొరింథీయులలో ఉన్న ఒప్పుకోని పాపం గురించి పౌలు వారిని జాగురూకులను చేసాడు. అనేకులు రోగులై ఉండిరి, మరి కొంతమంది చనిపోయారు (1కొరింథీ 12:29-30) వ్యాధులు, ప్రమాదాలు, అప్పుల బాధలు అపజయాలు, విడాకులు నిరుత్సాహాలు ఇవన్నియు మనలను తిరిగి దేవుని మీద దృష్టిపెట్టేలా చేస్తాయి. ఋణాత్మకమైన పరిస్థితులను వాడి దేవుడు మనలను తన వైపు త్రిప్పుకుంటాడని కాదుగాని కొన్ని సార్లు ఇలా కూడా చేస్తాడు అని అర్థం.

దేవుడు అనుకూల ప్రతికూల పరిస్థితులను వాడుకొని మనలను తన వైపు త్రిప్పుకుంటాడు. మరలా ఆయన స్వరాన్ని వినేలా చేయుటకు దేవుడు కొన్ని సార్లు **ఆశీర్వాదాలను** కూడా పంపిస్తాడు (రోమ 2:4) కాబట్టి, చూడండీ, ఆత్మలో కలవరం ద్వారా, అడుగకముందే ఇచ్చే సలహాల ద్వారా, అసాధారణ పరిస్థితుల ద్వారా, మంచి లేదా చెడ్డవి, అలాగే **జవాబురాని ప్రార్థన ద్వారా** కూడా మనలను ఆయన స్వరం వినేలా శ్రద్ధ చూపువారిగా చేయవచ్చును.

కొన్నిసార్లు పరలోకం మాయబడింది, దేవుడుమన మాటలను

వినుటలేదనిపిస్తుంది. ఆయనతో సంబంధం కలిగి ఉండుటకు శ్రద్ధచూపమని దేవుడు కోరుతున్నాడు. జవాబుంచి ప్రార్థనలకు ఇదే కారణం అని మనం చెప్పజాలము కాని, ఆయన స్వరాన్ని ఎట్లాగైనా వినాలనే ఆతృత మనలో కలిగి, మన జీవితాలను పరీక్షించుకుని ఆయనకు అతి దగ్గరగా వచ్చి ఆయన స్వరాన్ని వినేలా చేస్తాడు.

**దేవుని స్వరాన్ని వినుటకు మనం చెల్లించాల్సిన మూల్యం.** దేవుని స్వరాన్ని వినుటకు మనం ఏమి చేయాలి ? వినుట అనగా **విధేయత చూపుతానని సమర్పించుకోవాలి.** విధేయుత చూపాలి అంటే మనం వినాలి. అయితే నేను విధేయత చూపుతాను అని కచ్చితంగా ఒప్పుకుంటే తప్ప వినలేవు "వినుట" కేవలం వినడమే కాదు, విధేయత కూడా అ మాటలో ఇమిడి ఉంది. "వింటున్నావా?" అని అని తల్లిదండ్రులు బిడ్డలతో అంటే అర్థం "అలాగున చేస్తావా" అని వినిన ప్రకారం చేయడమే వినుట అనే ప్రాధాన్యమైన విషయాన్ని తెలియజేస్తుంది.

ఆయన మనతో మాట్లాడకముందు, ఆయన మాట చొప్పున చేస్తాము అని ఒప్పుకోవాలి, ముందు విని, ఆ తరువాత చూద్దాం అనడం కాదు. ఆయన చిత్తాన్ని మనకు ఎందుకు బయలుపరుస్తాడంటే, వాటిని తెరుస్తామని, దానిని గురించి ఆలోచిస్తామని తేరుస్తామని, దానిని గురించి ఆలోచిస్తామని కాదు. విధేయత హృదయం ఉందని ఆయన గ్రహిస్తేనే మనతో మాట్లాడుతాడు ఆయన గ్రహిస్తేనే మనతో మాట్లాడుతాడు (హెబ్రీ 3:7-8) వినుట అనగా విధేయతచూపుతాను అనే సమర్పణ కలిగి ఉండుట. వినడం ఎంతో ఖరీదుతో కూడినది.

వినడం అంటే **మూల్యం చెల్లించుటకు ఒప్పుకొనుట**. మన ప్రణాళికలో ఇమడని ఒప్పుకొనుట. మన ప్రణాళికలో ఇమడని విషయాలను చేయమని దేవుడు తనకు తోడుగా మనలను పిలుస్తాడు. హోషేయ దేవునికి విధేయుడనౌతానని ఒప్పుకున్నాడు, జారస్త్రీని పెండ్లి చేసుకున్నాడు (హోషేయ1:1-3) యిర్మీయా కౄరంగా హింసింపబడ్డాడు, నగ్నంగా మూడు సంవత్సరాలు చెప్పులు లేకాండా యెరూషలేములో తిరిగాడు (యెష 20:3-5),

దేవుని మాటలను వినడం అనగా విధేయుత చూపుటకు సమర్పించుకొనుట, ఖరీదు ఎంతైనా పర్వలేదు.

దేవుడు ఆయన స్వరాన్ని వినమని పంపించే హెచ్చరికలను గమనించి వినుటకే సిద్ధంగా ఉండుము ఆయన నీ ఆత్మలో కలవరం, మరోవ్యక్తి ద్వారా అడుగకముందే ఇచ్చే సలహాలద్వారా అసాధారణ పరిస్థితుల ద్వారా (మంచివి, చెడ్డవి) లేదా జవాబివ్వని ప్రార్థన ద్వారా ఆయన నిన్ను హెచ్చరిస్తున్నాడా ? ఇప్పుడు నీవు ఇలాంటివి ఏవైనా అనుభవిస్తున్నావా ?

ఆయన నీతో చెప్పకముందే ఆయన చెప్పినట్లు చేస్తాననే నిర్ణయానికి రావాలి కొన్ని విషయాలు నీకు నచ్చినవి, ఇష్టమైనవి కావోచ్చును అర్థం చేసుకొనుటకు మరియు చేయుటకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. దేవుని స్వరాన్ని వినుటకు మూల్యం చెల్లించుటకు నీవు సిద్ధంగా ఉన్నావా? ఆయన చెప్పినట్లు నడుచుకొనుటకు, ఏది ఏమైనా, నీవు సిద్ధమేనా !

**దేవుని స్వరాన్ని వినుట వలన ప్రయోజనాలు–** మనం ఆయన మాట విన్నప్పుడు ఆయన **మన మార్గాన్ని** చూపిస్తాడు. ఆయన నడిపిస్తాడు. అవసరమైన సూచనలు ఇచ్చి మార్గాన్ని చూపిస్తాడు (యెష 30:21) మోషే, అబ్రహాము, యోసేపు, దానియేలు, దావీదు మున్నగు వారి జీవితంలో ఈ విషయాన్ని చూస్తాము.

మరో ప్రయోజనం, దేవుని స్వరం వినుట వలన కలిగేది, **అంతరంగంలో సమాధానం.** ఆయనతో అనోన్య సంబంధాన్ని కలిగిన ఉండుట వలన ఈ సమాధానం కలుగుతుంది. మనం దేవుని చిత్తంలో ఉన్నామని ఎరిగి, ఆయన మనలను నడిపిస్తున్నాడని ఎరుగుట వలన సమాధానం కలుగుతుంది (యోహాను14:27), అన్నింటికి మించి, నీవు ప్రేమించువానిపట్ల విధేయత హృదయంలో నీవు విన్నప్పుడు ఆయన నీకు లోతైన నిశ్చయత మరియు నిలిచివుండే విశ్రాంతి భావన కలుగుతుంది ఎలాంటి వత్తిడికి గురికావు ఎలాంటి తికమక మనసుల్లోకి రాదు. అలాగే దేవుని స్వరాన్ని వినుట వలన **సానుకూల దృక్పథం** కలుగుతుంది. దేవుడు సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొని నిమంత్రిస్తున్నాడనే వైఖరీ కలుగుతుంది (లూకా 2:9, 1:45).

దేవుని స్వరాన్ని బాగా వినుటకు నీవు నేర్చుకున్నప్పుడు **వ్యక్తిగత అన్యోన్యత**

పెరుగుతుంది. ఆయన మనలో, మనం ఆయనతో భావనలను పంచుకున్నప్పుడు లోతైన సంబంధం మవుతుంది. (కీర్త 32:8–9) మరో విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి, మనం దేవుని స్వరాన్ని విన్నప్పుడు మనలో ప్రతీకరణ భావన కలుగుతుంది. ఆయన మనలో ఉన్న పాపాన్ని గుర్తుచేసినప్పుడు దానిని మనం ఒప్పుకున్నప్పుడు, **పవిత్రతభావన అంతరంగంలో కలుగుతుంది** ఆయన మనలో ఉత్సహాన్ని, ఆసక్తిని ద్వగుణీకృతం చేస్తాడు. ఆయనతో సహవాసం సన్నిహితం పెరుగుతుంది. మనం ఆయనచే అంగీకరించాలమనే భావనతో పాటు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

వినుట వలన **విధేయత చూపాలనే ఆసక్తికూడా అధికమవుతుంది.** అంతరంగంలో దేవుడు పనిచేస్తాడు. మనలో ఉత్సహాన్ని నింపుతాడు. ఆయన మననుండి ఏమి కోరుతున్నాడో ఆ విధంగా నడుచుకోనుటకు మనలను ప్రేరేపిస్తాడు, పురికోల్పుతాడు ఆఖరుగా, దేవుని స్వరాన్ని వినినప్పుడు **ఇతరుల మాటను కూడా వినగలుగుతాము.** బాలుడైన సమూయేలుతో దేవుడు మాట్లాడినప్పుడు, అనుభవజ్ఞుడైన ఏలీ దేవుని స్వరాన్ని ఏ విధంగా గుర్తించాలో విధేయత చూపాలో నేర్పించాడు. (1 సమూ 3:8–9).

ఇలాంటి అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నప్పుడు, ఒకడు దేవుని మాట వినకుండా ఎలాగు కాలం గడుపుతాడు ? ప్రభువులకు ప్రభువు, రాజులకు రాజు, సర్వసృష్టికర్తయైన దేవుని స్వరాన్ని వినుటకంటె శ్రేష్టంగా సమయాన్ని ఏ విధంగా సద్వినియోగ పరుచుకోగలము ?

**మనం వినే నకిలీ స్వరాలు –** మనలను తికమకపెట్టి, వక్రమార్గలలో నడిపించే నకిలీస్వరాలు మూడు ఉన్నవి మొదటిది, **శరీర స్వరము** అని రోమా 8:5–8లో పౌలు తెలియజేస్తున్నాడు. పాపము చేయుటకు మనలను పురికోల్పేది. శరీరము ఆత్మకు వ్యతిరేకమైనది శరీరం దేవుని నీతికి లోబడదు (యాకోబు 1:13–14) శరీరం యొక్క కోరికలు ఎంతో బలమైనవి విశేషంగా గతంలో వాటి ఆధిపత్యం క్రింద మనం ఉన్నట్లయితే దేవుని వాక్యం ఏమి చెబుతుందో వినుట ద్వారా, మనలో ఉన్న దేవుని ఆత్మ ఒప్పింపచేసిన విధంగా వినుట ద్వారా మనం స్వీయకేంద్రత స్వరాన్ని తేలికగా గుర్తుపట్టవచ్చును. రెండవ స్వరము, **లోక స్వరము.**

లోక వ్యవస్థ దానిలోని విలువలు, ఆలోచనలతో మన పాప స్వభావాన్ని తన వశం చేసుకోగలడు. యోహాను లోకమును గాని దాని వ్యవస్థలను గాని ప్రేమించకూడదని హెచ్చరిస్తున్నాడు దేవుని ప్రేమ మీదగని, ఆయన వాక్యం మీద గాని ఆధారపడి లోకవ్యవస్థ లేదు (1 యోహాను 2:15-17) ప్రతిరోజు మనం ఏమి చూస్తున్నమో, ఏమి వింటున్నామో, వేటిని మనం చదువుతున్నామో వాటి నుండి మనకు ఈ స్వరం వినిపిస్తుంది. ఇతరుల నుండి ఇతర మధ్యవర్తుల నుండి, మనకంటె బాగా ఉన్నారని మన ఎవరిని బట్టి అసూయ చెందుతున్నామో వారి నుండి వినబడుతుంది.

మన చుట్టూ జరుగుచున్న వింతలు, విశేషాలు మనలను ఎంతగానో ఆకట్టుకోవచ్చును. అవి మన ప్రవర్తనను, ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. అవి మనలను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. కాబట్టి మనం జాగ్రత్తగా ఉండాలి బైబిలులో బయలు పరచబడిన దేవుని వాక్యాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేయాలి ఆత్మ నడిపింపుకు, హెచ్చరికలకు సున్నితంగా స్పందించాలి లోకస్వరము, శరీర స్వరం రెండు కలిసి మనకు వినబడితే ఇంకా మహా అపాయం శోధనం బలంగా ఉంటుంది.

మరో స్వరం, ఎంతో అపాయకరమైనది మరియు యుక్తిగలది **సాతాను స్వరము** అననీయ తాను అమ్మినభూమి వెల గురించి చెప్పేటప్పుడు సాతాను స్వరాన్ని విన్నారు (అ.కా. 5:3) సాతాను మనిషితో మాట్లాడవచ్చును. అరణ్యంలో 40 రోజులు ఉపవాస దీక్ష లో గడిపినప్పుడు సాతాను యేసుతో మాట్లాడెను (మత్త 4 అధ్యా) సాతాను ప్రజల హృదయాలలో మోసపు విత్తనాన్ని నాటుతాడు పౌలు చెప్పుచున్నాడు (2 కొరింథీ 11:3).

మనలను తికమక పెట్టుటకు, మోసం చేయుటకు, సాతాను నకిలీ స్వరాన్ని వినిపిస్తాడు, దేవుని స్వరంలా అనిపించే విధంగా అప్పుడు ఆ స్వరాన్ని విని ఆచరిస్తే ఫలితాలు భయంకరంగా ఉంటాయి స్నేహితునిలో, ప్రేమికునిలో వారు చెప్పేది వినుటకు సమయం తీసుకొనునట్లు జాగ్రత్తగా సమయం తీసుకొని వినాలి మనం దేవుని స్వరాన్ని గుర్తించుటకు మనం నేర్చుకున్నప్పుడు, ఆయన చెప్పినమాట చొప్పున నడుచుకొనుటకు సమర్పించుకొన్నప్పుడు, ఆయన స్వరాన్ని

గుర్తించగల్గుతాము. ఆయనతో మనకున్న సంబంధం ఎదుగుతూ ఉంటుంది. ఆయనకు మంచి సేవకులుగా మారుతాము కొన్ని సార్లు, అయితే, మనం వింటున్న స్వరం ఎవరిది అని కనిపెట్టుట కష్టమౌతుంది.

ఇస్కారియోతు యూదా సాతాను స్వరాన్ని విని యేసును అప్పగించాడు (మత్త 26:14-16) పేతురు సాతాను స్వరాన్ని విన గాల్గాడు, యేసు స్వరాన్ని నమ్మలేదు (మార్కు 8:31-33), కుష్టు వ్యధి గల వానిని యేసు స్వస్థపరిచాడు, ఎవ్వరితో ఆ విషయాన్ని చెప్పకూడదన్నాడు గాని ఆ వ్యక్తి సాతాను స్వరాన్ని విని అందరికి చెప్పాడు (మార్కు 1:40-45)

సాతాను చెప్పేదంతా అబద్ధము అది అతని స్వభావమని యేసు చెప్పచున్నాడు (యోహాను 8:44). సాతాను ఏ విధంగా అబద్ధం చెబుతాడు అని బైబిలు వివరంగా చెప్పడం లేదు గాని వ్యక్తి మనసులో ఆలోచనను చొప్పించడం ద్వారా చేస్తాడు అని మనం గ్రహించగలము (మార్కు 8:33) అదనంగా, అలాగే మనిషి మనసులో నుండి ఆలోచనలను కూడా తొలగించగలడు (మత్త 13:9).

ఆదాము హవ్వలలో జరిగించినట్లే సాతాను మానవులతో మాట్లాడేటప్పుడు యుక్తిగా, మోసకరంగా, నాశనం కలిగించేందుకే మాట్లాడుతాడు. మన అవసరమును మనకు మనమే ఏ విధంగా తీర్చుకోగలమో చెబుతాడు. దేవుని సమకూర్పు కోసం కనిపెట్టకుండా దోషం, అపజయం ఆలోచనలను మన మనస్సులో నాటుతాడు పాపపు క్రియలను సమర్థించుకునేలా ప్రోత్సహిస్తాడు, దేవుని చిత్తాన్ని బైబిలు అధికారాన్ని తక్కువ చేయుటే అతని ఉద్దేశము.

మానవుడు వినుటకు ఇష్టపడుతుంటే సాతాను మాట్లాడుటకు వెనుకాడడు టారోట్ కార్డులు, ఓజు బోర్డ్లు, ల్లాంటి రహస్య సమాచార మాధ్యమాలు ద్వారా సాతనుడు మానవులలో మాట్లాడుతాడు అంతేగాక పరిశుద్ధాత్మునివలె మనిషితో నేరుగా కూడా మాట్లాడగలడు (1 పేతురు 5:8). ఇది చాలా అపాయకరమైనది సాతాను ఒకే కాలంలో ఒకచోటే ఉంటాడు అయితే అపవిత్రత్మాల ద్వారా తన పనిని జరిగించుకుంటాడు. సాతాను మనతో నేరుగా మాట్లాడడం బహు అరుదుగాని మనలను హింసించుటకు ఇబ్బందుపెట్టుటకు అపవిత్రత్మాలను వాడుకుంటాడు, ఆ విధంగా తన పనిని కొనసాగిస్తాడు. సాతాడు మనతో

మాట్లాడుతాడు అంటే అపవిత్రాత్మలన్ని కలిసి సాతాను కొరకు కలిసి పనిచేస్తాయి అని అర్థం.

దావీదు తన వారి జనాభా లెక్కించాలనే అలోచన అపవిత్రాత్మ వలన కలిగినదే (1 దిన 21:1, 2 సమూ 24:1) అలాగే సౌలు దావీదుపట్ల అసూయ చెందడం కూడా (1 సమూ 16:14-23). అననీయ, సప్పీరాల అబద్ధం దర్యాప్తు అలాగే (అ. కా.. 5:3) సౌలు రాజు కర్ణపిసాచి యొద్దకు వెళ్ళి భవిష్యత్తును గురించి విచారించడం సాతాను పనే (1 సమూ 24:4-7) అందుకే ప్రియులారా, అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక యోహాను ఈ విధంగా వ్రాస్తున్నాడు- ప్రతి అత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించండి (1యోహా 4:1).

ముఖ్య విషయం ఏమనగా, సాతాను స్వరము ఏదో దేవుని స్వరము ఏదో మనం గుర్తు పట్టగల్గాలి ఏలాగు గుర్తుపట్టగలమో చూద్దాం.

**వినబడే స్వరము దేవునిదా ? లేదా సాతానుదా అని నేనెలా చెప్పగలను ?** దేవుని స్వరానికి, సాతాను స్వరానికి గల మొదటి తేడా ఏదనగా, **దేవుని స్వరము ఒప్పించజేస్తుంది, సాతాను స్వరము ఖండిస్తుంది.** దేవుడు పాపాన్ని గురించి మనతో మాట్లాడినప్పుడు మనం దోషులమని, పాపంతో నిండివున్న వారమని భావిస్తాము గాని దేవుడు ఇంకా మనలను ప్రేమిస్తున్నాడని గ్రహిస్తాము. అదే సాతాను స్వరమైతే ఖండిస్తుంది నిరాశ పరుస్తుంది. ఎన్నడు మెరుగుపడలేమని తేల్చి చెబుతుంది.

యేసు క్షమించి, పునరుద్ధరిస్తాడు, వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీని క్షమించి పునరుద్ధరించినట్లు " యేసు తలెత్తిచూసి, అమ్మా, వారెక్కడున్నారు. ఎవరును నీకు శిక్షవిధింపలేదా? అని అడిగినప్పుడు, ఆమె - లేదు ప్రభువా అమెను అందుకు యేసు నేనును నీకు శిక్ష చేయనని చెప్పెను" (యోహా 8:10-11) అదే సాతానుడైతే నిందిస్తాడు, మన దోషాన్ని వ్రేలెత్తి చూపుతాడు, అందుకే మోసగాడని అతని పేరు (ప్రక 12:10)

దేవుడు పాపాన్ని బయటికి చూపించి దానిని మనం ఒప్పుకునేలా, పశ్చాత్తాపపడేలా చేస్తాడు. పున:రుద్ధరించబడగలం అనే నిరీక్షణను అందిస్తాడు.

ఆయన మనదోషాన్ని నొక్కి చెప్పాడు, మన విఫలలను, అనర్హతను మనకు చూపి కృంగదీస్తాడు.

యేసు మనలను ఒప్పింపజేసినప్పుడు, ఒక నిర్థిష్టమైన పాపాన్ని మనకు చూపిస్తాడు. అదే సాతానైతే నిందించినప్పుడు మనలో ఏదో తెలియని దోషభావన కలుగుతుంది. నిరుత్సాహా, ఓటమి విఫలమైయ్యామనే భావన కలుగుతుంది. లేదా ఇంతకు ముందే ఒప్పుకోని క్షమాపణ పొందిన గత పాపాలను తిరిగి జ్ఞాపకం చేస్తాడు. దేవుడు ఎప్పుడో దానిని మరిచిపోయాడన్న వాస్తవాన్ని మరచి మనలను ఇబ్బంది పెడతాడు. రెండవ తేడా ఏమనగా, దేవుడు తేటపరుస్తాడు, సాతాను తికమక పెడతాడు. దేవుడు పాపాన్ని స్పష్టంగా, వెలుగులో చూపెడతాడు, సాతాను సుఖానుభూతి కోసమే అని మోసం చేసే పాపాన్ని పాపంగా చూపెడతాడు. మినహాయింపులను, సమర్థతను, ఇతరుల మీదికి నెట్టివేయడం తికమక పెట్టడంల్లాంటి లోక సంబంధమైన తెలివి తేటలను వాడి మనలను గందర గోళ పరిస్థితిలోకి నెట్టివేస్తాడు (యాకోబు 3:15). దేవుడు మాట్లాడినప్పుడు, సమస్తం అయన నియంత్రణలో ఉందనే భావనకలుగుతుంది (1 కొరింథీ 14:32). సాతాను ఉద్దేశం మనలను తన ఆధినంలోకి లాక్కోవడం బెదరగొట్టి భయాందోళనకు గురిచేయడం (2 తిమోతి 2:24-26). దేవుని స్వరము సమాధానాన్నిస్తుంది (ఫిలి 4:7). సాతాను స్వరము మనతో ఆత్మ చెప్పే విషయాలకు విరుద్ధంగా ఉంటుంది. కాబట్టి మనం దిక్కుతోచని స్థితిలో ఉ ంటాము. నీవు వినే స్వరం సణుగుడు, నీ ఆత్మలో ఒక విధమైన నిస్పృహ కలిగించేదై ఉంటే అది దేవుని స్వరము కాదు దేవుడు నీ ఆత్మలో నెమ్మదిని ఇస్తాడు.

తేడాను తెలుపుటకు మరో విధము; **దేవుడు నిశ్చయపరుస్తాడు, సాతాను పరస్పర విరుద్ధంగా మాట్లాడుతాడు** దేవుని స్వరము మనలో మాట్లాడునప్పుడు బైబిలు చెప్పిన ప్రకారం ఉండడం, దైవభక్తిలో ఏలాగు పెరగాలో సలహాలిస్తాడు. ఏది సత్యమైనదో, ఏవి ముఖ్యమైనవో ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో వాటి మీద ధ్యానముంచుడి అనే పౌలు పరీక్షలో నెగ్గుతుంది (ఫిలి 4:8-9).

అయితే సాతాను బైబిలులో చెప్పిన వాటికి విరుద్ధంగా మాట్లాడుతాడు, మన ఆత్మలో కలిగే హెచ్చరికను తూలనాడే కోరిక బలంగా ఉన్నప్పుడు పాపం వైపే మొగ్గుచూపుతాడు. అదనంగా, దేవుడు ఎంచుకుంటాడు సాతాను పట్టుకుంటాడు. దేవుని స్వరముమనకు స్వేచ్ఛను ఇస్తుంది. సాతాను స్వరము బంధిస్తుంది. సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును అని దేవుని స్వరము చెబితే సాతాను స్వరము మనలను ఎరవేసి గాలమేసి పట్టుకొని చెరపడుతుంది (2 తిమో 2:26).

సాతాను అంటాడు – "నీకిష్టమైనది, నీకు నచ్చినవి చేయుము." దేవుని స్వరము నీ ప్రవర్తన ఇతరుల మీద ఎలాంటి ప్రభావాన్ని చూపగలవో గమనించుము." నిస్వార్థంగా, త్యాగపూరితంగా జీవించుమని చెబుతుంది అదే సాతాను స్వర ఈ క్షణం కోసం జీవించుము, రేపటి గురించి ఆలోచించకుము; దేవుడు అంటాడు– "నిత్యత్వాన్ని దృష్టిలో పెట్టుకుని జీవించుము."

సాతాను అంటాడు – "ఇతరులు ఏమన్నా పట్టించుకోకు"

దేవుడు అంటాడు – "దైవ భక్తిగలవారి సలహాలను, సూచనలను స్వీకరించుము." సాతాను అంటాడు – "నీకు ఇతరుల సలహాలు అక్కర్లేదు, నీవు పెద్దవాడైపోయావు." దేవుడు అంటాడు – "నిరంతరం ఎదుగుతూ ఉండుము – యేసులో క్రమంగా మారుతూ ఉండుము."

వీటన్నింటిలో సాతాను సలహాలు మన శరీరానికి ఇష్టంగా ఉంటాయి. బంధకాలకు, ఓటమి వైపుకు నడిపిస్తాయి. దేవుని మాటలు స్వేచ్ఛను, జీవాన్నిస్తాయి.

అధనంగా, **దేవుడు నిరోధిస్తాడు, సాతాను నొక్కిపట్టేస్తాడు.** దేవుడు తన ప్రేమతో తన వైపులాక్కుంటాడు, అయనకోసము జీవించాలనే కోరికను మనలో ఉంచుతాడు. ఎందుకనగా క్రీస్తుప్రేమ మనలను బలవంతం చేస్తుంది. (2 కొరింథి 5:14). పాపం నుండి దూరమై దేవుని వెంబడించడం అంటే, నిజంగా మురికితో ఉన్నప్పుడు స్నానం చేసినట్లు, స్నానం చేశాక ఎంత హాయిగా, తాజాగా ఉంటుందో మనకు తెలుసు. సాతాను మాటలు అలాంటి అనుభవాన్ని తీసుకొనిరావు. మనలను నొక్కిపెట్టేసేలా నీవు చెండాలంగా ఉన్నావు అని నీమీదే నీకేరోత పుట్టిస్తాడు. మనకు సరైన అవగాహన లేకుండానే ఒక వస్తువును బలవంతంగా కొనిపించే సేల్స్‌మన్‌లాంటి వాడు సాతాను . సాతానుడు ఇదే అనుకూల సమయం ఇప్పుడే

కొనకపోతే సువర్ణావకాశం చేజారిపోతుంది, త్వరపడండి, కొనండి అని వెంటబడే రకం. అయితే దేవుడు మనలను గౌరవిస్తాడు. ఇబ్బంది పెట్టడు. వత్తిడి చేయడు ఆలోచించి నిర్ణయం తీసుకొనుటకు సమయాన్నిస్తాడు, త్వరపెట్టడు, కలవరు పెట్టడు, స్వీయనిర్ణయాన్ని వాడుకునేలా సహాయం చేస్తాడు.

దేవుని స్వరమేదో, సాతాను స్వరమేదో కనిపెట్టుటకు ఈ క్రింది విషయాలను పరిగణలోకి తీసుకొనుము.

1. **దేవుని వాక్యప్రకారం ఉన్నాదా? మాటలు బైబిలులోని సూత్రాలకు అనుగుణంగా చూపెట్టే పరిష్కారాలు ఉన్నావా?** బైబిలులో చెప్పిన దేనికైన విరుద్ధంగా ఈ స్వరం ఉందా ? యేసు ఆ విధంగా చేస్తాడా ?

2. **ఇది తెలివైన నిర్ణయమేనా** ? యేసు ఆమోదించే విధంగా ఈ పరిష్కారం ఉందా? నీ మనస్సు, నీ హృదయం అంగీకరిస్తున్నాయా ?

3. **ఈ పరిష్కారాన్ని వాడుకొని బయటపడగలననే ధైర్యము** – కృత నిశ్చయత నీకుందా ? దేవుడు నీ జీవితంలోకి పంపించే పరిష్కారమార్గమని నీవు చూడగలవా?

4. **ఇది దేవుడిచ్చిన పరిష్కారం అని నీవు భావిస్తున్నావా?** నీ హృదయంలో ఇది దేవుని చిత్తమనే భావన కలుగుతుందా ?

**5. ఈ పరిష్కారం దేవుని బిడ్డకు సరిపోతుందా** ? నీకు దేవుని గురించి తెలిసిన దాని ప్రకారం, ఈ పరిష్కారం దేవుని ప్రేమంటే, విశ్వసించే నమ్మే దేవుని బిడ్డకు సరిపోతుందా ?

**6. నీ జీవితంలో దేవుని ప్రణాళికకు ఈ పరిష్కారం సరిపోతుందా?** నీ జీవితానికి దేవుని నడిపింపు నిర్ధేశకత్వానికి సరిపోతుందా ?

**7. ఈ పరిష్కారం దేవుని మహిమపరుస్తుందా** ? సర్వశక్తిగల దేవునికి స్తుతి మహిమను తెస్తుందా? నీవు వింటున్న మాటలలో సాతాను స్వరంలో పైన చెప్పబడిన విషయాలను గుర్తించాలో ? దేవుని నుండి వచ్చేది కాక మరే స్వరాన్ని వినను అనే నిర్ణయానికి రమ్ము.

ఇప్పుడు నీవు దేవుని స్వరమేదో సాతాను స్వరమేదో సరిగ్గా కనుగొనగలవా?

నీవు నిజంగా దేవుని స్వరాన్ని మాత్రమే వినాలనుకుంటే, మోసపోవద్దనుకుంటే ఆయన నీకు విచక్షణాజ్ఞానాన్నిస్తాడు ఆయనను అడుగుము.

## అనుభంధం - 9
## ప్రకటన గ్రంథంలోవున్న సంఘాలనుండి పాఠాలు

ప్రకటన గ్రంథం 2-3 అధ్యాయాలలో పేర్కొనబడిన ఏడు సంఘాలు వాస్తవానికి 40 తేదా 50 ఏండ్ల క్రితం పౌలు లేదా అతని అనుచరులచే స్థాపించబడినవి. ఈ ఏడు సంఘాలు నేడు బాహ్యంగా పనిచేయుచూ, దేవుడు కోరిన విధంగా నడుచుకుంటూ ఉన్నవి గాని చాల మట్టుకు అలవాటుగా లేదా ప్రజల మెప్పు నిమిత్తం చేస్తున్నాయి. యేసుపట్ల భక్తిచేత మరియు ప్రేమచే పరిచర్య చేయాలని దేవుడు కోరుతున్నాడు. నేడు మనలనుండి కూడా ఆశించేది ఇదే.

### ఎఫెసీలోవున్న సంఘం -సరైనదానిని తప్పుడు ఉద్దేశంతో చేయుట

ఎఫెసీలోవున్న సంఘం (ప్రక 2:1-7) మొదటి ప్రేమను - యేసును విడిచిపెట్టిన సంఘంగా పేరుగాంచింది. ఆసియా ప్రాంతంలోని రోమ్ అధికారం క్రింద పట్టణాలలో ఇది పెద్దపట్టణము మరియు ముఖ్యపట్టణము ఓడరేవుగల ప్రదేశము. తాజా ఆలోచనలు, వేదాంత ధోరణులను, అవి ఎంత చెడుతో కూడినవైనా, పాపాభూయిష్టమైనా సరే, అనుసరించే ఆధునిక పట్టణము. ప్రపంచంలో ఏడు అద్భుతాలలో ఒకటైన 'డయానా' దేవత దేవాలయం ఇక్కడే ఉంది.

ప్రకటన గ్రంథం వ్రాయుటకు 45 సంవత్సరాల క్రితమే పౌలు ఎఫెసీలో సంఘాన్ని ఏర్పాటుచేసెను. మూడు సంవత్సరాల పాటు తన పరిచర్యకు కేంద్రంగా వాడుకున్నాడు (అపొ.కా. 18:19-21; 1కోరింథీ 16:8). తిమోతి కూడా అక్కడ పరిచర్య చేసేను (1 తిమోతి 1:3) అలాగే అపొస్తలుడైన యోహాను కూడా ఇక్కడ పరిచర్య చేసెను. యేసు తల్లియైన మరియతో కలిసి యోహాను ఇక్కడ నివాసం చేశాడని సాంప్రదాయం తెలుపుచున్నది. నూతన నిబంధనలోని నాలుగు గ్రంథాలు; ఎఫెసీ పత్రిక, 1, 2 తిమోతి పత్రికను మరియు ప్రకటన గ్రంథం. బహుశా యోహాను సువార్తకూడా మరియు 3 పత్రికలు కూడా ఇక్కడినుండే వ్రాయబడి ఉండవచ్చును.

యేసు తన చేతిల్లో కాపరులనందరిని మరియు సంఘాలను పట్టుకొని

ఉన్నావానిగా వర్ణింపబడెను. ఆయనకు మనందరిమీద సార్వభౌమత్వపు సంరక్షణను మరియు దైవిక అధికారము కలిగి ఉన్నాడు (ప్రకటన 2:1). నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును నేనెరుగుదును... నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును (2:2), నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే అపొస్తలులమని చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని కనుగొంటివి (2:2-3,6) అని సంఘము మెచ్చుకోబడినది. అయినను మొదట నీ కుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీ మీద తప్పు ఒక్కటి మోపవలసిఉన్నది (2:4). వారు సత్యము కొరకు నిలబడ్డారు, కష్టాలను సహించారు గాని యేసుసట్ల వారికున్న ప్రేమను వదిలివేశారు. వారికున్న మొదటి ప్రేమ చల్లారిపోయింది. వారు సరైన దానిని తప్పుడు ఉద్దేశంతో చేశారు. దేవుడు మనం ఆయన పరిచర్యలో ఎంత తీరికలేకుండా గడుపుతున్నామో అని చూడడు గాని యేసుపట్ల మనకున్న ప్రేమను భక్తిని చూస్తాడు.

ఇలాగే మనకు కూడా జరుగ వచ్చును. ఒక కాపరి లేదా సంఘం చేయాల్సిన పనులన్నింటిని చేస్తూ పోతాము గాని మనం ఆయనపట్ల ప్రేమచేత ప్రేరేపించబడి చేయము, యేసుక్రీస్తుపట్ల అంకితభావంతో పనిచేయము. నీవు బైబిలును పఠించేటప్పుడు లేదా ప్రార్థించేటప్పుడు నీ మనస్సు నిలకడగా ఉండుట లేదా? నీవు సరైనవి చెబుతూ, సరైనవే చేస్తూ వున్నప్పటికి యేసు నీ హృదయంలో మొదటి స్థానాన్ని కలిగి ఉన్నాడా? మనమేమి చేస్తున్నామో దానిని బట్టి దేవుడు మనలను మెచ్చుకోడు, ఎందుకు చేస్తున్నామో దానిని పరిగణలోకి తీసుకుంటాడు (1 కొరింథీ 3:10-15). యేసు నీ హృదయంలోకి చూసినప్పుడు ఆయనపట్ల నీ కున్న ప్రేమ నిన్ను నియంత్రించే బలమైన కారకము అని ఆయన తెలుసుకుంటాడా? నీవు చేస్తున్నది యేసుపట్ల నీ కున్న ప్రేమకొద్ది చేస్తున్నావా? ఇది చాలా ప్రాముఖ్యమైనది.

ఎఫెసీ సంఘం తన హెచ్చరిక మాటలను వినాలని పిలుపునిస్తున్నాడు. నీవు ఏ స్థితినుండి పడితివో అది జ్ఞాపకంచేసికొనుము. మారుమనస్సుపొంది ఆ మొదటి క్రియను చేయుము, లేనిచో దీపస్తంభమును దాని చోటినుండి తీసివేయుదును అని హెచ్చరిస్తున్నాడు. వారు మారుమనస్సు పొందినట్లుగా

సాంప్రదాయం చెబుతుంది. తరువాత కాలంలో ఇస్లాం ఈ ప్రాంతాన్ని ఆక్రమించి సంఘాలను క్రైస్తవులను నాశనం చేసింది. 600 సంవత్సరాలుగా ఎఫెసీ పట్టణము నిర్మానుష్యంగా, ఖాళీగా ఉంది.

**ఆరోగ్యకరమైన సంఘము:** యేసుపట్ల తమకున్న ప్రేమతో తప్ప మరే కారణంచే సేవ చేయదు. గర్వం, లోభం, తిరస్కరించబడతాననే భయంగాని లేకుండా, ఇతరుల మెప్పుకోరిగాని పరిచర్య చేయదు. ఆయన మనకు చేసిన దానిని బట్టి యేసుపట్ల ప్రేమతో పరిచర్యను కొనసాగిస్తుంది. మరే ఉద్దేశంతో కాదు.

### స్ముర్నలోవున్న సంఘంము – హింసలలో నమ్మకంగా ఉన్న సంఘము

స్ముర్నలోవున్న సంఘం సంపన్నమైనది మరియు నిరుపేద సంఘము (ప్రకటన 2:8–11). ఎఫెసీకు 40 మైళ్ళ ఉత్తరాన వెలసిన పట్టణం, ఇది కూడ ఓడ రేవుగల పట్టణమే. లక్షకు పైగా జనాభాగల మహా పట్టణం. శ త్రువుల దురాక్రమణకు గురై అనేక మారులు ధ్వంసం చేయబడిన పట్టణమిది, తరువాతపునర్మితమైనది సైబాల్ దేవత ఇక్కడ ఆరాధించబడుచుండెను. 'ప్రకృతిమాత' ని పునర్జీవం నింపే దేవతగా ప్రజలు కొలిచేవారు. ఇప్పటికే ఈ పట్టణం రెండులక్షలకు పైగా జనాభాతో ఉనికిలో ఉంది. పాలీకార్ప్ అను క్రీస్తు భక్తుడు క్రీ. శ. 70నుండి 155 వరకు జీవించెను. ఇతడు అపొస్తలుడైన యోహాను శిష్యుడు మరియు ఇగ్నాషియస్ మిత్రుడు. పోతినస్, ఐరేనియస్‌లకు అతడు గురువు. ఇతడు ఆదిమ సంఘాన్ని ఎంతో ప్రభావితం చేశాడు.

జరుగుచున్న స్థితిగతులను నెనెరుగుదును అని యేసు వివరిస్తున్నాడు. అన్నింటిని సరిగ్గా తీర్పు తీర్చగలను లేకుంటే ఆయన తెలియజేయుచున్నాడు చనిపోవుట అంటే ఏమిటో ఎరిగినవాడు, విశ్వాసులందరు మరణానంతర జీవితాన్నిపొందుదురని సెలవిస్తున్నాడు (ప్రక. 2:8).

తీవ్రమైన హింసలు ఉన్నప్పటికి మీరు నమ్ముకొని ఉన్నదానిబట్టి మిమ్ములను అభినందిస్తున్నాను అని యేసు సెలవిచ్చెను. పాలీకార్ప్ 86 ఏండ్ల వయస్సులో ఉన్నప్పుడు రోమా సైనికులు అతన్ని అరెస్టుచేసి, క్రీస్తు నాకు తెలియదని చెప్పు నిన్ను విడిచి పెడతాము అని బెదించినప్పటికీ ఆయన వారితో ఇలా అన్నాడు. –"86 ఏండ్లుగా నేను ఆయనను సేవిస్తు వస్తున్నాను, నాకు ఆయన ఏ

హానిచేయనులేదు నారాజు, నారక్షకుని దేవదూషణ చేయుదునా?" అందుకు సైనికుడు – నీవు వయస్సులో పెద్దవాడవు, నిన్ను నేను గౌరవిస్తున్నాను, కేవలం నాస్తికులకు దూరంగా ఉంటాను అని చెప్పు ( ఆ కాలంలో క్రైస్తవులను నాస్తికులు అనేవారు ఎందుకంటే అప్పటి అబద్ధ దేవాలయంను వారు తృణీకరించారు) నిన్ను వదిలిపెడతాను" అందుకు పోలీకార్ప్ గట్టిగా ఇలా చెప్పెను, అన్య గుంపును చూసి " వీరికి దూరంగానా ? అయితే క్రీ.శ. 155లో ఒక గుంజకు కట్టి ఆయనను సజీవదహనం చేశారు.

ఆరంభ క్రైస్తవులు అనేకమైన వాటినిబట్టి నిందించబడ్డారు. నరమాంస భక్షకులు అని (ఎందుకంటే శరీరము అని ప్రభువు ఆఖరు భోజన సహవాసంలో రొట్టెను పుచ్చుకుంటున్నారని) కామం, అవినీతి, (వారు ఒకరికొకరు పవిత్రమైన ముద్దుతో పలకరించుకొంటున్నారని), నాస్తికులు (ఇతర దేవతలను వారు తిరస్కరించారు అని) రాజకీయంగా నమ్మకంగా లేరని కైసర్ దేవుడు అని వారు చెప్పారు. నేడు కూడా అవిశ్వాసులు మనలను అనేక విధాలుగా నిందిస్తున్నారు అయితే అదిమ క్రైస్తవుల వలె మనం కూడా నమ్మకంగా ఉండాలి. వారు క్రైస్తవులు గనుక వారి ఆస్తిపాస్తులు లాక్కున్నారు గనుక వారు నిరుపేదలు (ప్ర 2:9) అయితే వారిని గురించి చెబుతూ యేసు మీరు ఆధ్యాత్మికంగా ధనవంతులు అన్నాడు. భూలోక ఆస్తిపాస్తుల కంటే పరలోకంలో ధనం అసలైనది. ఈనాడు మనం గుర్తించుకోవాలసింది కూడా ఈ విషయాన్నే.

స్ముర్న సంఘంలో ఉన్న విశ్వాసులు యేసును అంగీకరించక ముందు యూదులు యేసును అంగీకరించని యూదులు క్రైస్తవులైన యూదులను హింసించారు (ప్ర 2:9). స్నేహితులనుండి కుటుంబ సభ్యుల నుండి వచ్చే తిరస్కారం, విమర్శలు ఎంతో బాధకారంగా ఉంటాయి. యేసు కూడా ఇదే సమస్యను ఎదుర్కొన్నాడు కాబట్టి ఆయనను వెంబడిస్తున్నా మనకు మినహాయింపు లేదు.

ఒక రోజున హింసలు అంతమౌతాయి గనుక నమ్మకం ఉండాలని వారిని ప్రోత్సహించాడు యేసు (ప్రక. 2:10). క్రీ.శ. 54-284 వరకు హింసలు చెలరేగెను. భయపడి విశ్వాన్ని వీడ కూడిదని చెప్పెను (ప్రక. 2:10, 1:17-18, 2 తిమో 1:7) మహా అయితే హింసలు ఏమి చేయగలవు? – చంపగలవు

అంతే. యేసు నందు విశ్వాసముంచు వారికి మరణ భయం ఉండదు, నమ్మకంగా ఉండేవారికి ప్రత్యేకమైన బహుమానము, కిరీటము గలదు (ప్రక. 2:10). మొదట సిలువ తరువాత కిరీటము యేసు విషయములో ఇలాగే జరిగినది మనకు కూడా ఇలాగే జరుగును.

ఈ సంఘం విషంలో ఖండన లేదు. మార్పు చెందాల్సింది ఏ విషయంలో చెప్పలేదు. హింసలు, శ్రమలు అధిక మెప్పుకు అతి సమీపంలో జీవించాలి. భాధకరమైన సమయాల్లోనే మనం యేసులా మారుతాము. ఆయన యందు విశ్వసముంచువారు దేవునికి దూరము కాము గాని యేసు వాగ్దానా నిత్యత్వంలో ఆయనతో ఐక్యమైఉంటాము (ప్రక. 2:11).

**ఆరోగ్యకరమైన సంఘము** హింసింపబడుచున్నప్పటికి నమ్మకంగా యేసును సేవిస్తుంది. ఎవరు కూడా హింసింపబడుటకు ఇష్టపడురు గాని ఆయన మహిమార్థం, మన ఎదుగుదల నిమిత్తం దేవుడు అనుమతిస్తాడు. ఆయన మనకోసం చనిపోతూకూడా నమ్మకంగా ఉండెను, ఇప్పుడు ఆయనకోసం జీవిస్తూ మనం కూడా నమ్మకంగా ఉండాలి.

## పెర్గమ సంఘము – సంఘములో పాపమును సహించుట

ప్రకట. 2:12-17లో పెర్గమ సంఘం సాతాను సింహాసనానికి అతి సమీపంగా ఉన్న సంఘముగా వర్ణించబడింది పెర్గము స్ముర్న పట్టణానికి ఉత్తరాన 55 మైళ్ళ దూరంలోను, ఇకల్యాండ్‌కు కొన్ని మైళ్ళ దూరంలో ఉంది. పెర్గమ అనేక అన్య మతాలకు కేంద్రం. చక్రవర్తి ఆరాధన పెర్గమంలో ఎంతో బలంగా సాగుతుండెను. విశ్వవిద్యాలయం, దానితో పాటు పెద్ద గ్రంథాలయం, మరియు చర్మపు చుట్టల తయారి కేంద్రం ఇప్పటికి "బెరుగామ" గా ఈ పట్టణము ఉంది అక్కడ క్రైస్తవ సంఘము కూడ ఉంది.

యేసు తనను గూర్చి చెప్పుకొనుచు తీర్పు తీర్చువాడను, విభేదించు వాడను, స్పష్టంగా విభిజించువాడను (ప్రక 12:2) వారి పాపము ఏమిటో ఎదిగినవాడు, దానిని ఆయన ద్వేషిస్తున్నాడు.

వారు జీవిస్తున్న పట్టణము సాతాను క్రియలచే ప్రభావితం చేయబడినది.

అకెలేపోయిస్ వైద్య దేవత – సర్పముగా ఆరాధించబడుచుండెను మరియు జీయస్ ఆరాధ్య దేవతలు వారు మరణం వరకు నమ్మకంగా ఉన్నవారని కితాభిస్తున్నాడు. అంటి పాస్ పాస్టర్ / నామ కూడుగా పనిచేసి తన విశ్వాసము నిమిత్తం చంపబడెను. (ప్రక. 12:3). అయినప్పటికీ సంఘంలో కొన్ని అసలైన సమస్యలు ఉండెను. సభ్యులలో కొందరూ పాపంతో జీవిస్తున్నారు, వారిని సంఘం సహిస్తుంది. (ప్రక. 2:14–15) కొంతమంది అవిధేయులైన సంఘం మొత్తం మీద ప్రభావం చూపి, దేవుని ఆశీర్వదాన్ని తొలగించగలడు. బాలాకు పాపము లాంటిది. బాలాకు ఇశ్రాయేలీములో లైంగిక అవినీతిని ప్రోత్సహించాడు. పెర్గమ సంఘంలో కొందరు జారత్వంలో మునిగి తేలుతున్నారు. నేడు మనం ప్రతి లైంగిక పాపాన్ని సంఘానికి దూరంగా ఉంచాలి. ఒక వ్యక్తి పశ్చాత్తాపపడి మారు మనస్సుపొందితే మనం ఆ వ్యక్తిని పునరుద్ధరించవచ్చును. యేసు చూపించిన కృపను చూపించవచ్చును. అయితే వారు పశ్చాత్తాపపడకపోతే, ఆ వ్యక్తిలో ఉన్న పాపాన్ని నెత్తిచూపి మందలించాలి. పాస్టరు, నాయకులు, సభ్యులు చేయాల్సినపని ఇది.

నికోలాయితుల బోధను అనుసరించే వారు కొందరున్నారు ఆ సంఘంలో (ప్రక. 2:5) శరీరేచ్ఛలను బట్టి నడుచుకుంటూ లోకం ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నామని భ్రమించేవారు శరీరంలో చేసే పాపము ఆత్మకు అంటదు అని వారు భావించేవారు. కాబట్టి పాపం చేయుట వలన నష్టమేమి లేదని భోధించేవారు, వాదించేవారు. ఎఫెగేలు ఈ భోదను వారు తిరస్కరించారు (2.6) ఇక్కడ కొందరు ఆచరిస్తూ ఉన్నారు. కొందరు నివారించక అనుమతిస్తున్నారు. (ప్రక. 2:15).

కొందరే ఈ పాపాలను చేస్తున్నారు. అయినా అందరూ పశ్చాత్తాపపడాలని బోధిస్తున్నాడు ప్రభువు ఎందుకంటే దానికి సమ్మతించారు గనుక (ప్రక. 2:16). సంఘము ఇలాంటి పాపాలను సరిదిద్దకపోతే అవే వారిమీదికి తీర్పును తీసుకొస్తాయి, పాపం చేసిన వారికి, వారిని సహిస్తున్న వారి మీదికి కూడా.

ఎవరైతే ఆయనకు నమ్మకంగా ఉంటారో ఈ పాపాలకు దూరంగా ఉంటారో వారిని దీవిస్తానని, వారికి ప్రతిఫలమిస్తానని, రాబోయే నిత్య జీవంలో కూడా

దీవిస్తానని వాగ్దానం చేస్తున్నాడు.

**ఆరోగ్యకరమైన సంఘము** పాపాన్ని సహించదు ప్రేమ పూర్వకంగానే పశ్చాత్తాపపడని వ్యక్తిని గట్టిగా బుద్ధి వచ్చేలా మందలిస్తారు. ఎవ్వరి మనస్సును భాధ పెట్టకూడదనే ఉద్దేశంలో నేడు మనం మన సంఘాలలో పాపాన్ని సహిస్తున్నాము. ఆవిధంగా సంఘంలో పాపం కానసాగుతుంది. అందుకు పాస్టరు గారే గాక సంఘం మొత్తం కూడా దోషాన్ని మూటగట్టుకుంటుంది. అందువలన ఆశీర్వాదాలను పోగొట్టుకుంటాము. పాపంలో జీవిస్తున్నవారిని సవాలు చేయడం. కష్టమే గాని ఆ వ్యక్తి మరియు సంఘం యొక్క శ్రేయస్సు కోసం అది అవసరం (మత్త 18:15-15). కేవలం లైంగిక అపవిత్రత విషయంలోనే కాదు కోపం, తీర్పు తీర్చడం, గర్వం, స్వార్ధంతో చేసే పనులు, పిచ్చపాటి కబుర్లు ఇవన్నియు కూడా సంఘ పవిత్రతకు భంగం కలుగజేస్తాయి.

**తుయతైరలో ఉన్న సంఘము - పలుకుబడి కలిగిన స్త్రీ పాపాన్ని తీసుకొని వచ్చుటకు అనుమతించబడినది.**

యెజెబేలు రాణి తమను దారి తప్పించుటకు అనుమతించిన సంఘము తుయతైర ప్రకటన 2-3 లోని ఇతర పట్టణాల వలె, తుయతైర తూర్పు చిన్నాసియా భూభాగంలో ఉంది. ఉత్తరాన మెసీయా, దక్షినాణ అడిమా ప్రాంతంలో ఉన్నవి బట్టలకు రంగులద్దే ప్రక్రియలో ప్రసిద్ధి కెక్కినదీ ప్రాంతం. ఈ పట్టణంలో రంగులద్దే పరిశ్రమలు కోకోల్లలు.

లూదియా తుయతైర ప్రాంతానికి చెందినది. కాబట్టి ఫిలిప్పీ నుండి ఆమె తిరిగి వచ్చి సంఘాన్ని స్థాపించెనని సూచించబడుతుంది (అ.కా. 16:14-15). అయితే కచ్చితంగా ఎవరికి తెలియదు.

పాపాన్ని తీర్పు తీర్చే న్యాయ మూర్తిగా యేసు తన్ను తాను బయలుపరచుకొన్నాడు. ప్రతి పాపాన్ని ఆయన చూస్తాడు, ద్వేషిస్తాడు తీర్పు తీర్పుతాడు (ప్రక. 2:18) సంఘంలో మంచిది చూశాడు (ప్రక. 2:19) వారు ఎంతో చూరుకుగా సత్క్రియలు చేయుచున్నారు. వారు దేవుణ్ణి ప్రేమిస్తూ, ఒకరినొకరి పట్ల ప్రేమ పూర్వకంగా వ్యవహరిస్తూ ఉన్నారు. వారి విశ్వసాన్ని ఎంతో ఓపిక కాపాడుకుంటున్నారు. కష్టకాలంలో కూడా నమ్మకంగా ఉండి

ప్రేమతో సేవ చేశారు. ఈ లక్షణాలు వారిలో ఎంతో లోతుగా పాతుకు పోయాయి (ప్రక 2:19).

అయితే వారి మంచి తనాన్నంతటిని కప్పి వేసే పాపం ఒకటి వారిలో ఉంది. అలాంటి పాపం మనలో, సంఘంలో ఉంటే ఎంతో ప్రమాదం. ఒక మహిళా సభ్యురాలు అవినీతి కార్యక్రమలో పాల్గొనడం, విగ్రహారాధనను ప్రోత్సహించడం చూసి కూడా వారు ఆపలేకపోయారు. వారు ఆమె చేసే వాటిని ఆమోదించలేదు గాని ఆపుటకు ప్రయత్నం చేయలేదు. తత్ఫలితంగా అనేకులు దారితప్పిపోయారు (ప్రక 2:20). ఆమె పేరు "యెజెబేలు" ఎందుకంటే ఆహాబు రాజు భార్య యెజెబేలు రాణి వలె ఆమె ప్రయత్నించింది ఆమె సంఘంలో పేరు ప్రఖ్యాతలు గల స్త్రీ, బహుశ పాస్టర్ గారి భార్య కావోచ్చును లేదా నాయకుని భార్య కావొచ్చును. కాబట్టి ఎవరూ ఆమెకు అడ్డుచెప్పజాలరు.

ప్రవక్తినిగా తనకు దేవుడు ప్రత్యేకమైన ప్రత్యక్షతను ఇచ్చాడు అని ఆమె చెప్పుకొంది. అయితే వాస్తవానికి ఆమె పొందిన ప్రత్యక్షత సాతాను నుండి. ఆమె సంస్కృతి మాంసాన్ని (బలి అర్పితాన్ని) భుజించుటకు ఒప్పుకుంది. (ప్రక. 2:20).

మరణంచే ఆమెను శిక్షిస్తాను అని దేవుడు వాగ్ధానం చేశాడు (ప్రక. 2:21–22 1 కొరింథి 11, 29–30, 1 యోహా 5:16, అ.కా. 5 అధ్యా పాత నిబంధనలోని యెజెబేలు రాణివలె (2 రాజు 9:30–37) ఆమెను వ్యతిరేకించని వారి మీద కూడా క్రమశిక్షణ చర్యలు ఉంటాయి (ప్రకటన 2:22–23, హెబ్రీ 12:472) మరికొంత మందికి మరణశిక్ష. వారిలో చాలామంది మంచి విశ్వాసులే, ఆమె అబద్దాలను నమ్మి దారి మళ్లారు. అట్టివారు వారి అపనమ్మకత్వాన్ని బట్టి తమ రక్షణను పోగొట్టుకోరు గాని వారు తమ ప్రత్యేకమైన ఆశీర్వదాలను పోగొట్టుకుంటారు. సంఘంలో ఆమెకు వ్యతిరేకంగా నిలువబడుటకు ప్రయత్నించిన వారికి క్రమశిక్షణ చర్యలు ఉండవు నమ్మకంగా ఉండాలని ప్రోత్సహించాడు. ప్రకటన 12:24–25) ఎందుకంటే వారికి పరలోకంలో ప్రతిఫలాలు దొరుకుతాయి (ప్రక. 2:26–28).

ప్రాముఖ్యమైన విషయాన్ని మనం గమనించాలి – సంఘం హింసల ద్వారా

బయటినుండి దాడికి గురైనప్పుడు, సంఘం మరింత బలంగా ఎదుగుతుంది (స్ముర్న సంఘంవలె). గాని ఎప్పుడైతే సాతాను సంఘాన్ని అబద్ధ బోధద్వారా లోపలి నుండి దాడికి గురిచేసినప్పుడు మొత్తం సంఘాన్ని భ్రష్టుపట్టించడంలో విజయం సాధించి, దేవుని శిక్షావిధికి సంఘాన్ని నడిపిస్తాడు.

**ఆరోగ్యకరమైన సంఘము:** ఎంత గొప్ప వ్యక్తియైన, అతని ద్వారా సంఘం దారి మళ్ళించబడుటకు, పాపాన్ని సంఘంలోనికి చొప్పించాలనే ప్రయత్నాన్ని ఆరోగ్యకరమైన సంఘము ఎంత మాత్రము ఒప్పుకోదు. ఆ వ్యక్తి మరియు అతనిలో విరోధించని వారు దేవుని తీవ్రమై శిక్షావిధికి గురౌతారు. బలంవంతుని ఎదుర్కొనుటకు మనం భయపడతాము కొన్ని సార్లు వారు సత్యం నుడి తొలగినప్పుడు అలాంటి వారు సంఘంలో ఎంతో గంభీరమైన సమస్యను తీసుకొని వచ్చి అనేకులను తమవైపు త్రిప్పికొంటారు అయితే రాజీపడడం, పాపంలో వారు ఆ విధంగా కొనసాగించడం వలన దేవుని శిక్షావిధికి కారకులమౌతాము. పాపాన్ని పాపులను ఎదుర్కోవాలి. ప్రేమ పూర్వకంగా, గట్టిగా వారిని క్రమశిక్షణలోకి తీసుకొనిరావాలి.

**సార్దీసులోఉన్న సంఘము – ఆధ్యాత్మికంగా మరణించింది కేవలం కదులుతు ఉంది.**

సార్దీసులో ఉన్న సంఘము (ప్రక 3:1–6) చనిపోయింది, చనిపోయానన్న సంగతి కూడా దానికి తెలియదు. స్ముర్నకు తూర్పున 50 మైళ్ళదూరంలో సార్దీసు ఉన్నది. ఆసియాకు మరియు తూర్పునకు సంధికేంద్రం గనుక వ్యాపార కూడలిగా పేరుపొందింది. వస్త్రములు, బంగారు గనులకు పేరుగాంచింది. ఆర్తిమి దేవతను ఆరాధించే దేవాలయం ఇక్కడే ఉంది. పౌలు రెండవ మిషనరీ ప్రయాణం తరువాత బహుశా ఈ సంఘాన్ని స్థాపించి ఉంటాడు.

సంఘాలమీద, పాస్టరుల మీద అధికారం గలవానిగా యేసు తన్నుతాను గుర్తించుకుంటున్నాడు (ప్రక 3:1). వారు ఆయనకు జవాబు దారులు. ఈ సంఘం మృతిచెందిందని ఆయన చూశాడు (ప్రక 3:1–2). సార్దీసులో ఉన్న క్రైస్తవులు దేవుని సేవించారు. ఆరాధించుటకు, ప్రార్థించుటకు వారంతా సమకూడేవారు. వారు కానుకలిచ్చే వారు. వాస్తవానికి మిగతా సంఘాల దృష్టిలో సార్దీసు సంఘం ఎంతో క్రియాశీలకమైనది గాను గొప్పకార్యాలు చేసి సంఘంగా కొనియాడబడింది. అయితే యేసు ఆ సంఘాన్ని మృతమైనదిగా భావిస్తున్నాడు.

భాహ్యంగా తీరికలేకుండా పనిచేస్తున్నారు గాని ఎఫెసీ సంఘము వలె అంతరంగంలో జీవం లేనివారు (మత్త 23:27). గత కార్యాలను బట్టి వారు గర్విస్తున్నారు. దేవుని మీద నిజమైన ప్రేమతో సంఘం సేవ చేస్తుందా లేదా అని బయటినుండి చూసిచెప్పలేము. బయటికి నటిస్తున్నారా అని కూడా చెప్పలేము ఆ విషయం యేసుకు తెలుసు కాబట్టి ఇతర సంఘాలకు మనం తీర్పు తీర్చకూడదు. వారి హృదయాలను యేసు మాత్రమే ఎరుగును.

సార్దీసులో ఉన్న సంఘస్తులు మేలుకొని పశ్చాత్తాపపడమని లేకుంటే తీర్పు తీర్చబడతారని హెచ్చరించబడ్డారు (ప్రక. 3:2-3). యేసు కొరకు జీవించుటకు, ఎదుగుటకు ఇష్టపడే కొంతమంది విశ్వాసులు ఆ సంఘంలో ఉన్నారు (ప్రక 3:4) అయితే సంఘమంతయు యేసు కొరకు జీవించాలనే కోరికను, విశ్వాసంలో ఎదగాలనే అభిలాషను కలిగిఉండాలి. కేవలం ఇతరుల మెప్పుపొందుటకు చేయుట మాత్రం కాక. ప్రజలు నేర్చుకొని తమ జీవితాలలో అన్వయించుకొనునట్లు సంఘం దేవుని వాక్యాన్ని బోధించాలి. క్రైస్తవులు వారికి ఇంతకు ముందే తెలిసిన దానిని తిరిగి జ్ఞాపకం చేయాలి ఆచరణలో పెట్టేందుకు నటించడం మాని తమను తాము తగ్గించుకొని ప్రేమపూర్వకంగా యేసును సేవించాలి, ఆయనకు తమ భక్తిని చూపించాలి.

భక్తిలోను, ప్రేమతోను ఆయను సేవించే వారిని ప్రోత్సహించుచూ యేసు ముగిస్తున్నాడు (ప్రక. 3:5-6). ఈ జీవితంలో వారిని దీవిస్తానని, పరలోకంలో వారికి ప్రతిఫలం స్థానం ఇస్తానని దేవుడు వాగ్ధానం చేస్తున్నాడు. మన విషయంలో కూడా ఇది వాస్తవము.

**ఆరోగ్యకరమైన సంఘము:** ఆరాధన, సేవలో యేసును కేంద్రంగా కలిసి ఉంటుంది. వారు చేసేదంతా కేవలం యేసు పట్ల ప్రేమతోను, భక్తితోను ప్రశంసతోను చేస్తారు. ఇతరులకు బోధించుటకు భాహ్యంగా క్రైస్తవులుగా నటించారు గాని హృదయాంతరంలోంచి యేసు పట్ల కృతజ్ఞతాభావంతో వారు సేవచేస్తారు.

**ఫిలదెల్ఫియాలో ఉన్న సంఘము – పరిచర్యచేయుటకు అవకాశాలను వాదుటలో నమ్మకంగా ఉన్న సంఘం** సహోదర ప్రేమకు చిహ్నం – ఫిలదెల్ఫియా సంఘం

(ప్రక 3:7–13). సంఘాలకు వ్రాయబడిన ప్రత్రికలన్నింటి కంటే ఈ పత్రికెంతో ప్రోత్సహకరమైనది. ఈ సంఘము జీవం కలిగి ఉన్నది మరియు ఇతరులకు జీవాన్ని పంచి ఇచ్చేదిగా ఉంది.

సార్దీసుకు నైరుతీ దిక్కున 30 మైళ్ళ దూరంలో ఈ సంఘం ఉంది. ఈ పట్టణానికి అట్టాలస్ 2 (159–138 క్రీ.పూ.) చే పేరు పెట్టబడింది. అతని సహోదరుడు యుమెనెస్ పట్ల ప్రేమను బట్టి ఆ పేరు పెట్టెను. ద్రాక్షరసము తయారు కేంద్రం ఇక్కడే ఉండెను. ద్రాక్షారస దేవత డ్రైమనోసిస్ ఇక్కడ ఆరాధ్య దేవత. సెంట్రల్ చిన్నసియాకు వ్యాపార కార్యకలాపాల మార్గం ఇది. ముస్లీములు ఈ పట్టణపు చుట్టు అక్రమించుకున్నప్పటికి ఫిలదెల్ఫియా తన ఉనికిని కోల్పోలేదు, క్రైస్తవ పట్టణంగానే నిలిచిపోయింది అలషేయిర్‌గా నేటికి కొనసాగుతుంది.

పరిశుద్ధుడను, సత్యవంతుడనని తనను గురించి యేసు వర్ణించుకున్నాడు. ఆయనచేప్పేది, చేసేవన్నియు సత్యమైనవి దావీదుకు ఇవ్వబడిన వాగ్ధానాలను నేరవేర్చేవాడు. ఆయన సంఘం ఎలాగుండాలో అలాగు ఉంచేవాడు. ఆయనే సాతానుడు ద్వారాలను మూయించాలని కోరుతాడు. యేసు ద్వారాన్ని తెరచినప్పుడు ఎవ్వరు కూడా మూయలేరు (ప్రక. 3:7). ఫిలదెల్ఫియాలో జరిగిందే ఇది, వారున్న ప్రాంతం అనేకులలో రక్షణను పంచుకొనే అవకాశాలను వారికిచ్చింది. దేవుడు ఇచ్చిన అవకాశాలను, తెరవబడిన ద్వారాలను చూసి వాటిని వాడుకుని మనం పరిచర్యచేయాలి. దేవున్ని ఇతరులు సేవించుటకు ఇవ్వబడిన అవకాశాలను మనం సద్వినియోగపరచుకోవాలి (1పేతురు 3:15)

ఈ సంఘం చిన్న సంఘం, వనరులు కూడా అంతంత మాత్రమే. వ్యతిరేకత అధికంగా ఉండుటవలన దేవుని మీద ఆధారపడే వారు. జీవితాలను మార్చేది ఆయన శక్తి మన శక్తికాదు (2 కొరింథీ 12:9–11). వారు అనేక కష్టాలను ఎదుర్కొనినప్పటికీ, వారు విశ్వాసంలో దేవుని వాక్యాన్ని అధ్యయం చేసి విధేయులయ్యారు. కొనసాగారు, దేవుని విడిచిపెట్టలేదు (ప్రక. 3:8). వారు పరిపూర్ణులు కాదు. గాని వారి మీద ఎలాంటి నింద మోపబడలేదు.

వారిని హింసించే యూదులు ఒకనాటికి తమ పొరపాటును గ్రహించి వారి దోషాన్ని ఒప్పుకొంటారని దేవుడు వారికి వాగ్ధానం చేశాడు (ప్రక. 3:9). రాబోయే

తీర్పుకు వారు గురికారు (3:10) మహాశ్రమల తీర్పుకు ముందే ఎత్తబడతారు.

**ఆరోగ్యకరమైన సంఘము:** సంఖ్యాపరంగా గొప్పదిగా ఉండాల్సిన పనిలేదు. కేవలం యేసుకు ప్రథమ స్థానం ఇచ్చి నమ్మకంగా ఆయనను సేవించగలిగేదై ఉంటుంది. ఆయన ఇచ్చే అవకాశాలను తెరవబడిన ద్వారాలను సద్వినియోగపరచుకోవాలి దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు. ఒక సంఘమును మరో సంఘముతో ఆయన పోల్చిచూడడు కాబట్టి మనం కూడ పోల్చకూడదు కేవలం ఆయన ఆమోదం మనం పనిచేయాలి మరి దేని నిమిత్తం కాదు.

### లవొదికయలో ఉన్న సంఘము – నులివెచ్చని విశ్వాసము

లవొదికయలో ఉన్న సంఘము, యేసుకు వికారము పుట్టించే సంఘముగా భయంకరమైన పేరు పొందింది (ప్రక. 3:14–22) లవొదికయ ఎంతో సంపన్నమైన పట్టణము. మూడు జాతీయరహదారుల కూడలి ఆ పట్టణము ఎంతో సంపన్నమైనది, బ్యాంకు వ్యవస్థ కలిగిఉన్నది, నల్లని ఊలును ఉత్పత్తిచేసేది, కంటికి కాటుకను తయారుచేసే ప్రసిద్దికెక్కిన వైద్య కేంద్రం కలిగిన పట్టణము. ఈ పత్రిక వ్రాయక ముందు 30 సంవత్సరాల క్రితం భూకంపంచే ఈ పట్టణము ద్వంసం చేయబడింది గాని పునర్నిర్మించబడినది. ఈ సంఘం పౌలుచే స్థాపించబడింది వారికోసం ఒక పత్రికను కూడా వ్రాసాడు (కొలస్సి 4:16).

సంఘాన్ని అంచనా వేయడంలో నమ్మకమైన వాడినని, సత్యవంతుడనని యేసు తన గురించి వివరించెను (ప్రక 3:14). సార్వభౌముడైన ఆయన లవొదికయ సంఘాన్ని గురించి మంచి చెప్పుటకు ఏమిలేదు కేవలం విమర్శలే ఉన్నవి. వారు చల్లగానైనను వెచ్చగా నైనను లేక నులివెచ్చగా ఉన్నారు (3:15). లవొదికయ పట్టణానికి నీటి సరఫరా పైపుల ద్వారా జరిగేది, ఆ నీరు ఎప్పుడు నులివెచ్చగా ఉండేది. మిగతా పట్టణాలకు సరఫరా అయ్యే నీళ్ల వెచ్చగానైనా లేదా చల్లాగా నైన ఉండేవి గాని లవొదికయ నీళ్లు ఎప్పుడు నులి వెచ్చగా ఉండేవి. వెచ్చగావున్న నీళ్లైనా, చల్లగా ఉన్న నీళ్లైనన మన త్రాగుతాము గాని నులివెచ్చని నీళ్ళు వికారం పుట్టిస్తాయి. త్రాగుటకు పనికి రావు లవొదికయ సంఘం యొక్క ఆధ్యాత్మిక స్థితిని తెలియజేయుటకు ఈ మాటను వాడాడు. ఆయన కొరకు వెచ్చగాను లేరు. ఆయనను తిరస్కరించేంత చల్లగాను లేరు. మధ్యస్థంగా ఉన్నారు. బాహ్యంగా

యేసును వెంబడించే సంఘంగా కనబడుచున్నారు గాని వారి హృదయాలలో ఆయన పట్ల ప్రేమలేదు, భక్తిలేదు అలవాట్లుగా వారు క్రైస్తవులుగా నడుచుకుంటున్నారే తప్ప ప్రేమతో సమర్పణతో కాదు. ఇలాంటి క్రైస్తవులంటే నాకిష్టం లేదని యేసు చెబుతూ నానోటి నుండి మిమ్మును ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను అంటున్నాడు (ప్రక 3:16). అంతా బాగానే ఉందని వారు భావిస్తున్నారు గాని అలాంటిదేమి లేదు (ప్రక 3:7), యేసువైపు వారు మళ్ళుటకు హింసలేమిలేవు. జీవితం సాఫీగా కొనసాగుతుంది, వారి చుట్టుఉన్న వారివలె జీవిస్తున్నారు. బయటికి మాత్రం క్రైస్తవులమని చెప్పుకుంటున్నారు. వారు ధనవంతులమని చెప్పుకుంటున్నారు. గాని వారు పేదలు (ప్రక 3:17) వేషధారులు, దేవుడు వేషధారణను ద్వేషిస్తాడు (1యోహా 4:20; లూకా 6:46; మార్క్ 7:6; మత్త 23:27-28; 6:6-18; లూకా 20:46-47).

ఎన్ని హింసలు చెలరేగిన, కష్టాలు ఎదురైనా ఆయన కోసము జీవించుటకు పశ్చాత్తాపపడమని యేసు వారికి ఆజ్ఞాపిస్తున్నాడు (3:18). వారు పశ్చాత్తాప పడకపోతే వారిని శిక్షిస్తాను, తమ రక్షణను పోగొట్టుకోరు గాని ఆయన అవసరం వారికి తెలిసివచ్చే పరిస్థితిని వారికి కలుగజేస్తాడు. తలుపునొద్ద నుండి తడుతూ ఉన్నాడు, సంఘ శిరస్సుగా ఆయన స్థానాన్ని ఆయన కిచ్చుటకు తలుపు తెరవమంటున్నాడు (ప్రక3:26).

ఎవరైతే ఆయనను నమ్మకంగా అనుసరిస్తారో, సేవిస్తారో వారు తనతో పాటు నిత్యం ఏలుతారు అని వాగ్ధానం చేస్తున్నాడు. ఆయన చెప్పేది జాగ్రత్తగా విని ఆ విధంగా నడుచుకోవాలని ప్రోత్సహిస్తున్నాడు (ప్రక. 3:22).

**ఆరోగ్యకరమైన సంఘము:** ఆరోగ్యకరమైన సంఘం లోకంలో రాజీపడి యేసు పట్ల ఉన్న ప్రేమను చల్లారనీయదు. కొంత కాలం పాటు క్రైస్తవుడుగా ఉండడం ఒకనికి తేలికేగాని యేసుపట్ల ఉన్న భక్తి తగ్గిపోయి ఏదో ఒక విధంగా క్రైస్తవుడననిపించుకొనుటకు ప్రయాసపడడం తేలికే. మనం చేసేది ఆయన చూడడు, మనం ఎందుకు చేస్తున్నామో మన హృదయాలను చూస్తున్నాడు (1 సమూ 16:7) నీ హృదయాన్ని ఆయన చూసినప్పుడు ఆయన ఏమిచూస్తాడు ? ఇతరులకు చేరునంత పొర్లిపారే ప్రేమతో నీ సంఘము నింపబడి ఉందా?

ఈ సంఘాల నుండి ఎలాంటి పాఠాలను నేర్చుకోగలము, ఒక వేళ యేసు నీ సంఘానికి ఉత్తరము వ్రాయల్సివస్తే ఏమని వ్రాస్తాడు? ఏ విషయంలో నిన్ను మెచ్చుకుంటాడు ? ఏ విషయములో నిన్ను ఖండిస్తాడు?